57348

ప్రజాశక్తి ఆదివారం అనుబంధం

నవంబర్ 30, 2008



కడలి చోరుల కల్లోలం

హ్యాపీ బర్త్‌డే

(2008 నవంబర్-30 నుంచి
2008 డిసెంబర్-6 వరకు)

ఎం. పవన్‌తేజ
1సం॥, నవంబర్-30
లావణ్య-ఆదినారాయణ
ధర్మవరం

ఎస్.గౌతమ్
2సం॥, నవంబర్-2006
శ్యామల-కృష్ణ
సుందరయ్యనగర్-గుంటూరు

పి. దుర్గాశశ్విత
4సం॥, నవంబర్-2004
మాధవి-రామారావు
పొందూరు-ప్రకాశం

ప్రశస్థ అడోరిక
2సం॥,డిసెంబర్-2
ఏలిషా-మంచర్ల
మైలార్‌దేవ్ పల్లి-రంగారెడ్డి



పి.మహిమైశ్వర్య(బ్లెసి)
3సం॥, నవంబర్-2005
విజయజ్యోతి-ఆశీర్వాదం
మోగిల్లా-రంగారెడ్డి

ఎం.డి. సమీర్
5సం॥, నవంబర్-2003
ఖాజ-ఖాదర్
పాణ్యం-కర్నూలు

ఎన్. మోహన్‌రావు
నవంబర్
సుష్మ-నాగమహేష్
బాలాజీనగర్-విజయవాడ

ఎ. సాయికిరణ్
8సం॥, నవంబర్-30
భాగ్యలక్ష్మి-ఆంజనేయులు
వెంకట్రావ్‌పేట్-మ॥నగర్

మీసం

మీసం.... అబ్బో దీనికి ఘనచరిత్రే ఉంది. మీసం కూడా ఓ చిన్నపాటి కావ్యవస్తువే. మీసంపై బోలెడు పద్యాలు, పాటలు, సామెతలు, వివాదాలు. సినిమాల్లోనూ మీసం చుట్టూ ఎన్ని సన్నివేశాలో. ఒక సినిమాలో ఉత్పల్‌దత్‌కు మీసమంటే మహాప్రీతి. అది తెలిసి అమోల్‌పాలేకర్ పెట్టుడు మీసంతో ఉత్పల్‌దత్ దగ్గర ఉద్యోగం సంపాదించడమే కాక, ఆయనకు అల్లుడు కూడా అయి కూర్చుంటాడు. మామయ్య మీసంపై సీసం అంటూ ఓ తెలుగు సినిమాలో పద్మనాభం ఒక సీసపద్యం చెప్పి తన తోడల్లుణ్ణి దెబ్బగొడ్తాడు. రోషానికి మీసం ప్రతీక అంటూనే రొయ్యకు లేదా మీసం అంటూ మీసాన్ని చిన్నబుచ్చే సామెత కూడా ఉంది. ఇప్పుడు కాస్త తగ్గింది గానీ వెనకటికి ఒక్కో మీసకట్టుకు ఒక్కో పేరూ ఉండేది. అక్కినేని, ఎన్టీఆర్‌ల మీసకట్టును తల్వార్‌కట్ అనీ, జితేంద్ర, శత్రుఘ్నల మీసకట్టును స్ట్రెయిట్‌కట్ అని పిలిచేవారు. ఇది కాకుండా హిట్లర్‌కట్, రంజన్‌కట్, స్లోప్‌కట్, ఇలా ఎన్నిపేర్లుండేవో. ఇవి కాకుండా గుబురు మీసాలు, కొసలు తిప్పిన మీసాలు, ఇలా తరచి చూస్తే ఎన్ని రకాలో. మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు పేషీలో ఒక బిళ్ల బంట్రోతుకు బాపిరాజు స్టైల్ మీసాలుండేవి. ఆ మీసాలను చూసి ముచ్చటపడి ఎన్టీఆర్ అతన్ని తన దగ్గర ఉంచుకొన్నాడంటే మీసాల పవరేమిటో అర్థం చేసుకోవచ్చు. మీసం భారతీయతకు కూడా ఒక చిహ్నమేమో. ఎయిర్ ఇండియా వారు గుబురు మీసాల బొమ్మను తమ లోగోగా ఉట్టినే పెట్టుకోరు గదా. మన దేవుళ్లకు మీసాలుండవు. రాజులు మహారాజుల్లో మాత్రం మీసాల్లేని వారుండరు. మీసంలో రాజసం ఉట్టిపడ్తుంది మరి. మీసం ఎవరైనా పెంచవచ్చు. రకరకాల స్టైల్లో కట్ చేసుకోవచ్చు. కాని మీసంపై చేయివేస్తే మాత్రం అది వివాదగ్రస్తం అవుతుంది. నాచేయి నా మీసం నాఇష్టం అని అనడానికి వీల్లేదు. మెగాస్టార్ అదేదో సభలో మీసం తిప్పాడని ఎంతగొడవ. ప్రత్యర్థి ఎదురుగా లేకున్నా సరే మీసంపై చేయి వేస్తారా అని చేతిగుర్తు వారు లొల్లిలొల్లి చేసాదిలారు. పనిలో పనిగా మరికొందరు గొంతు కలిపారు. ఏంచేయాలో తోచని చిరంజీవి తన రక్షణకోసం చరిత్ర పుట్టల్లోంచి చంద్రశేఖర్ ఆజాద్, మహాత్మగాంధీలను పట్టుకొచ్చారు. మీసం తనదైనా చేతిపై సర్వహక్కులు 'చేయి' మార్కు వారివేనని మెగాస్టార్ మర్చిపోయారు. ఆ రైటుంది కనుకే ప్రతిపక్ష నాయకుడిగా రాజశేఖరరెడ్డి నిండు సభలో ప్రత్యర్థిని సవాలు చేస్తూ మీసం తిప్పారు. నిండు సభలో మీసం తిప్పడమేమిటని అప్పుడూ గొడవ జరిగింది. మళ్లీ మరోసారి మీసం ఎజెండా పైకొచ్చింది. చేతిపై సర్వహక్కులున్న వారికే మీసం తిప్పే అవకాశం ఉంటుంది. ఈ ధర్మ సూక్ష్మాన్ని గ్రహించకపోవడం వల్లే ఈ చిక్కంతా వచ్చినట్లు ఏ ఒక్కరూ మర్చిపోరాదని మనవి.

✠

ఈ సంచికలో....

టపా	...	2
ఆరోగ్యం	...	3
విజ్ఞాన వీచిక	...	4
తెలుసుకుందామా	...	8
రుచి	...	12
బాలనేస్తాలు	...	13
కవిత్వమ్	...	17
అట్టమీది కథ	...	18
క్రైమ్‌స్టోరీ	...	21
కథ	...	22
కొత్త పుస్తకాలు	...	28

ఇంకా...

లాహిరిలో ... 6

మిలే సుర్ మేరా తుమ్హారా

మంచి పుస్తకం ... 24

స్నేహ చతురతల

చిరకాల మార్గదర్శి



సినిమా ... 26

అందమైన అబద్ధం



విజయ్‌చందర్‌ని కలవడం సంతోషదాయకం

16-11-08 నాటి 'స్నేహ' సంచికలో అట్టమీది కథద్వారా... "జంతు జూదం" అనేక వాస్తవాలను మా ముందుంచే ప్రయత్నం చేశారు కాకర్లమూడి విజయ్. సినిమా కబుర్లు ద్వారా మంచి మనిషి విజయ్ చందర్‌గారిని కలుసుకున్నందుకు ఎంతో ఆనందించాం. "వెరైటీగా" అందించిన ఇళ్లన్నీ ఆశ్చర్యచకితుల్ని చేశాయి. బాల వికాసంలో వీపీ చెప్పినట్లు... పెద్దలు మంచి మాట్లాడాలి. మంచి చేయాలి. ఆ ప్రభావం పిల్లలపై పడి సన్మార్గంలో పయనిస్తారు. రామకృష్ణగారి కార్టూన్లు ప్రస్తుత సమాజ పోకడలను ప్రతిబింబిస్తూ అలరిస్తున్నాయి. ఈసారి "బాల నేస్తాలు" రంగుల పేజీలలో కనబడి ఆనందింపచేసింది. ఆరోగ్యం ద్వారా డా॥శ్రీకాంత్‌గారు పలు సమస్యలకు సబంధించిన అవగాహన కలిగించారు. "రాజకీయ కారాగారాలు" అనే బదులు రాజకీయ గారాలు అంటేనే కరెక్టు!!

నేమాన సుభాష్
చంద్రబోస్, శ్రీకాకుళం.

బాలనేస్తాలు రంగుల్లో బావుంది

సరదా కోసం అంటూ మనిషి తనలోని పైశాచిక ప్రవృత్తిని తృప్తి పరచడానికి నిర్వహిస్తోన్న రక్తక్రీడల గురించి ఈ వారం కవర్ స్టోరీలో చక్కగా ఇచ్చారు. ఒళ్లు గగుర్పొడిచే వాస్తవాలను తెలుసుకుని ఆశ్చర్యపోయాం. జంతుహక్కుల కోసం పోరాడేవాళ్లు ఈ విధమైన మృత్యు క్రీడలను నిషేధించే విధంగా ప్రజల్లో చైతన్యం తీసుకురాగలిగితేనే మార్పు రాగలదు. అలాగే తమ పిల్లలకు దిశా నిర్దేశం చేయాల్సిన పెద్దలు తమ పిల్లల ముందు ఏవిధంగా సత్ప్రవర్తనను కలిగి ఉండాలో బాల వికాసం ద్వారా తెలుసుకున్నాం. హార్మోను సమస్యల వల్ల వచ్చే శారీరక లోపాలను గురించి ఆరోగ్యం శీర్షికలో చదివి తెల్సుకున్నాం. శ్రీరంగపట్నంలోని ప్రముఖ పర్యాటక స్థలాల గురించి చూద్దామా శీర్షికలో తెలియజేసినందుకు ధన్యవాదాలు. ముఖ్యంగా రంగుల్లో వచ్చిన బాలనేస్తాలు శీర్షిక ఆకర్షణీయంగా ఉంది.

గొల్ల మందల
సురేష్‌కుమార్, సీతారాంపురం.

రాజకీయగారాలు చదివాక తెలిసింది

ప్రజాశక్తి ఆదివారం అనుబంధం స్నేహలో విజ్ఞాన, వినోద దాయకమైన విషయాలను ప్రతివారం మా చేతికందిస్తున్న తీరు బాగుంది. ప్రతివారం ముఖచిత్రాలు బాగుంటున్నాయి. ఈ వారం స్నేహలో రాజకీయ కారాగాలు అంటే ఏమిటో చదివిన తర్వాత తెలిసింది. ఏగూటి పక్షులు ఆ గూటికే చేరాలన్న మాట జైలు మనుషులకు వర్తిస్తుందనటంలో ఎటువంటి సందేహం లేదు. అందుకు నిదర్శనాలను చాలా చక్కగా వివరించారు. సంపాదకులకు నా ప్రత్యేక ధన్యవాదాలు. ఓ మంచి పుస్తకం 'వర్తమాన తరంగిణి తెలుగోడు'లో తుపాకి ఒక శరీరాన్ని మాత్రమే వశం చేసుకుంటుంది. భాష మొత్తం ఆత్మనే వశం చేసుకుంటుందంటూ తల్లి భాషకున్న ప్రాముఖ్యతను చాలా విపులంగా తెలియజేశారు తెలకపల్లి రవిగారు. పుస్తక సమీక్షను కొనసాగించిన తీరు తెలుగుకు వెలుగు తెచ్చింది. సోదరుల కథ సూపర్. అన్నదమ్ముల ఆప్యాయతలను, అనురాగాలను అలాగే కోపం, ద్వేషం అసూయలను కలగలిపి మాకోసం ప్రచురించినందుకు నమస్సులు. రచయిత గురించి ప్రత్యేకంగా ఇవ్వడం బావుంది. అట్టమీది కథ జంతుజూదం చదివాం. జంతువులను క్రీడల్లో వాడటం చాలా కాలం నుండి ప్రారంభించారని, రకరకాల పందాలతో జంతువులను బలిచేయటం దీని ఉద్దేశం అంటూ అట్టమీది కథ అదరగొట్టింది. ఎవరి మాటా వినను అంటున్న విజయ్‌చందర్ సినిమా కబుర్లు ఒక అనుభవాన్ని గుర్తు చేస్తున్నాయి.

కర్రా వరప్రసాద్,
యలమర్రు.

నువ్వుల పచ్చడి అదిరింది

ఈ వారం రుచిలో నువ్వుల పచ్చడి బాగుంది. రంగురంగుల్లో వచ్చిన బాలనేస్తాలు అందంగా ఉంది. జంతుజూదం చూడటానికి బాగుంటుంది కానీ, అది ఎంతో హింసాత్మకమైనది. ఇలాంటి జూదాన్ని నివారించాలి. చూద్దామాలో శ్రీరంగపట్నం గురించి చక్కగా వివరించారు. ఈ వారం వచ్చిన ముఖచిత్రం బాగుంది.

వాస్తు రామచంద్ర,
నెల్లూరు.

కవర్ స్టోరీ విజ్ఞానదాయకం

జంతుజూదం కవర్ స్టోరీ ద్వారా అనేక విషయాలు తెలుసుకున్నాం. జంతువులను హింసించి ఆనందపడటం ఎంత అనాగరికమో అర్థమౌతోంది. ఇలాంటి జంతుజూదాలకు స్వస్తి పలకాలి. తెలుగోడు పుస్తక పరిచయం బాగుంది. తెలుగు భాషా విశిష్టత గురించి, కవుల అభిప్రాయాల వ్యాసాలు అందరూ చదవదగినవి. మత మారణహోమానికి సంబంధించి "ప్రశ్నించడం ప్రారంభిద్దాం" కవిత వాస్తవాన్ని బయటపెట్టింది.



టి. శ్రీరామచంద్రమూర్తి,
గాజువాక.

స్వయంగా చూసి వచ్చాం

ఈ వారం మొదటి పేజీలో రాజకీయ కారాగాలు కామెంట్ నేటి రాజకీయ పరిస్థితులు ఎలా ఉన్నాయో తెలియజేస్తుంది. చూద్దామాలో శ్రీరంగపట్నం స్వయంగా చూసినట్టుగా ఉంది. కవర్ స్టోరీలో జంతుజూదం చదివి జంతువులను హింసపెట్టే అనాగరిక ఆటలు ఎంతటి మూర్ఖత్వమో తెలుస్తుంది. రంగుల పేజీ బాల నేస్తాలు చూడ చక్కగా ఉంది. సోదరులు కథ అన్నా దమ్ముల మధ్య వచ్చే అపార్థాలకు నిదర్శనంగా నిలుస్తుంది.

సంధ్యారాణి,
కూకట్‌పల్లి.

కిడ్నీలు దెబ్బతింటే

డయాలసిస్ అవసరమా?

డాక్టర్ శ్రీభూషణ్‌రాజు,
నెఫ్రాలజిస్ట్,
నిమ్స్ హాస్పిటల్ హైదరాబాద్. ఫోన్ : 9848492951

ప్రపంచవ్యాప్తంగా కిడ్నీ వ్యాధిగ్రస్తుల సంఖ్య పెరుగుతోంది. కిడ్నీ వ్యాధుల పట్ల అవగాహన లేక పూర్తిగా దెబ్బతిన్నాక డాక్టర్‌ను సంప్రదిస్తున్నారు. మనదేశంలో ఏటా లక్షన్నర మంది కిడ్నీ వ్యాధిగ్రస్తులు పెరుగుతున్నారు. ప్రతి నెలా రెండు లక్షల మంది డయాలసిస్ చేయించుకుంటున్నారు. కిడ్నీ మార్పిడికి ప్రత్యామ్నాయంగా హీమోడయాలసిస్, ఇంట్లోనే చేసుకునే డయాలసిస్ సిఎపిడి పద్ధతులున్నాయి. మధుమేహం, గుండె జబ్బులు, నరాలు దెబ్బతిన్న వారికి సరైన ప్రత్యామ్నాయం సిఎపిడి. అయితే అసలు కిడ్నీ చేసే పనులేంటి? అది విఫలమవడానికి కారణాలేంటి? ఉపశమనం వుందా? వంటి అంశాలు ఈ వారం తెల్సుకుందాం.

శరీరంలోని రక్తాన్ని శుద్ధిచేయడం, మలిన పదార్థాలను మూత్రం ద్వారా బయటికి పంపించి, నీటి సమతుల్యతను కాపాడడం, రక్తపోటును క్రమబద్ధీకరించడం, ఎముకల పటిష్టతను కాపాడడం కిడ్నీ విధులు. కిడ్నీ ఫెయిల్ అవ్వడానికి మధుమేహం, అధిక రక్తపోటు ప్రధాన కారణాలు.

మధుమేహం

ప్రపంచ వ్యాప్తంగా మూత్రపిండాలను కబలించే జబ్బుల్లో ప్రధానమైనది మధుమేహం. సుమారు 40 నుంచి 50 శాతం వరకు మూత్రపిండాలు ఫెయిల్ అవ్వడానికి ప్రధాన కారణం ఇదే. ఇటీవల కాలంలో వేగంగా పెరుగుతున్న జబ్బుల్లో మధుమేహం ఒకటి.

రక్తపోటు

దీర్ఘకాలంగా ఉన్న అధిక రక్తపోటు కిడ్నీని దెబ్బతీస్తుంది. ఇది రెండవ ప్రధాన కారణం. కిడ్నీలోని ప్రత్యేక ఫిల్టర్లను (గ్లోమరులై)ను దెబ్బతీసే జబ్బు (గ్లోమరులార్ డిసీజ్) మూడవ ప్రధాన కారణం. ఈ జబ్బున్న వారికి మూత్రంలో ప్రొటీన్ ఎక్కువగా వెళుతుంది. ఫలితంగా కాళ్ల వాపు, మొహం వాచినట్లు ఉండడం, మూత్రం నురగగా రావడం వంటి లక్షణాలు కనిపిస్తాయి.

ఏ కారణం లేకుండా....

పైన పేర్కొన్న లక్షణాలు కాకుండా ఎలాంటి కారణం లేకుండానూ కిడ్నీలు దెబ్బతింటాయి. కిడ్నీలోని మూత్రనాళాలను దెబ్బతీసే నాళంలో ఇంటర్‌స్టిషియల్ వ్యాధులు, వంశపారంపర్యంగా వచ్చే జబ్బులు, ఇన్ఫెక్షన్లు, కిడ్నీలో రాళ్లు, మిగతా ఇతర జబ్బులు కూడా కారణాలు. అయితే 80 శాతం మాత్రం మధుమేహం, అధిక రక్తపోటు కిడ్నీ దెబ్బతినడానికి ప్రధాన కారణాలు.

లక్షణాలు...

కాళ్ల వాపులు, మొహం వాచినట్లు ఉండడం, ఆకలి తగ్గడం, ఆగకుండా వాంతులవడం, నీరసంగా ఉండడం, ఆయాసం, రాత్రి వేళ మూత్రం కోసం నిద్రలేవడం, తక్కువ మూత్రం రావడం, మూత్రంలో రక్తం కనిపించడం. 50 శాతం కిడ్నీలు పాడైతేనే ఈ లక్షణాలు కనిపిస్తాయి.

చికిత్స....

కిడ్నీ వంద శాతం పాడైనపుడు కిడ్నీ మార్పిడి ద్వారా రోగిని రక్షిస్తారు. అయితే ఇది అందరికీ సాధ్యమవ్వదు. దీనికి ఖర్చు ఎక్కువ. దాత అవసరం అవుతారు. అరవై ఏళ్లు పైబడిన వారికి కిడ్నీ మార్పిడి చేయడం సాధ్యం కాదు. మార్పిడికి ప్రత్యామ్నాయం డయాలసిస్. రక్తాన్ని శుద్ధి చేసే ప్రక్రియను డయాలసిస్ అంటారు. ఇది రెండు రకాలు. ఒకటి హీమో డయాలసిస్, రెండవది పెరిటోనియల్ డయాలసిస్.

హీమోడయాలసిస్ : ఇది యంత్రం ద్వారా రక్తాన్ని శుద్ధి చేసే ప్రక్రియ. కృత్రిమ కిడ్నీ ద్వారా యంత్రం సహాయంతో రక్తాన్ని శుద్ధి చేస్తారు. దీని కోసం వారానికి మూడు సార్లు రోజు విడిచి రోజు డయాలసిస్ కేంద్రానికి వెళ్లాలి. సుమారు నాలుగు నుంచి ఐదు గంటలు సమయం కేటాయించాలి.

పెరిటోనియల్ డయాలసిస్ : ఇది ఇంట్లోనే చేసుకునే డయాలసిస్. దీన్ని కంటిన్యూయస్ ఆంబులేటరీ పెరిటోనియల్ డయాలసిస్ (సిఎపిడి) అని కూడా అంటారు. కడుపులో పెరిటోనియం అనే సన్నటి జల్లెడ లాంటి పొర ఉంటుంది. ఈ సన్నటి పొర కడుపులోపలి భాగాన్ని పూర్తిగా కప్పబడి ఉంటుంది. అవయవాల మధ్య సంచిలాగా ఉంటుంది. దీని సామర్థ్యం 2.5 లీటర్లు.

ఎవరికి చేస్తారు?

హీమోడయాలసిస్ కేంద్రానికి వెళ్లి డయాలసిస్ చేయించుకోలేని వారికి, ఇది అందుబాటులో లేని వారికి, లేదా చిన్న పిల్లలకు, వృద్ధులకు, గుండె జబ్బులు, మెదడు, కాలేయం జబ్బులు, కిడ్నీతోపాటు ఇతర అవయవాల జబ్బులు, కిడ్నీ మార్పిడికి సరిపడని వారికి, కిడ్నీ మార్పిడి అవకాశాలు లేని వారికి పెరిటోనియం డయాలసిస్ ఉపయోగపడుతుంది.



ఉపయోగాలు...

ప్రపంచంలో కిడ్నీ వ్యాధిగ్రస్తులకు అత్యుత్తమైన విధానం కిడ్నీ మార్పిడి మాత్రమే. డయాలసిస్ ప్రక్రియ ఒక 'ఆసరా', కాని పూర్తి ప్రత్యామ్నాయం కాదు. అయినా కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో ఇంట్లో డయాలసిస్ చాలా ఉపయోగకరం. ఆహారంలో, తాగే నీటి పరిమాణంలో ఎటువంటి మార్పులు ఉండవు. అంటే యదేచ్ఛగా తినవచ్చు, తాగవచ్చు. పెరిటోనియల్ డయాలసిస్ ఇంట్లోనే కాకుండా ఎక్కడైనా చేసుకోవచ్చు.

ఖర్చు...

కిడ్నీ మార్పిడి, హీమోడయాలసిస్ ఖర్చుతో కూడుకున్న వ్యవహారం. వీటికి ప్రత్యామ్నాయం ఇంట్లో చేసుకునే డయాలసిస్. దీనికి నెలసరి ఖర్చు తక్కువగా ఉంటుంది. నెలకు సుమారు రూ. 12,000-15000 వరకు ఉంటుంది. అయితే రూ. 3.5 లక్షలకు జీవిత కాలపు స్కీములు కూడా ఉన్నాయి.

పెరిటోనియల్ డయాలసిస్ ఇలా....

ఇందులో భాగంగా ఒక ప్రత్యేకమైన శస్త్రచికిత్స ద్వారా పొత్తి కడుపులో ప్రత్యేకమైన క్యాథటర్‌ను అమరుస్తారు. సిలికాన్ రబ్బర్‌తో తయారు చేయడం వల్ల దీని ద్వారా ఎలర్జీ రాదు. ఇది జీవితాంతం కడుపులో ఉంటుంది. రెండు భాగాలు కడుపు లోపల, ఒక భాగం కడుపుపైన ఉంటుంది. లోపలి భాగంలోనీ క్యాథటర్ చివరి అంచును కడుపులోని

పెరిటోనియల్ కింది భాగంలో అమరుస్తారు. రెండో భాగం కడుపుపై ఉంటుంది. "డాక్రాన్" అనే పదార్థంతో తయారు చేసిన రెండు కఫ్స్ ట్యూబ్‌ను కడుపుకు అంటి పెట్టుకునేందుకు సాయపడతాయి. పెరిటోనియల్ అనేక సూక్ష్మ రంధ్రాలు, రక్తనాళాలతో నిండి ఉంటుంది. ప్రత్యేకమైన ద్రావకాన్ని కడుపులోకి పంపించిన తరువాత పెరిటోనియల్‌లో ఒక పక్క ఈ ద్రావకం, మరో పక్క రక్తనాళాలు ఉంటాయి. పెరిటోనియల్ సన్నటి రంధ్రాలున్న గోడలా ఒక వైపున ద్రావకాన్ని, రక్తనాళాలను వేరు చేస్తుంది. కిడ్నీ జబ్బులతో ఉన్న రోగి రక్తంలో అధికంగా ఉన్న పదార్థాలు ఈ ద్రావకంలోకి, ద్రావకంలోని ఎక్కువగా అవసరమయ్యే మంచి పదార్థాలు రక్తంలోకి ఈ సన్నటి రంధ్రాల ద్వారా సరఫరా అవుతాయి. రక్తంలో అధికంగా ఉండే మలినాలు డిఫ్యూషన్ పద్ధతి ద్వారా ఈ ద్రావకంలోకి వచ్చి చేరతాయి. ఈ ప్రత్యేక ద్రావకంలోని లవణాలు ఆరోగ్యవంతుడైన మనిషి శరీరంలో ఉండే లవణాల సంఖ్యతో సమానంగా ఉంటాయి. ఇందు వల్ల కిడ్నీ ఫెయిల్ అయినప్పుడు రక్తంలో ఉండే అధిక లవణాలు జారి ద్రావకంలోకి చేరతాయి. ఈ ద్రావకంలో చెడు పదార్థాలు ఉండవు. కాబట్టి రక్తంలో, అధికంగా ఉండే చెడు పదార్థాలు కూడా ఈ ద్రావకంలోకి వస్తాయి. ఈ విధంగా చెడు పదార్థాలు, హాని కలిగించే లవణాలు కలిగిన ద్రావకాన్ని క్యాథిటర్ ట్యూబ్ ద్వారా మరో బ్యాగ్‌లోకి పంపించి తీసేస్తారు. దీన్ని డ్రైన్ అంటారు. రక్తంలో ఎక్కువ మోతాదులో ఉండే సుగర్ పదార్థం రక్తంలోని నీళ్లను లాగి బయటికి వచ్చేలా చేస్తుంది. నీటితోపాటు చెడు పదార్థాలూ బయటికి వస్తాయి. అంటే... ఈ ద్రావకం లవణాలు కలిగిన చక్కెర నీరే. ✠

విజ్ఞాన వీధిక

అంతుపట్టని అణుధార్మిక ప్రభావం

యాజీవ్

లుకేమియా! మామూలు భాషలో రక్తక్యాన్సర్. వాస్తవానికి రక్త కణాల (తెల్ల రక్త కణాలు అధికమవడం) క్యాన్సర్. బహుశా అత్యంత ప్రమాదకరమైన వ్యాధుల్లో ఒకటి. ఇటువంటి ప్రాణాంతక వ్యాధి కారణంగా ప్రాణాలు కోల్పోయే వాళ్లు చాలా మందే ఉన్నారు. అయితే అణువిద్యుత్ కర్మాగారాల సమీపంలో నివసించే పిల్లల్లో లుకేమియా వచ్చే అవకాశాలు అధికమని తెలిసింది. తెలియనిదేమిటంటే, ఈ సంఘటనలకి వివరణ.

జర్మన్ చైల్డ్‌హుడ్ క్యాన్సర్ రెజిస్ట్రీలో జరిపిన అధ్యయనంలో ఈ విషయానికి సంబంధించిన శాస్త్రీయమైన ఆధారాలూ లభ్యమయ్యాయి. అణుకర్మాగారాలకు 5 కిలోమీటర్ల పరిధిలో నివసించే పిల్లలలో (15 ఏళ్ల లోపు వారు) లుకేమియా వచ్చే అవకాశాలు రెండింతలని తేలింది.

అణుధార్మికత వల్ల క్యాన్సర్ వచ్చే ప్రమాదముందని అందరూ విశ్వసించేదే కానీ, అటువంటి రేడియేషన్ ప్రభావాలలోకి లుకేమియా చేరదు. అది రేడియేషన్ సోకిన వెంటనే ఉత్పన్నమయ్యే వ్యాధికాదు. ఆ మాటకొస్తే కొన్ని సంవత్సరాలు - కొన్ని శతాబ్దాలు గడిచాక కూడా ఆ లక్షణాలు కనిపించకపోవచ్చు. పైగా కచ్చితంగా వచ్చే అవకాశాలు కూడా తక్కువే. వస్తే వస్తుంది లేకపోతే లేదన్న సంభావ్యత ఎక్కువ.

హిరోషిమాపై అణుబాంబు దాడి తాలూకు ప్రభావాల ఆధారంగా ఎంత రేడియేషన్ ప్రమాదకరమో నిర్ధారించారు నిపుణులు. ఆ అంకెల నేపథ్యంలో అణు కర్మాగారాలు విడుదల చేసే రేడియేషన్ స్వల్పాతి స్వల్పం. విచిత్రమేమిటంటే, అణుకర్మాగారాల కన్నా సహజంగా వచ్చే రేడియేషన్ చాలా ఎక్కువ. ఉత్తర ధృవం పై ఒకసారి ఎగిరివస్తే, జీవితాంతం అణుకర్మాగారం దగ్గర నివసిస్తే వచ్చే రేడియేషన్ ప్రభావం కంటే ఎన్నోరెట్లు ఎక్కువ ప్రభావానికి గురౌతాం.

ఒకవేళ రేడియేషన్ వల్ల డిఎన్ఏ దెబ్బతింటే, అలా దెబ్బతిన్న భాగాన్ని కణం బాగు చేయలేకపోతే, ఆ కణం జీవించే వుంటే - అప్పుడు ఆ మార్పు కొత్త తరం కణాలలోకి వ్యాపిస్తుంది. అలా ట్యూమర్లు (క్యాన్సర్) వచ్చే అవకాశం ఉంది. అయితే డిఎన్ఏ దెబ్బతినేంత రేడియేషన్‌కి పిల్లలు బహిర్గతమైతేనే ఈ వ్యాధి రావచ్చు.

హిరోషిమాపై అణుబాంబు దాడి తాలూకు ప్రభావాల ఆధారంగా ఎంత రేడియేషన్ ప్రమాదకరమో నిర్ధారించారు నిపుణులు. ఆ అంకెల నేపథ్యంలో అణు కర్మాగారాలు విడుదల చేసే రేడియేషన్ స్వల్పాతి స్వల్పం. విచిత్రమేమిటంటే, అణుకర్మాగారాల కన్నా సహజంగా వచ్చే రేడియేషన్ చాలా ఎక్కువ. ఉత్తర ధృవం పై ఒకసారి ఎగిరివస్తే, జీవితాంతం అణుకర్మాగారం దగ్గర నివసిస్తే వచ్చే రేడియేషన్ ప్రభావం కంటే ఎన్నోరెట్లు ఎక్కువ ప్రభావానికి గురౌతాం. కాబట్టి చిన్న పిల్లల్లో కనిపించే అధిక లుకేమియా కేసులకు వివరణ దొరకటం లేదు.

లుకేమియాకు కారణం రేడియేషనే కాదు. ఇంకా చాలా కారణాలున్నాయి. బెంజీన్ వంటి పెట్రో రసాయనాలు, హెయిర్ డైలు కూడా రక్త క్యాన్సర్‌ని కలిగించవచ్చు.

కానీ అణుకేంద్రాల పరిసర ప్రాంతాల్లోని ప్రజల ఆరోగ్యం ఏదో ఒక రకంగా ఇబ్బందుల పాలయ్యే పరిస్థితి కనిపిస్తోంది. అరవై ఏళ్ల తరువాత కూడా హిరోషిమా అణుబాంబు ప్రభావం ప్రకటితమౌతున్న నేపథ్యంలో అణు సాంకేతికత మానవాళి ఉన్నతికా, పతనానికా అన్నది జవాబు దొరని ప్రశ్న. ✠

ఇంతకు ముందు ఎప్పుడూ లేనిస్పె షల్ ఆఫర్

ఈ అద్భుత అవకాశం 2500 మందికి మాత్రమే.

రూ.510/- ల ఇంగ్లీష్ కోర్సు రూ.200/- లకే

మొత్తం మూడు డివిజన్ల ప్రత్యేక ఇంగ్లీష్ కోర్స్

డివిజన్-1		డివిజన్-2		డివిజన్-3		ఇవన్నీ
రూ.130/-	+	రూ.170/-	+	రూ.210/-	=	రూ.200/-

డివిజన్-1 ABCD ల నుంచి ఇంగ్లీష్ చదవటం, రాయటం, నేర్పుతూ, ప్రతి ఒక్కరికీ కావలసిన స్థాయిలో స్టాండర్డ్ ఇంగ్లీష్ నేర్పబడుతుంది. ఈ కోర్స్ ఫీజు రూ. 130/-

డివిజన్-2 తప్పులు లేకుండా ఇంగ్లీషు రాయుటకు కావలసిన ఆంగ్ల వ్యాకరణం పరిపూర్ణంగా సులభ సూత్రాలతో చాలా ఈజీగా నేర్పబడుతుంది. ఈ కోర్సు ఫీజు రూ. 170/-

డివిజన్-3 ఎంతో సులభంగా, ఏ సందర్భంలోనైనా తడబడకుండా, తప్పులు లేకుండా, మంచి నీళ్ళు తాగుతున్నట్లుగా మంచి ఇంగ్లీషు మాట్లాడటం నేర్పబడుతుంది. ఈ కోర్సు ఫీజు రూ. 210/-

4 కోర్స్ గిఫ్ట్ పుస్తకాలు ఫ్రీ
(4 ఇన్ 1 పోకెట్ సైజులో)

1. వర్డ్ పవర్ (ఆంగ్ల పదాల అద్భుత శక్తి)
2. లెటర్ రైటింగ్ ప్రాక్టీస్ (ఇంగ్లీష్‌లో ఉత్తరాలు వ్రాసే పద్ధతి)
3. వెర్బ్స్ డిక్షనరీ (క్రియలు - వాటి రూపాలు)
4. సినానిమ్ & యాంటోనిమ్స్ డిక్షనరీ (ఆంగ్ల సమాన పదాలు & వ్యతిరేక పదాలు)

గిఫ్ట్ పుస్తకాల సైజు 9 cm X 11 cm లోనూ, కోర్స్ మెటీరియల్ సైజు 18cm x 24cm లోనూ, డైరీ సైజు 12 cm X 17.5 cm లోనూ (ఆఫ్‌సెట్ మల్టీకలర్ కవర్‌తో) ఉంటాయి. విద్యార్థుల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రతీ సంవత్సరానికి క్రొత్త డైరీగా ఉపయోగించుకునే విధంగా ప్రత్యేకంగా రూపొందించబడిన డైరీ. ఈ కోర్స్ తరువాత కూడా కొన్ని కోర్స్‌లు కలవు. వాటిని మీకు నియమిత నామ మాత్రపు ఫీజుతో పంపడం జరుగుతుంది.

కొత్త సంవత్సర కానుక



STUDENTS' ENGLISH INSTITUTE

Post Bag No. 8569,
New No. 203,(D) Habibullah Road, T.Nagar, Chennai - 17.

నాకు ప్రస్తుతం రూ.510/-లు విలువగలిగిన ఇంగ్లీష్ కోర్సు, ఒక డైరీ మరియు 4 ఉచిత పుస్తకాలు ఇవన్నీ కలిపి కేవలం రూ. 200/- లకే వి.పి.పి. ద్వారా పంపించండి. పోస్ట్‌మేన్‌కి పైకం చెల్లించి ప్యాకెట్‌ని తీసుకుంటానని హామీ ఇస్తున్నాను.
(మీ చిరునామా స్పష్టంగా అర్థమయ్యేలా ఇంగ్లీష్‌లో వ్రాయండి. లేనిచో కోర్సును పంపుటకు వీలుపడదు)

4734-122

స్పెషల్ ఆఫర్ కూపన్.

Name: ....

Address: ....

....

.... Pincode: [ ][ ][ ][ ][ ][ ]

మిలే సుర్ మేరా తుమ్హారా...

భారతరత్న పండిట్ భీమ్‌సేన్ జోషి

మన రాష్ట్రంలోని 'గుంటకల్లు రైలు జంక్షన్' నుండి 'గోవా' వెళ్లే మార్గంలో దాదాపు మధ్యదూరంలో 'గదగ్' అనే ఒక పట్టణం ఉంది. 'హాస్పేట్' తర్వాత 'హుబ్లీ' కి కాస్తంత ముందు. దాదాపు ఇరవై సంవత్సరాల క్రితం మొదటిసారి 'గోవా' రైల్లో వెళ్లినప్పుడు మిత్రులు జనరల్ నాలెడ్జ్ పెంచుతూ చెప్పారు... 'ఒరేయ్..! ఇక్కడ మంచి రకం చెప్పులు దొరుకుతాయి' అని. ఒకే ఒక మిత్రుడు చిద్విలాసంగా నవ్వి ఊరుకున్నాడు. 'దాల్ మే కుచ్ కాలా హై' అన్పించి - 'ఏమిటీ? అసలు సంగతి...? అని దబాయించాను. 'చెప్పులెక్కడైనా దొరుకుతాయి కానీ, ఇది మన భీమ్‌సేన్ జోషి ఊరు...' అని శాంతంగా ఏవో శాస్త్రీయ రాగాలు గున్‌గునాయించసాగాడు. మిగిలినవాళ్లందరూ ఉలిక్కిపడ్డారు.

"భీమ్‌సేన్ జోషీ? ఎవరాయన...?" అప్పటికి మా గుంపులో ఎవ్వరూ 'కాన్‌సేన్'లు కారు. సాక్షాత్తు తాన్‌సేన్ గురించి కూడా పట్టించుకోనివారే అందరూ. కర్నాటకలోని 'గదగ్' నుంచి పంజాబ్ లోని 'జలంధర్' చాలా చాలా దూరం. 1905 ప్రాంతంలో 'జలంధర్'లో భగత్‌జీ సంగీత మహా విద్యాలయం ఉండేది. ఆయన సంగీత ప్రపంచంలో ఋషి లాంటి మనిషి. మనం 1934లో జరిగిన ఒక గమ్మత్తైన ముచ్చటను జ్ఞాపకం చేసుకుందాం. అప్పుడు 'భగత్ జీ' వయసు 64 సంవత్సరాలు. ఆయన ముందు చేతులు కట్టుకుని పన్నెండేళ్ల అబ్బాయి వినయంగా నిలబడి ఉన్నాడు. వినయం ఉన్నా - కళ్లనిండా అలసట... కానీ, మొహం నిండా పట్టుదల నిండి ఉన్నాయి. పసితనం పోలేదు కానీ, వ్యాయామం చేసినట్టు కన్పించిన ఆ బుడతడి జవాబులు భగత్‌జీని కాస్తంత కలవరపర్చాయి. ఆశ్చర్యపర్చాయి. ఆందోళన కల్గించాయి. అభిమానం పెంచేలా చేశాయి. ఆనాటి సంభాషణ టూకీగా ఇలా సాగింది.

డా॥ జె.పి. వైద్య

"ఏం పేరు నాయనా...?"

"భీమ్‌సేన్ గురురాజ్ జోషి"

జోషి అన్నది మరాఠీ పేరు. కానీ, అబ్బాయి కన్నడిగుడు. మరాఠీలో గొప్ప ప్రవేశంలేదు అప్పటికి.

"ఊ...! వయస్సెంత?"

" పన్నెండు సంవత్సరాలు"

"ఎక్కడినుండి వస్తున్నావు?"

"గదగ్"

పెద్దాయన ఉలిక్కిపడ్డాడు. తల గోక్కున్నాడు.

"గదగా? అదెక్కడుంది?"

"ముంబయి కావల... కర్ణాటకలో.."

"ఓహో! చాలా దూరం అన్నమాట! సంగీతం అంటే అంత ఇష్టమా?



బావుంది... ఇంతదూరం ఎలా పంపారయ్యా మీ వాళ్లు నిన్ను?"

"పంపలేదు. పారిపోయి వచ్చాను"

పెద్దాయన ఖంగుతిన్నాడు. గతుక్కుమన్నాడు. పంజాబ్ ప్రాంతంలో సంగీతం హోరు అంతగా లేదే. ఈ బుడతడు ఇంతదూరం రావడం ఏమిటీ? అని తెగ ఆశ్చర్యపోయాడు. తర్వాతి సంభాషణలో కుతూహలంతో పాటు, ముందు జాగ్రత్తలూ పాటించాడు పెద్దాయన.

"నీ మాతృభాష ఏమిటి బాబూ...?"

"కన్నడం..."

"మరి హిందీ ఎక్కడ నేర్చుకున్నట్టు?'

"ప్రయాణంలో"

"ప్రయాణంలోనా? మీ వూళ్లో బడిలో నేర్పలేదా ఏమి?"

"అక్కడంతా కన్నడం... కొంచెం ఇంగ్లీషు వచ్చు..."

"ఓహో! ఇంతకూ తమరు ఇల్లు ఎప్పుడు వదిలేసినట్టు...?"

"సంవత్సరం అయింది"

పెద్దాయన మళ్లీ గతుక్కుమన్నాడు.

"వార్నీ! సంవత్సరమా? మరి ప్రయాణం అదీ ఎలా చేశావబ్బా?"

"ట్రైన్‌లో... టిక్కెట్టు లేకుండా...!"

పెద్దాయన క్షణంసేపు అప్రతిభుడయ్యాడు.

పెళ్లుమని గట్టిగా నవ్వాడు... నవ్వుతూనే అడిగాడు మళ్లీ.

"ఓహో...! విత్‌ఔట్ టికెట్... మరి, భోజనమో?"

"బిచ్చమెత్తుకుని తిన్నాను. ట్రైన్లో పాటలు పాడాను. డబ్బులిచ్చారు. కొందరు భోజనం పెట్టారు"

"ఊ...! నాకూ విన్పిస్తావా నీ పాట?"

"ఓ...! తప్పకుండా...!"

వినయంగా నిలబడ్డ పన్నెండేళ్ల బుడతడు 'ఠపీ'మని కూర్చున్నాడు. విన్పించిన పాట శాస్త్రీయ వాణిలో ముఖ్డా-

"పియాబిన్ నహీ ఆవత్ చైన్..."

దాన్ని పాడటమంటే మామూలు విషయం కాదు.

ఉస్తాద్ అబ్దుల్ కరీం భాయీ ఠుమ్రీ అది. ఝింఝోటి రాగంలోని ఆ ఠుమ్రీ దేశంలోని శాస్త్రీయ సంగీతాభిమానులకు అలనాటి విందుభోజనం వంటిది. పన్నెండేళ్ల బుడతడి గొంతులోంచి సాక్షాత్తు సరస్వతే మంత్రముగ్ధంగా స్వరాలను పలికించింది. పెద్దాయన కళ్లు తడి అయిపోయాయి. కళ్లు తుడుచుకుని ఆయన ఆ అబ్బాయిని దగ్గరికి లాక్కుని పొదవి పట్టుకున్నాడు.

-"చూడు! ముందున్న సందులో 'దయాల్ వైష్ణవ్ ధాబా' ఉంది.

కన్పించిందా...? ఆ! అక్కడికి వెళ్లి రోజూ కడుపునిండా తిను. నీకు నేను నేర్పుతాను సంగీతం...!" అని ఆశీర్వదించాడు. 'ధాబా'లో చిన్నారి 'భీమ్‌సేన్ జోషి' కి లభించిన ఆనందం అంతా ఇంతా కాదు. లీటరు పాలు పట్టే ఇంతెత్తు గ్లాసులో 'డబుల్ పంచదారా'తో పాటు అరిచేతి మందంలో మీగడ ఉంది. అసలు అతను 'గదగ్'లో తల్లితో గొడవ పడ్డది 'తిండి' గురించే కదా! ఫిబ్రవరి 4- 1922 లో కర్ణాటకలోని 'గదగ్'లో పారంపరిక కన్నడ బ్రాహ్మణ కుటుంబంలో జన్మించిన 'భీమ్‌సేన్'కు 16 మంది సోదరీసోదరులు. తిండిలో అతడు చిన్నప్పటి నుంచి సాక్షాత్తు భీముడే. తండ్రి గుణాచార్య జోషి సాత్విక బ్రాహ్మణుడు. వృత్తిరీత్యా సంస్కృతం నేర్పే అధ్యాపకుడు. తనలాగే తన పిల్లవాడు సంస్కృతం బాగా నేర్చుకుని మంచి అధ్యాపకుడిగా పేరు ప్రఖ్యాతులు సంపాదించుకోవాలని కోరుకున్నాడు. కానీ, చిన్నప్పటి నుండే 'భీమన్న'కు 'సరిగమపదనిస'లతో దోస్తీ కుదిరింది. చిలకరించింది. జాడ్యంలా అంటుకుంది. ఇంటిదగ్గరే 'మసీద్' ఉండేది. అక్కడ ప్రతినిత్యం 'అల్లా హో అక్బర్' (ఈశ్వరుడు గొప్పవాడు) అంటూ 'అజా' విన్పించేది. మూడేళ్ల ప్రాయంలో ఆ 'అజా' స్వరాలు వినడానికి చిన్నారి భీమ్‌సేన్ ఏకంగా 'మసీద్'కలోకి వెళ్లి కూర్చునేవాడు. ఇంట్లో సంగీతం లేకున్నా తాతగారి 'తాన్‌పురా' ఉండేది. అదే ఆ ఇంట ఉన్న 'సంగీతం ప్రాపర్టీ'. అది ఇంకా నేటికీ ఆయనింట పదిలంగా ఉంది. తల్లి గొంతులోంచి వచ్చే గీతాలను చెవులు రిక్కించి వినేవాడు. మనకు ప్రసిద్ధమైన 'బ్యాగ్‌పైపర్' ఆంగ్లకథ సుపరిచితమైనదే! 'గ్రీమ్' రాసిన కథకు మించిన 'ప్రాక్టికల్ ఫీట్స్' బాల భీమసేనుల వారు 'బాగల్ కోట్'లో చేశారు. ఇంటిముందు పెళ్లివారి బాజా బజంత్రీ జోరుగా మోగుతున్నాయి. 'భీమన్న'కు ఆ స్వరాలు ఎంతగానో ఆకర్షించాయి. ఆకట్టుకున్నాయి. ఇంకేముంది? వారివెంట చిన్నారి అడుగులు సంగీతం వింటూ కదిలిపోయాయి. ఇంట్లో ఎక్కడలేని గొడవ. 'పిల్లవాడు తప్పిపోయాడు' అని తండ్రి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. అతనక్కడే చతికిల పడిపోయారు. గంట దాటాక ఒక పెద్దాయన భుజం మీద నిద్రపోతున్న పిల్లవాడిని పోలీస్‌స్టేషన్‌కు తీసుకొచ్చారు.

-'ఎవరో పిల్లవాడు. మా ఇంటి అరుగుమీద పడుకుని ఉన్నాడు. ఎంత బరువో స్వామీ....! పెళ్లి పటాలం వెంట వచ్చాడని చెప్పారు...!" పోలీసులతో పాటు తల్లితండ్రులు సుఖంగా నిట్టూర్చారు. ఒంటిమీద చొక్కా మాత్రమే ఉన్న 'చిన్నారి భీమన్న' హాయిగా పడుకొనే ఉన్నాడు. తల్లి కన్నడ గీతం 'ఆడిసిదళే శోధా' పాడేది. భీమన్న వారించి తప్పుదిద్దాడు. 'అమ్మా! అలా కాదు... ఇలా పాడాలి'అని పాడి విన్పించాడు.

'భుసద్ అణ్ణా' దుకాణంలో ఆ రికార్డ్ వినీ వినీ నేర్చుకున్న చతురత అది. భారతీయ శాస్త్రీయ సంగీతం మహా గొప్పది. హిందూస్తానీ శాస్త్రీయ సంగీతంలో నాలుగు ప్రముఖమైన 'ఘరానా'లున్నాయి. 'ఘరానా అంటే గాత్ర పద్ధతిలో పాటించే వారి వారి ప్రత్యేకతలు అని మోటుగా అర్థం చేసుకోవాలి. శాస్త్రీయ సంగీతం గురించి ఏ మాత్రం అవగాహన లేనివారికి మనం ప్రేమతో - 'నాయనా! ఇవన్నీ రాగాలు... శుద్ధ కళ్యాణ్, తోడీ, పూరియా ధనాశ్రీ, భీమ్ పలాసీ, దర్బారీ, రామ్‌కలీ, ముల్తానీ... ఇవన్నీ భీమ్‌సేన్ జోషికి ప్రియమైన రాగాలు సుమా! కన్నడ, మరాఠీ, హిందీ 'అభంగ్ వాణీ' కూడా అంతే ఇష్టం... 'సంత్ వాణీ'లో కూడా ఆయన సాధించిన కీర్తి ప్రతిష్టలు ఇంతింత కావు. విను..."అని 'ఆcccc ఆcc' అని మొదలు పెడ్తే, తిరిగి వెనక్కి చూడకుండా ఆ ప్రాంతానికి రాకుండా పారిపోయే మహానుభావులు ఎందరో! వారు ఒక్కసారి ఓపిక చేసుకోవాలి. కనీసం రేడియో, టీవీలో నైనా గమనించాలి.

'మిలే సుర్ మేరా తుమ్హారా'తో శాస్త్రీయ బాణీ భారతదేశంలోని గల్లీలో, చిరువీధుల్లోనూ చేరుకున్నదంటే అతిశయోక్తి కాదు. ఒంటి మీద కేవలం చొక్కా - చడ్డీతో గదగ్ - పూణే -ముంబయ్ - గ్వాలియర్ - ఖరగ్ పూర్ - కలకత్తా - ఢిల్లీ - జలంధర్ దాకా 'సరిగమ'ల పిచ్చితో తిరిగిన 'భీమ్‌సేన్ జోషి' నేడు 'కిరానా ఘరానా'కు పర్యాయ పదంగా... తిరుగులేని శాస్త్రీయ సంగీతకారుడిగా, ఉవ్వెత్తు కెరటంలా ఎదిగిపోయాడు. పద్మశ్రీ (72), సంగీత నాటక పురస్కారం(76), పద్మభూషణ్ (85), మొదటి ప్లాటినమ్ డిస్క్ (86), పద్మవిభూషణ్(99), మహారాష్ట భూషణ్(2002), కర్ణాటక రత్న(2005), భారత్‌రత్న (2008).... భారతదేశంలో ఉన్న మహోన్నతమైన పురస్కారాలు ఆయన చెంత సరిగమల సంగీత ఝుంకారాలతో చేరి తన్మయం చెందాయి. హిందూస్తానీ శాస్త్రీయ సంగీతం ఘరానాల్లో నాలుగు ప్రముఖమైనవి. గ్వాలియర్, జయపూర్, ఆగ్రా, కిరానా! కిరానా ఘరానా ఆద్యులు "ఉస్తాద్ అబ్దుల్ కరీం ఖాన్"గారు (1872-1937). కిరానా (కురుక్షేత్రం) అన్నది ఢిల్లీ దగ్గరి ఊరు. ఆయన చిన్నతనంలోనే 'బడోదా' మార్గంలో మహారాష్ట్రలోని 'మీరజ్' అనే ఊరు చేరుకున్నారు. అది 1889 నాటి మాట. నేడు 'మీరజ్' పెద్ద పట్టణం. దగ్గరే ఉన్న 'హుసేన్ పూర్'లో 'రహిమత్ ఖాన్' గారుండేవారు. ఆయన చెల్లెలు 'బందే అలీఖాన్' భార్య. రహిమత్ ఖాన్ గారి తల్లి. తాతగారి పేరు 'హింగారంగ్' వారు రచించిన 'స్థాయి, ఖ్యాల్, ధృపద్, ధమార్, ఛీజలన్నీ 'కరీంఖాన్' దగ్గర భద్రంగా ఉండేవి. వారు 'బీన్' అంటే వీణ వాయించేవారు. బందేఅలీఖాన్ గారు 'సారంగీ'ని ప్రయోగించేవారు. ఆ తర్వాత 'సారంగీ' ఆదరణ పొందింది. బుందే అలీ, రహిమత్ ఖాన్, అబ్దుల్ కరీం ఖాన్ త్రిమూర్తులు శాస్త్రీయ గాన విద్యలో ఎంతో ప్రతిభాపాటవం ఉన్నవారు. భీమ్‌సేన్ జోషి అలాంటి 'కిరానా' ఘరానా గాత్రంలో తన ప్రత్యేక శైలితో కొత్త సింగారాలందించారు. 'కిరానా ఘరానా' గాత్రంతో సంగీత దునియాలో తనదంటూ ప్రత్యేక స్థానాన్ని పొందిన వారు ఎందరో ఉన్నారు. కొందరిని తలుచుకుందాం. కొందరు కిరానా తో పాటు కొన్ని కర్ణాటక బాణీలను ప్రవేశపెట్టి కృతకృత్యులయ్యారు కానీ, మూలం కిరానా ఘరానాయే! వాహిద్ అలీఖాన్, హిరాబాయి బడోదేకర్, సరస్వతీ రాణే, ఉరేష్ మానే, (రోషనారా బేగం తర్వాత పాకిస్తాన్‌కు తరలివెళ్లిపోయింది) గంగుబాయి హంగల్, బషీర్ అహ్మద్ ఖాన్, సవాయి గంధరక్ (భీమ్‌సేన్ గురువు గారు) ఫిరోజ్ నిజామి (లాహోర్) షకూర్ ఖాన్, ఫైయాజ్ అహ్మద్ ఖాన్, నియాజ్ అహ్మద్ ఖాన్, నిఖిల్‌ఘోష్(ఫిరోజ్ నిజామీ శిష్యుడు), హఫీజుల్లా ఖాన్, తారాపద్ చక్రవర్తి, ఫిరోజ్ దస్తూర్, ప్రభా అత్రే, మానస్ చక్రవర్తి, మష్కూర్ అలీఖాన్... ఇంకా ఎందరో! సవాయి గంధర్వ్ భీమ్‌సేన్ జోషీ గురువుగారు. ఆయన ఇతర శిష్యుల్లో భావే బువా, గంగాధర్, పింపల్ ఖరే, హళ్ పనోవర్, వ్యంకణ్ణా సాళ్వేకర్, కృష్ణాబాయి, రామ్‌దుర్గ్‌కర్, నీళ్‌కంఠ్ గాడ్గిల్, వినాయక్ రావ్ ఫణ్ సళ్‌కర్, బాబూరావ్ సాళ్వేకర్, బసవ్‌రాజ్ రాజగురూ, కాగల్‌కర్ బువా ప్రముఖులు ఎంతో గుర్తింపు పొందిన వారు. 1941లో మొదటిసారి 'స్టేజ్ పెర్ఫార్మెన్స్' ఇచ్చాక 'భీమ్‌సేన్ జోషి' మళ్లీ వెనక్కి తిరిగి చూడలేదు. 'ఖ్యాల్ గాయకీ' - రెండు లేదా ఎనిమిది పంక్తుల గీతాన్ని 'స్థాయి' - 'అంతరా'ల్లో గానం చేస్తారు. కొన్ని పంక్తులే ... గంటలకొద్ది రియజ్.

'ధృపద్' సూక్ష్మగానం. శబ్దం కన్నా సురాలయల మీద 'జోరు' ఎక్కువ. కిరానా ఘరానాలో ఖయాల్ గాయకీ కోమలంగా సాగుతుంది. భీమ్‌సేన్ పహాడీ గొంతుతో 'షడ్జ' తారాస్థాయిని అవలోకంగా చేరుకోవటంలో దిట్ట. ఓపిక ఉన్నవారు 'మిలే సుర్ మేరా తుమ్హారా' వినండి మరోసారి. భక్తి సంగీతంలో 'సంత్‌వాణి'లో భీమ్‌సేన్ జోషిని మించిన వారు లేరు. 1972లో ప్రారంభమైన 'విఠలేశ్వరుడి అభంగ్ గీతాలు' విని తరించిన వారే అందరూ. సురేష్ మాధుర్ రచించిన 'మిలే సుర్ మేరా తుహ్మరా' మనదేశం ఎల్లలు దాటి విశ్వమంతా తిరిగి వచ్చింది. దాని రూపశిల్పి, గాత్ర శిల్పి 'భీమ్‌సేన్'గారే! పండిత్ రవి శంకర్, ఉస్తాద్ అలీ అక్బర్, ఇస్తాద్ జాకీర్ హుస్సేన్ లాంటి వారు వాద్య సంగీతాన్ని ప్రపంచ సంగీత ప్రియుల కందించారు. గాన కోకిల లత సినీ సంగీత సామ్రాజ్యాన్ని ఏలింది. ప్రపంచంలో 'స్వరకోకిల'గా గుర్తింపు పొందింది. శాస్త్రీయ గాన ప్రక్రియ 23దేశాల్లోని 67 పట్టణాల్లోని చెవుల్లోని తుప్పు వదిలిపోయేట్లు చేసిన స్వరశిల్పి పండిత్ భీమ్‌సేన్ జోషి గారే! స్వర హరులతో జాదూ సృష్టించిన జోషీ సాబ్ - రేస్ డ్రైవర్లా కారును పరిగెత్తించటం లోనూ దిట్టే. పూణేలో 'షిర్మే' వారి సంగీత విభావరి. ఇద్దరు ఉద్దండులు శ్రోతలను మంత్రముగ్ధులను చేసి పారేశారు. ఒకరు ఉస్తాద్ ఉస్మాన్ ఖాన్ గారు. మరొకరు పండిత్ భీమ్ సేన్ జోషిగారు. రాత్రి రెండు దాకా సంగీతం రాజ్యమేలింది. తన 'బ్యూక్' కార్లో ఏక్‌నాథ్ ఠాకూర్ దాస్, చంద్రకాంత్ కామత్‌లను వారి విడిదిలో వదిలేశాక 'భీమన్న గారు' భార్యతో , ఉస్తాద్ ఉస్మాన్‌ఖాన్‌తో అన్నారు. -"సంగీత విభావరి జయప్రదం అయింది. మన పూణేలో 416 గణపతులున్నారు. వారిని దర్శిద్దాం పదండి."

రాత్రి రెండు తర్వాత 'కారులో' రేసుల దండయాత్ర సూర్యోదయం దాకా జయప్రదంగా సాగి ముగిసింది. కానీ, శాస్త్రీయ సంగీతం 'సరిగమలు' ఇంకా పరిమళిస్తూనే ఉన్నాయి. వారు ధన్యులు...! నిజంగానే 'భారత రత్నాలు'. వారిని విని తరించే మనలాంటి పామరులం కూడా అంతో ఇంతో సంగీతం ధున్ లను గున్‌గునాయిస్తున్నామంటే అదంతా వారి ఆశీర్వాదమే కదా మరి!

బ్యాంకుల్లో డబ్బు ఎక్కడికి వెళ్లింది?

ఎం కోటేశ్వరరావు

తాజా ఉదాహరణ చెప్పుకోవాలంటే అమెరికాలో పెన్షన్ సొమ్ము, ఇతర మదుపును జనం బ్యాంకులు, ఆర్థిక సంస్థలలో పెట్టారు. అవి అధిక వడ్డీల ఆశతో ఇళ్లకు రుణాలిచ్చాయి. తీసుకున్న వారు వాయిదాలు చెల్లించలేకపోయారు. దాంతో బ్యాంకులు, ఆర్థిక సంస్థలు బోర్డులు తిప్పేశాయి. మదుపుదార్లకు తామిచ్చేందుకేమీ మిగల్లేదని ప్రకటించాయి. ఇళ్లు కట్టుకున్నవారు కావాలంటే వాటిని తీసుకోవచ్చని ఖాళీ చేశారు. మరి డబ్బు ఏమైందంటే చేతులు మారి బఫెట్ వంటి కుబేరుల వద్ద పోగుపడింది.

ప్రపంచ ప్రథమ బిలియనీర్ జాన్ డీ రాక్ ఫెల్లర్

పెట్టుబడిదారీ దేశాల ఆర్థిక వ్యవస్థలు దీర్ఘకాలంగా మాంద్యంలో కొనసాగుతున్నాయి. చైనా వంటి దేశాలు పదిశాతంపైగా అభివద్ధి రేటును కొనసాగిస్తుండగా అమెరికా, జపాన్, జర్మనీ వంటివి రెండు, మూడుశాతాలు, కొన్ని సందర్భాలలో సున్నా, మరికొన్ని సమయాల్లో మైనస్‌లో పడటం జరుగుతోంది. ఆ పరిస్థితి మరింతగా ముదిరి ఇప్పుడు వేగం అందుకుంది. ఇటీవలి కాలంలో పత్రికా పాఠకులకు తరచూ కనిపిస్తున్న పదం డబ్బు కొరత. దాన్నే ఆంగ్లంలో క్రెడిట్ క్రంచ్ లేదా లిక్విడిటీ లేకపోవటం అంటున్నారు. దీని అర్థం బియ్యం, నూనెలకు కొరత ఏర్పడినట్లుగా డబ్బుకు కొరత ఏర్పడటం, అంటే అప్పులు పుట్టకపోవటంగా చెప్పవచ్చు. ఉన్నట్లుండి డబ్బు మాయమై పోతుందా? డబ్బు నాశనం అయ్యేది అయితే ఏ దేశానికి ఆదేశం తిరిగి నోట్లను ముద్రించుకోవచ్చు కదా? మరి ఆకస్మికంగా డబ్బు ఏమైనట్లు? డబ్బు ఎక్కడికో ఒక దగ్గరకు చేరి ఉండాలి కదా? అలా అయితే మరి మాయమైందని చెప్పటం సరైనదేనా?

మనందరికీ తెలిసిన రెండవ ప్రపంచ యుద్ధంలో ఎన్నికోట్ల మంది ప్రాణాలు పోయాయో, ఎంత ఆస్తి విధ్వంసం అయిందో, ప్రపంచం ఎంత నష్టపోయిందో మనకు ఇంకా కళ్ల ముందు కదలాడుతూనే ఉంది. యుద్ధం జరిగిన దేశాలలో జరిగిన ఘోరాలను వింటే ఇప్పటికీ పిల్లలు సరిగా నిద్రపోరు. ముఖ్యంగా జపాన్‌పై అమెరికా వేసిన అణుబాంబుల విధ్వంస పర్యవసానాలను ఇప్పటికీ అక్కడి పిల్లలు అనుభవిస్తున్నారు. ఆ యుద్ధంకోసం చేసిన ఖర్చు ఒక అంచనా ప్రకారం నాటి ధరల్లో 288 బిలియన్ డాలర్లు. దానిని ఇప్పటి విలువలో లెక్కిస్తే 3,600 బిలియన్ డాలర్లు. గత కొద్ది నెలలుగా మనం వింటున్న మాంద్యం అనే పానకాలస్వామికి ఒక్క అమెరికాలోనే (ఈనెల 13వరకు) సమర్పించుకున్న మొత్తం 4,280 బిలియన్ డాలర్లు(బిలియన్ అంటే వందకోట్లు). పరిస్థితి ఎంత తీవ్రంగా ఉందో ఇది తెలుపుతోంది. ఇతర దేశాలు ఎంత సమర్పించుకున్నాయో ఇంకా ఎవరూ లెక్కలు వేయలేదు. అమెరికా అధ్యక్షుడు బుష్ ఈ సొమ్మును జనం చెల్లించిన పన్నులనుంచి బహిరంగంగా తస్కరించి ప్రైవేటు రంగానికి అప్పనంగా ముట్టచెప్పాడు. మాంద్యానికి కారణాల్లో మనకు బయటకు కనిపించే వాటిలో ఇది ఒక చిన్న మొత్తమే. బుష్‌గారి హయాంలో ఇరాక్‌పై చేసిన, చేస్తున్న దాడుల ఖర్చు కూడా దీనికి కలుపుకుంటే అమెరికా అధికారిక లెక్కల ప్రకారం 600 బిలియన్ డాలర్లు. కానీ అనధికారిక అంచనాల ప్రకారం అది లక్ష కోట్ల నుంచి మూడులక్షల కోట్ల వరకు ఉంది. బరాక్ ఒబామా ప్రభుత్వంలో విదేశాంగ మంత్రిగా బాధ్యతలు నిర్వహించబోతున్న హిల్లరీ క్లింటన్ చెప్పిన మొత్తం లక్ష కోట్ల డాలర్లు. సద్దాం హుస్సేన్ పీడను వదలించుకొని ఇరాక్‌లోని చమురు సంపదలను చేజిక్కించుకోవటానికి 50 నుంచి 60 బిలియన్ డాలర్లు ఖర్చు చేస్తే సరిపోతుందని అమెరికా దాడులకు దిగింది. ఇప్పుడు పీకలలోతు మునిగిపోయింది. అక్కడి మాంద్యానికి ఇదొక ప్రధాన కారణం.


ప్రస్తుత బిలియనీర్లలో అగ్రగణ్యుడు వారెన్ బఫెట్

అంతేనా ప్రపంచాన్ని ఆక్రమించుకొనేందుకు గాను అవసరమైతే అణ్వాయుధాలను ఉపయోగించాలని నిర్ణయించిన అమెరికన్ యుద్ధోన్మాదులు వాటికోసం ఇంతవరకు చేసిన ఖర్చు 7లక్ష20వేల కోట్ల డాలర్లు. వాటిని జాగ్రత్తగా గోడౌన్లలో నిల్వచేసేందుకు ఏడాదికి చేస్తున్న ఖర్చు 320 బిలియన్ డాలర్లు.వాటిని నాశనం చేసేందుకు మరో 20 బిలియన్ డాలర్లు అవుతుందట. అసలు బాంబుల తయారీకి అయిన ఖర్చు వందకు ఏడు డాలర్లు అయితే మిగతా 93 డాలర్లు వాటిని దాచుకోవటానికి, వివిధప్రాంతాలకు చేరవేయటానికి, రక్షణ కల్పించటానికే అయింది. అమెరికా ఉన్మాదం ఎలా ఉందంటే జనరల్ జేమ్స్ గవిన్ అనే సైనిక పరిశోధనా విభాగ అధిపతి 1956,57లో అమెరికా కాంగ్రెస్ ముందు మాట్లాడుతూ భీకరంగా దాడి చేయాలంటే రోజుకు 423 అణుబాంబులు కావాలని, మొత్తం సైన్యానికి లక్షా 51వేల బాంబులు కావాలని చెప్పాడు. సోవియట్‌ను నాశనం చేసేందుకు 232 చాలని అయితే కొన్ని గురితప్పినా, మరికొన్ని సోవియట్ ఎదురుదాడిలో విఫలమౌతాయనుకుంటే తమకు 720 ఆయుధాలు కావాలని నౌకాదళాధికారి అడ్మిరల్ అర్లె బుర్కె 1957లో చెప్పాడు.అయితే అప్పటికే వారి వద్ద 7000 అణ్వాయుధాలు ఉన్నాయి. ప్రపంచంలో కమ్యూనిజం విస్తరణను అరికట్టి దోపిడీని సజావుగా సాగించేందుకు వీలు కల్పిస్తామంటూ బయలుదేరిన అమెరికా ప్రచ్ఛన్న యుద్ధానికి చేసిన ఖర్చు 22లక్షల80 వేల కోట్ల డాలర్లు. ఈ యుద్ధంలో తాము గెలిచామని ప్రకటించుకున్న అమెరికా ఇప్పుడు ప్రపంచం తనను ఆదుకోవాలని డిమాండ్ చేస్తోంది. ఇంకా అమెరికా చేసిన వియత్నాం యుద్ధం వంటి వాటిని



దివాళా స్థితిలో ఉన్న జనరల్ మోటార్స్ సి.ఇ.ఓ రిక్ వాగ్నర్

గుర్రాలు గుడ్డివైనా దాణాలకు లోటులేదు

జనం సొమ్మును ఆబగా తిని బ్రేవ్‌మని తేన్చటానికి అలవాటు పడిన కార్పొరేట్ కంపెనీలు, వాటి ఉన్నతాధికారులు మాజీ రాజులు, జమిందార్లను తలదన్నుతున్నారు. మాంద్యం, సంక్షోభం జనానికి తప్ప ఈ కంపెనీలకు కాదని తాజా సమాచారం కూడా వెల్లడిస్తోంది. అందువలన ఇది సార్వత్రికమైనది కాదు. ప్రపంచవ్యాపితంగా లక్షకోట్ల డాలర్ల ఆస్తులున్న అమెరికన్ ఇంటర్నేషనల్ గ్రూపు(ఏఐజి) దివాళా తీయటంతో ఫెడరల్ రిజర్వు సెప్టెంబరులో 85బిలియన్ డాలర్లు, అక్టోబరులో మరో 38 బిలియన్ డాలర్లను అందచేసింది. అంత ఆస్థిఉన్న ఈ కంపెనీకి ప్రభుత్వ నిధులు అందచేయటం అవసరమా? లేనే లేదు.

ఈ జాబితాలో కలపలేదు. గత కొద్ది సంవత్సరాలుగా ఇంత భారీ ఎత్తున సొమ్మును వృధా చేసిన అమెరికాలో దానితో పాటే మాంద్యం కూడా పెరిగింది. మరి ఈ సొమ్మంతా ఏమైంది?

అమెరికా, ఇతర దేశాల్లోని ఆయుధ వ్యాపారులు, మిలిటరీ, ఇతర పారిశ్రామికవేత్తల జేబుల్లోకి పోయింది. ప్రపంచంలో ఈ గతశతాబ్ది ప్రారంభం నాటికి అసలు బిలియనీర్ అనే పదమే లేదంటే ఆశ్చర్యపోవద్దు. స్టాండర్డ్ ఆయిల్ కంపెనీ యజమాని అయిన రాక్‌ఫెల్లర్(అమెరికా) ఆదాయం 1916లో వందకోట్ల డాలర్లు దాటి ఒక్క అమెరికాలోనే గాక ప్రపంచ తొలి బిలియనీర్‌గా చరిత్రకెక్కారు. 1994లో ప్రపంచంలో ఉన్న బిలియనీర్ల సంఖ్య ప్రపంచ బ్యాంకు నివేదిక ప్రకారం 358. ఈఏడాది మార్చినెలలో ఫోర్బ్స్ పత్రిక ప్రకటించిన జాబితా 1,125. వీరిలో అమెరికాలోనే 400మందికి పైగా ఉన్నారు. తరువాత స్థానం 89మందితో రష్యా ఆక్రమించింది. బిలియనీర్లు ఎంత త్వరగా పెరుగుతున్నారంటే 2007లో 600మందికి పైగా ఉంటే ఏడాది తిరిగే సరికి 1,125కు పెరిగారు. అంటే సంపదల కేంద్రీకరణ ఎంత వేగంగా జరుగుతోందో అర్థం చేసుకోవచ్చు. వీరి మొత్తం ఆస్తులు(బహిరంగంగా తెలిసినవి) 4లక్షల 40వేల కోట్లు.గత ఒక్క ఏడాదిలోనే 90వేల కోట్లడాలర్లు పెరిగాయి. అమెరికన్లు మొత్తం బిలియనీర్లలో 42శాతం ఉంటే వారి చేతిలోని సంపదలు 37శాతం ఉన్నాయి.కొత్తగా బిలియనీర్లు అయిన వారు 226 కాగా వారిలో 77 మంది అమెరికన్లే. వారిలో ఇప్పుడు అమెరికాను కుదిపేస్తున్న తనఖా దివాళాలో బ్యాంకులు దివాలా తీసినా జాన్‌పాల్సన్, ఫిలిప్‌ఫాల్కం అనే వారు మాత్రం బిలియనీర్లుగా బలిశారు. ఇప్పుడు ప్రపంచంలో అత్యంత ధనవంతుడు అమెరికాకు చెందిన వారెన్ బఫెట్. ఆర్థిక మాంద్యంతో అనేక బ్యాంకులు, ఆర్థిక సంస్థలు దివాలా తీసి మదుపుదార్లు మొత్తం కోల్పోయినా, ఇళ్లరుణాలు తీసుకున్నవారు వాటిని కట్టలేక చివరకు ఇళ్లను సైతం కోల్పోయినా వారెన్ బఫెట్ లాభాలు మాత్రం ఒక్క ఏడాదిలోనే పదిబిలియన్ డాలర్లు పెరిగి బిల్‌గేట్స్‌ను తోసివేసి 62 బిలియన్ డాలర్లతో ప్రపంచ కుబేరుల ప్రథమ స్థానంలో కూర్చున్నాడు. రెండవ స్థానంలో ఉన్న మెక్సికో కార్లోస్ స్లిమ్ హెలు కేవలం రెండు సంవత్సరాల వ్యవధిలో సంపదను రెట్టింపు చేసుకొని 60 బిలియన్ డాలర్లతో రెండవ స్థానంలో ఉన్నాడు. అందువలన డబ్బు ఎక్కడికీ పోవటం లేదు. తాజా ఉదాహరణ చెప్పుకోవాలంటే అమెరికాలో పెన్షన్ సొమ్ము, ఇతర మదుపును జనం బ్యాంకులు, ఆర్థిక సంస్థలలో పెట్టారు. అవి అధిక వడ్డీల ఆశతో ఇళ్లకు రుణాలిచ్చాయి. తీసుకున్న వారు వాయిదాలు చెల్లించలేకపోయారు. దాంతో బ్యాంకులు, ఆర్థిక సంస్థలు బోర్డులు తిప్పేశాయి. మదుపుదార్లకు తామిచ్చేందుకేమీ మిగల్లేదని ప్రకటించాయి. ఇళ్లు కట్టుకున్నవారు కావాలంటే వాటిని తీసుకోవచ్చని ఖాళీ చేశారు. మరి డబ్బు ఏమైందంటే చేతులు మారి బఫెట్ వంటి కుబేరుల వద్ద పోగుపడింది. ప్రపంచ కుబేరుల జాబితాలో స్థానం పొందటం కోసం భారత కుబేరులు కూడా పోటీ పడుతున్నారు. అందుకు గత ఎన్‌డిఏ ప్రభుత్వం,ఇప్పటి యుపిఏ సర్కార్ తమ శక్తివంచన లేకుండా పాటుబడ్డాయి.



సి.ఇ.ఓ రిక్ వాగ్నర్ విలాసాల విమానం

ప్రపంచంలో పని హక్కుంది కానీ అడుక్కొనేందుకు హక్కున్నట్లు ఏ సభ్య సమాజం కూడా గుర్తించలేదు. కానీ అమెరికాలోని జనరల్ మోటార్స్, ఫోర్డ్, క్రిస్లర్ కంపెనీల సిఇఓల రూటే సపరేటు. అడుక్కొనేందుకు వచ్చిన వారు ఎలా ఉండాలంటే మమ్మల్ని చూడమన్నట్లుగా ఉంది వారి వ్యవహారం. భిక్ష వేయండిబాబూ అని కోరేందుకు వచ్చిన వారు సామాన్యంగా సాదాసీదాగా ఉండాలి. కానీ ఆ మూడు కంపెనీల సిఇఓలు వారి యాజమానుల తరపున వచ్చారు. అదీ ఎలా మూడు విలాసవంతమైన ప్రైవేటు జట్ విమానాలు వేసుకొని అంటే ఆశ్చర్యం కలుగుతోంది కదూ ! ప్రభుత్వం జనం చెల్లించిన సొమ్మునుంచి తమ కంపెనీలకు 25 బిలియన్ డాలర్లు సహాయం చేయకపోతే దివాళా తీస్తామని చెప్పేందుకు వచ్చిన వారు, దివాలాతీసినా రాయల్‌గా ఉండాలన్నట్లు వ్యవహరించారు. జనరల్ మోటార్స్ సిఇఓ రిక్ వాగ్నర్ వచ్చిన విమానం ఖరీదు 3.6కోట్ల అరవై లక్షల డాలర్లు. మన రూపాయల్లో రెండువందల కోట్లు. అంతఖరీదైన విమానాల్లో రావటమే కాదు. అందుకు గాను వారు కొన్ని లక్షల డాలర్లు అలవెన్సులుగా కూడా పొందారు. గత వంద సంవత్సరాలుగా తమ కంపెనీలు ముఖ్య భూమిక పోషించాయని, ఇక ముందు తామొక్కరే ఆ పాత్రను పోషించలేమని సిఇఓలు చెప్పారు. గుర్రం గుడ్డిదైనా దాణాకు ఎలాంటి లోటు లేదన్న సామెత తెలిసిందే కదా. జనరల్ మోటార్స్ దివాళా తీసే దారిలో ఉంది. కానీ దాని అధికారులను తిప్పటానికి మాత్రం విలాసవంతమైన స్వంత జెట్ విమానాలను నిర్వహిస్తోంది. అడుక్కోవటానికి వచ్చిన వాళ్ల తీరు అభ్యంతరకరమని ప్రభుత్వ దుర్వినియోగాన్ని వ్యతిరేకించే పౌరసంస్థ అధ్యక్షుడు టామ్ స్కాజ్ పేర్కొన్నారు. డెట్రాయిట్ నుంచి వాషింగ్టన్‌కు మొదటి తరగతిలో విమాన ప్రయాణానికి అయ్యే ఖర్చు 837 డాలర్లు, అదే సాధారణ తరగతి అయితే 288 డాలర్లు. కానీ జనరల్ మోటార్స్ అధికారి వచ్చి వెళ్లినందుకు అయిన ఖర్చు 20వేల డాలర్లు. దివాళా తీసే వారు ఇలా దుబారా చేయటం ఏమిటన్న ప్రశ్నకు జనరల్ మోటార్స్ సిఇఓ విలేకర్లపై చిరచిర లాడాడు తప్ప సమాధానం చెప్పలేదు. ఫోర్డ్ కంపెనీ సిఇఓ ములాలేకు ఏడాదికి 2.8 కోట్ల డాలర్ల వేతనంతో పాటు ఆఫీసు, ఇంటికి, అమ్మగార్ని షాపింగ్‌కు, వారాంతంలో కుటుంబాన్ని వినోద విహారాలకు తీసుకు వెళ్లటానికి అందుబాటులో ఒక విలాసవంతమైన జట్ విమానాన్ని కంపెనీ గతేడాది ఇచ్చింది. ఈ పెద్దమనిషి అమెరికా పార్లమెంట్ సభ్యుల ముందు తమ కంపెనీ తీసుకున్న పొదుపు చర్యలంటూ

మూడు సంవత్సరాల్లో 51వేల మంది కార్మికులను తొలగించిందీ, 17 యూనిట్లను ఎలా మూసివేసిందీ వివరించాడు గాని దివాళా కంపెనీ ఎనిమిది ప్రైవేటు జట్ విమానాలను అధికారులకోసం వినియోగించటం మాత్రం ఆ పెద్దమనిషి దృష్టికి రాలేదు. ఆ విమానాలను అమ్మివేయవచ్చు కదా అన్న ప్రశ్నకు అందుకు ఇది సమయం కాదని సమాధానమిచ్చాడు. మీరు కూడా కొన్ని సౌకర్యాలను త్యాగం చేసి కార్మికులతో పాటు కంపెనీని ఆదుకొనే బాధ్యత లేదా అన్న ప్రశ్నకు తమ సిఇఓలు జట్ విమానాల్లో ప్రయాణించాలన్నది కార్పొరేట్ కంపెనీ నిర్ణయమని జనరల్‌మోటార్స్, ఫోర్డ్ కంపెనీల అధికారులు సమర్థించుకున్నారు. ఇలాంటి దుర్వినియోగం ఒక్క ఈ కంపెనీలదే కాదు, ఇప్పటికే దివాళా తీసి ప్రభుత్వసాయం పొందిన ఏఐజి వంటి సంస్థలు కూడా తమ అధికారులకోసం జట్ విమానాలు నడుపుతున్నాయి. నిజానికి జనరల్ మోటార్స్ వంటి కంపెనీలకు ప్రభుత్వాలు ప్రజల సొమ్మునుంచి ఒక్క డాలరు కూడా సహాయం చేయనవసరం లేదు. ఎందుకంటే తమ లాభాలకోసం అది ప్రజల ప్రయోజనాలనే ఫణంగా పెట్టింది. అమెరికాలో అడుక్కొనే వాడు కూడా కారులో వచ్చి అడుక్కుంటాడట అనే విధంగా ఆ కంపెనీ ప్రజారవాణా వ్యవస్థను అభివృద్ధి కానివ్వకుండా తన కార్లను అమ్ముకొనేందుకు ప్రభుత్వాలపై వత్తిడి తెచ్చింది.

మొదటి ప్రపంచ యుద్ధం తరువాత 1920 ప్రాంతంలో నాటి జనరల్ మోటార్స్ అధ్యక్షుడు ఆల్‌ఫ్రెడ్ పి స్లోన్ ఒక ప్రాజక్టుకు రూపకల్పన చేశాడు. గ్యాస్‌తో నడిచే కార్లు, ట్రక్కులు, బస్సుల స్థానంలో విద్యుత్‌తో నడిచే ప్రజారవాణా వ్యవస్థకు అవసరమైన వాహనాలను తయారు చేయాలన్నది దాని లక్ష్యం. అప్పటికి అమెరికాలో ప్రతి పది కుటుంబాలకు ఒకదానికే ఒక మోటారు వాహనం ఉంది. నలభైనాలుగు వేల మైళ్ల పొడవున్న రైలుమార్గాలపై 1200 కంపెనీలు రైళ్లను నడుపుతున్నాయి. ప్రతి రెండున్నరవేల జనాభా ఉన్న ప్రాంతాలన్నింటికీ విద్యుత్ రైళ్లు నడపాలన్నది నాటి కల. అయితే అనుకోకుండా 1921లో జనరల్ మోటార్స్‌కు ఆరున్నరకోట్ల డాలర్ల నష్టం వచ్చింది. దాంతో దాన్నుంచి ఎలా బయటపడాలా అని ఆలోచించి ప్రజా రవాణా వ్యవస్థను దెబ్బతీసి తన కార్ల అమ్మకాలను పెంచుకోవాలనుకుందాకంపెనీ. స్టాండర్డ్ ఆయిల్(ఇప్పుడు ఎక్సాన్), ఫిలిప్స్ పెట్రోలియం, గ్లాస్, రబ్బరు కంపెనీల యజమానులు, కొందరు ఫైనాన్షియర్లను సమావేశపరిచి అందరం బాగుపడాలంటే ఒకరికొకరు సహకరించుకొని కార్ల సంఖ్యను పెంచాలని సోలోన్ ఉద్బోధించాడు. ఆ విధంగా అమెరికాలో కార్ల సంఖ్యను తామర తంపరగా పెంచారు. రెండవ ప్రపంచ యుద్ధం తరువాత అంతకు ముందు తలెత్తిన మాంద్యం నుంచి అమెరికా కోలుకోవాలంటే రోడ్లు, వంతెనలు నిర్మించాలన్న సూచన మేరకు నాటి అధ్యక్షుడు ఐసెన్ హొవర్ 40వేల మైళ్ల రోడ్లను నిర్మింపచేశాడు. ఆ విధంగా అమెరికా అంటే పెట్రోలు తాగే దేశంగా మార్చివేశారు. ఇప్పుడు అదే జనరల్ మోటార్స్ కంపెనీ తక్కువ ఇంధనంతో ఎక్కువ దూరం ప్రయాణించే వాహనాలను తయారు చేయాలంటే తమను ఆదుకోవాలని లేకుంటే దివాళా పిటీషన్ వేస్తామని బెదిరిస్తోంది. అమెరికా సమాజానికి చేసిన హానికి క్షమాపణ చెప్పి తన వద్ద ఉన్న సాధన సంపత్తిని ప్రజారవాణా వ్యవస్థ అభివృద్ధి చేసేందుకు జనరల్ మోటార్స్ ముందుకు రావాలని ఒక నిపుణుడు సూచించారు.

అమెరికాలో మొదలైన మాంద్యం, ద్రవ్య సంక్షోభం ప్రపంచం మొత్తానికి విస్తరిస్తున్నప్పటికీ కుంభకోణానికి దారితీసింది. అమెరికాలోని అన్ని కార్పొరేట్ కంపెనీల లాభాల కంటే ద్రవ్యరంగంలోని కంపెనీల లాభాలు 2005-07 మధ్య 35శాతం ఎక్కువగా ఉన్నాయని బ్యూరో ఆఫ్ ఎకనమిక్ ఎనాలసిస్ వెల్లడించింది. ద్రవ్యరంగంలో ఉన్నవారికి డబ్బు, లాభాలు తప్ప సమాజం పట్టదు. వీరి లావాదేవీలన్నీ జనం సొమ్ముతో చేసినవే. లాభాలకోసం, మధ్యవర్తుల కమీషన్లకోసం జరిగిన అక్రమాల కారణంగా ఉన్నఉద్యోగాలు, కూడబెట్టుకున్న సొమ్మూ నష్టపోయింది కార్మికులు, ఉద్యోగులు, ఇళ్ల యజమానులు తప్ప ఈరంగంలోని వారు కాదు.

జనం సొమ్మును ఆబగా తిని బ్రేవ్‌మని తేన్చటానికి అలవాటు పడిన కార్పొరేట్ కంపెనీలు, వాటి ఉన్నతాధికారులు మాజీ రాజులు, జమిందార్లను తలదన్నుతున్నారు. మాంద్యం, సంక్షోభం జనానికి తప్ప ఈ కంపెనీలకు కాదని తాజా సమాచారం కూడా వెల్లడిస్తోంది. అందువలన ఇది సార్వత్రికమైనది కాదు. ప్రపంచవ్యాపితంగా లక్షకోట్ల డాలర్ల ఆస్తులున్న అమెరికన్ ఇంటర్నేషనల్ గ్రూపు(ఏఐజి) దివాళా తీయటంతో ఫెడరల్ రిజర్వు సెప్టెంబరులో 85బిలియన్ డాలర్లు, అక్టోబరులో మరో 38 బిలియన్ డాలర్లను అందచేసింది. అంత ఆస్థిఉన్న ఈ కంపెనీకి ప్రభుత్వ నిధులు అందచేయటం అవసరమా? లేనే లేదు. కావాలంటే కొంత ఆస్థిని విక్రయించుకోవచ్చు. కానీ ప్రభుత్వవాదన ఏమంటే ఈ కంపెనీని ఆదుకోకపోతే మొత్తం ప్రపంచ ద్రవ్యవ్యవస్థే కుప్పకూలుతుందట. ఈ కంపెనీ చేసే వ్యాపారం బీమా. అంతవరకైతే ఇబ్బంది లేదు. లాభాలు దండిగా వస్తాయనే పేరుతో తనఖా రుణాలకు బీమా హామీ ఉండటంతో చివరకు అసలుకే మోసం వచ్చింది. ఇలాంటిదేదో జరగనుందని గతేడాదే లండన్ ఆఫీసు లావాదేవీల గురించి పత్రికలు వెల్లడించాయి. అమెరికాలో ఇళ్ల రుణాల బుడగ పేలక ముందు లండన్ బ్రాంచి లాభాలు 2005లో 83శాతం ఉన్నాయి. రెండేళ్ల తరువాత తిరిగిరాని రుణాల మొత్తం 500 బిలియన్ డాలర్లుగా తేలింది. తాను బీమా చేసిన సెక్యూరిటీలకు డబ్బు చెల్లించాల్సి వచ్చేసరికి సెప్టెంబరు నెలాఖరుకు దానికి 20 నుంచి 80బిలియన్ డాలర్లు అవసరమైంది. వాటిని చెల్లించటంలో చేతులెత్తేసింది. అంతవరకు ఏఐజి కంపెనీ అంటే అంత గొప్పది ఇంత గొప్పదీ అని కీర్తించిన ప్రైవేటు పెట్టుబడిదారులెవరూ దానిని ఆదుకొనేందుకు ముందుకు రాలేదు. ప్రభుత్వమే అవసరమైన పెట్టుబడిని సమకూర్చటం లేదా దివాళాతీయటమా అన్న ప్రశ్న ముందుకు వచ్చినపుడు ప్రైవేటు కంపెనీలను ఆదుకోవాల్సిన అవసరం లేదని ప్రపంచానికి ధర్మపన్నాలు వల్లించిన బుష్ మహాశయుడు అత్తసొమ్ము అల్లుడు దానం చేసినట్లు జనం సొమ్మును ఏఐజికి ధారపోశాడు. ఇది జరిగిన వారం రోజులకు ఏఐజి కంపెనీ ఉన్నతాధికారులు, బీమా ఏజంట్లు కంపెనీ సొమ్ముతో కాలిఫోర్నియాలోని సెంట్ రెజిస్ రిసార్టులో ఒక

కంపెనీలకు లాభాలు కష్టజీవులకు సంక్షోభాలు

వారెన్ బఫెట్ ప్రపంచ కుబేరుల్లో ప్రథమ స్థానం ఆక్రమించాడని తెలిసిందే. ఇటీవల స్వల్పకాలంలో ఇలాంటి అమెరికాలో బిలియనీర్లుగా మారుతున్నారు. అందుకు ఒక చిన్న ఉదాహరణ చూడండి. పోటీ ఎక్కువైతే ధరలు తగ్గుతాయని చెప్పటం మన చెవుల్లో పూలు పెట్టటమే. కానస్టెలేషన్ అనే గ్రూపు కంపెనీ ఉంది. దానికి బాల్టిమోర్ గాస్, ఎలక్ట్రిక్(బిజిఇ) అనే అనుబంధ కంపెనీ ఒకటి. అది మేరీలాండ్ అనే రాష్ట్రంలో విద్యుత్‌మార్కెట్‌లో ప్రవేశించింది. వినియోగదారుల నుంచి 1993లో 97.5 కోట్ల డాలర్లు వసూలు చేసుకొనేందుకు హక్కును పొందింది.

బహుళజాతి గుత్త సంస్థలు ఎలా వ్యవహరిస్తున్నాయో చూడండి! వడ్డించేవాడు మనవాడైతే కడబంతిలో ఉన్నా ఫరవాలేదు. తాజాగా దివాళా తీసిన సిటీబ్యాంకు, ట్రావెలర్స్ గ్రూప్ కంపెనీలు 1998లో చట్టవిరుద్ధంగా విలీనమయ్యాయి. దాన్ని చట్టబద్ధం చేసేందుకు అమెరికా ప్రభుత్వం 1999లో ఒక చట్టాన్ని చేసి అది రెండు సంవత్సరాల ముందునుంచే అమలులో ఉన్నట్లు పరిగణించాలని పేర్కొన్నది అంటే సిటీగ్రూపు అక్రమచర్యను సక్రమంగా చేయటమే. దానికి బహుమానంగా ఆర్థికశాఖ మంత్రి తరువాత సిటీ గ్రూపులో ఉన్నతాధికారిగా పదవిని పొందాడు. నిబంధనలను సక్రమంగా అమలు జరపని ఆర్థిక సంస్థలపై చర్య తీసుకోని కారణంగా 55లక్షల కోట్ల డాలర్ల లావాదేవీలను ఇంతవరకు అమెరికాలో క్రమబద్ధీకరించలేదు. అదే ఇంటి రుణాల

రాత్రికి వెయ్యిడాలర్లను వసూలు చేసే రూముల్లో దిగి కంపెనీని ప్రభుత్వం ఆదుకున్నందుకు పార్టీ చేసుకున్నారు. ఇదెక్కడి విడ్డూరమని పార్లమెంట్ సభ్యులు అడిగితే కంపెనీ దివాళా తీస్తే మాత్రం ఏజంట్లు సరిగా పని చేయాలంటే వారికి ఆ మాత్రం ఖర్చు చేయకపోతే ఎలా అని ఎదురు ప్రశ్నించింది. మతి ఉండే మాట్లాడుతున్నారా అని గట్టిగా నిలదీసే సరికి ఆ విందు జరపాలని దివాళాకు ముందు నిర్ణయించామని, మా అధికారులు ఇంకా నూతన పరిస్థితులకు, ప్రమాణాలకు అలవాటు పడలేదంటూ జరిగిందానికి క్షమించాలని ప్రభుత్వానికి సిఇఓ లేఖ రాశారు.

కార్గిల్ అంటే మనకు పాకిస్థాన్‌తో జరిగిన యుద్ధం గుర్తుకు వస్తుంది. దాని కంటే ప్రమాదకరమైనది అమెరికాకు చెందిన కార్గిల్ కంపెనీ. ఇది హైడ్రా వంటిది. దేన్ని స్వాహా చేయాలంటే దానికి అనుగుణంగా తన వ్యవస్థను మార్చుకుంటుంది. ప్రపంచమంతా ఆహార సంక్షోభం గురించి ఆందోళన చెందుతోంది. మూడు దశాబ్దాల క్రితం వర్ధమానదేశాలు తమకు సరిపడా ఆహారాన్ని ఉత్పత్తి చేసుకొనేవిగా ఉండేవి. ఇప్పుడు 70శాతం దేశాలు ఆహారాన్ని దిగుమతి చేసుకొంటే తప్ప రోజు గడవటం లేదు. సంస్కరణల పేరుతో ప్రభుత్వాలు సామాజిక బాధ్యతలనుంచి వైదొలగటంతో పండించే రైతాంగానికి, వినియోగదారులకు కూడా రక్షణ లేకుండా పోయింది. ప్రపంచంలో ధరలు ఎక్కువగా ఉంటే ఎగుమతులకు అనుమతించటం, స్వదేశంలో పంటల ధరలు ఎక్కువగా ఉంటే దిగుమతులకు అనుమతించటంతో అటు వినియోగదారులు, ఇటు రైతాంగం ఇద్దరూ నష్టపోతున్నారు. ఫ్రీ మార్కెట్ పేరుతో ప్రపంచబ్యాంకు, అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థలు ఇలాంటి పరిణామాలను మరింతవేగం చేశాయి. ఆచరణలో ఈ విధానాలు కార్గిల్, మిడ్‌లాండ్ వంటి కంపెనీలకు మాత్రమే ఉపయోగపడ్డాయి. అవి విత్తనాల మొదలు ఎరువుల తయారీ, ధాన్యం కొనుగోలు మొదలు బియ్యం విక్రయం వరకు అవి చేయని కార్యకలాపాలు లేవు. ప్రపంచ దేశాలలో ఇప్పుడున్న ఆహార, వ్యవసాయ సంబంధమైన ప్రభుత్వ బోర్డులు, మార్కెట్ వ్యవస్థలను రద్దు చేయాలని ఇలాంటి కంపెనీల నిపుణులు సలహా ఇస్తున్నారు. దానిలో భాగంగానే మన రాష్ట్రంలో మార్కెట్ యార్డుల రద్దుకు రాజశేఖరరెడ్డి సర్కార్ రంగం సిద్ధం చేసింది. వర్ధమాన దేశాలలో ఇలాంటి చర్యలు చేపట్టటం అంటే కార్గిల్ వంటి కంపెనీలకు మార్కెట్‌లను అప్పగించటమే. ఈఏడాది తొలి మూడు మాసాల్లో ఆసియాలో బియ్యం ధరలు రెట్టింపు అయ్యాయి. మన రాష్ట్రంలో రికార్డు స్థాయిలో ధాన్యం పండించానని చెప్పుకొనే రాజశేఖరరెడ్డి బియ్యం ధరలు ఎందుకు పెరిగాయంటే సమాధానం ఉండదు. ధనిక దేశాలలో ధరల ప్రభావం పెద్దగా లేదు.

ప్రపంచమంతా ఆకలి అంటుంటే ఆహార వ్యాపారం చేసే కార్గిల్ కంపెనీ లాభాలు మాత్రం సెప్టెంబరుతో ముగిసిన మూడు మాసాల్లో

చివరగా జిఇ కంపెనీ గురించి చూద్దాం. ఈ కంపెనీ బ్రెజిల్‌లో పన్నులు(వ్యాట్) ఎగవేసినట్లు ఇటీవలే బయటపడింది. ఇదంతా కంపెనీ మాజీ అధికారి కోయెక్ అనే మహిళ నిర్వాకం అంటూ అసలు విషయం బయట పెట్టింది. ముఖ్యమైన కంపెనీ సమాచారాన్ని తనవద్ద దాచుకోకూడదన్న నిబంధనను ఆమె ఉల్లంఘించారని ఒక కేసు పెట్టారు. దీన్నిబట్టి ముఖ్యమైన సమాచారం అంటే పన్నులు ఎగవేయటం వంటి అక్రమాలు అని అర్థం చేసుకోవాలి.

వందకోట్ల డాలర్లు పెరిగాయి. గతేడాది కంటే 18శాతం ఎక్కువ. దీనికి సంక్షోభ ప్రభావం ఎందుకు తగల్లేదు. వినియోగదారులకే ఎందుకు కొనుగోలు సంక్షోభం వచ్చింది. కార్గిల్‌కు గత రెండు సంవత్సరాలుగా ఇబ్బడి ముబ్బడిగా లాభాలు పెరుగుతున్నాయి. ఆమేరకు రైతులు, వినియోగదారులు తమ జేబుల్లో సొమ్ము పోగొట్టుకుంటున్నారు. గత రెండు సంవత్సరాల్లో తమ కంపెనీ 1550 కోట్ల డాలర్లను కొత్తగా పెట్టుబడులు పెట్టిందని, ఆమేరకు లాభాలు రాకపోతే కంపెనీ ఎలా నడుస్తుందని దాని అధికారులు ప్రశ్నిస్తున్నారు.

వారెన్ బఫెట్ ప్రపంచ కుబేరుల్లో ప్రథమ స్థానం ఆక్రమించాడని తెలిసిందే. ఇటీవల స్వల్పకాలంలో ఇలాంటి అమెరికాలో బిలియనీర్లుగా మారుతున్నారు. అందుకు ఒక చిన్న ఉదాహరణ చూడండి. పోటీ ఎక్కువైతే ధరలు తగ్గుతాయని చెప్పటం మన చెవుల్లో పూలు పెట్టటమే. కానస్టెలేషన్ అనే గ్రూపు కంపెనీ ఉంది. దానికి బాల్టిమోర్ గాస్, ఎలక్ట్రిక్(బిజిఇ) అనే అనుబంధ కంపెనీ ఒకటి. అది మేరీలాండ్ అనే రాష్ట్రంలో విద్యుత్‌మార్కెట్‌లో ప్రవేశించింది. వినియోగదారుల నుంచి 1993లో 97.5 కోట్ల డాలర్లు వసూలు చేసుకొనేందుకు హక్కును పొందింది. నిర్ణీత కాలం ధరలు పెంచరాదన్నది ఒక నిబంధన. అది వినియోగదారులకు బాగానే ఉంది. మరొక నిబంధన ప్రకారం నిర్ణీత కాలం తరువాత ధరలు ఎంత పెంచుకోవాలనేది కంపెనీ ఇష్టం తప్ప ప్రభుత్వానికి అధికారం లేదు. ఆ నిబంధన మేరకు 2006 ఆ కంపెనీ ఏకంగా 72శాతం విద్యుత్ ఛార్జీలను పెంచింది. దాంతో ఆ రాష్ట్ర ప్రభుత్వం ఒక బిల్లును ఆమోదించింది. దాని ప్రకారం పది సంవత్సరాల కాలంలో వినియోగదారులకు 38.6 కోట్ల డాలర్లు చెల్లించాలని ఆదేశించింది. తమకు వస్తున్న లాభాలతో పోల్చితే అదొక లెక్క కాదని బిజిఇ పేర్కొన్నది. రెండు సంవత్సరాల తరువాత ప్రభుత్వంపై కంపెనీ ఒక దావా వేసింది. వినియోగదారులకు విధిగా చెల్లించాలనే పేరుతో తమ ఆస్తులను ప్రభుత్వం తీసుకోవటం రాజ్యాంగ విరుద్ధమని పేర్కొన్నది. దాంతో ప్రభుత్వం దిగివచ్చి బిజిఇకి అనేక రాయితీలు ఇచ్చింది. ఆ కంపెనీలో బయటివారు పెట్టుబడులు పెట్టటానికి, ప్రభుత్వరాయితీలు పొందటానికి వరప్రసాదంగా మారాయి. సెప్టెంబరునెలలో స్టాక్ మార్కెట్‌లో బిజిఇ వాటాల ధరలు కూడా తగ్గిపోయాయి. దాంతో వారెన్ బఫెట్ రంగంలోకి దిగి కంపెనీ మార్కెట్ విలువలో నాలుగో వంతుకంటే తక్కువ ధరకే ఆ కంపెనీని కొనుగోలు చేశాడు. లాభం లేనిదే వ్యాపారి వరదలో పోడన్న సామెత ఎన్ని అనుభవాల తరువాత ఉనికిలోకి వచ్చిందో కదా ! వారెన్ బఫెట్‌కు దక్కే రాయితీ ఏమిటో తెలుసా? అమెరికా నూతన అణువిద్యుత్ విధానం ప్రకారం అణువిద్యుత్ కేంద్రాల నిర్మాణానికి అయ్యే పెట్టుబడికి ప్రభుత్వమే హామీదారుగా ఉంటుంది. అంటే లాభాలు వస్తే బఫెట్‌కు నష్టాలను చూపి ఐపి పెడితే జనం సొమ్ముతో అప్పులు తీర్చాల్సింది ప్రభుత్వం. చివరగా జిఇ కంపెనీ గురించి చూద్దాం. ఈ కంపెనీ బ్రెజిల్‌లో పన్నులు(వ్యాట్) ఎగవేసినట్లు ఇటీవలే బయటపడింది. ఇదంతా కంపెనీ మాజీ అధికారి కోయెక్ అనే మహిళ నిర్వాకం అంటూ అసలు విషయం బయట పెట్టింది. ముఖ్యమైన కంపెనీ సమాచారాన్ని తనవద్ద దాచుకోకూడదన్న నిబంధనను ఆమె ఉల్లంఘించారని ఒక కేసు పెట్టారు. దీన్నిబట్టి ముఖ్యమైన సమాచారం అంటే పన్నులు ఎగవేయటం వంటి అక్రమాలు అని అర్థం చేసుకోవాలి. తాను కంపెనీ అక్రమాలను ప్రశ్నించినందుకే తొలగించారని ఆమె తన సమాధానంలో పేర్కొన్నారు. జిఇ వంటి కంపెనీలు బ్రెజిల్‌లో నజరానాల క్లబ్బును ఏర్పాటు చేశాయని, అవి జర్నలిస్టులకు డబ్బులిచ్చి ఎలాంటి తప్పుడు కథనాలను రాయిస్తున్నాయో కూడా తాను కంపెనీ హెడ్‌క్వార్టర్‌కు తెలిపానని ఆమె వెల్లడించారు. ఇవీ బడా కంపెనీల బాగోతాలు, బండారాలు. ఇలాంటి వ్యవహారాల్లో చిన్న కంపెనీలు చేతులెత్తేయాల్సిందే.

నవరతన్ కుర్మా

కావాల్సినవి

బీన్స్ తరుగు-1కప్పు, బటానీ తరుగు-1కప్పు, క్యారెట్ తరుగు-1కప్పు
క్యాలీఫ్లవర్ తరుగు-కప్పు, ఆలూ తరుగు-1కప్పు, క్యాప్సికమ్ తరుగు-1కప్పు
అల్లం వెల్లుల్లి పేస్ట్-2 టేబుల్ స్పూన్లు, టమాటోలు-2, పచ్చిమిర్చి-10
ఉప్పు - తగినంత, కారం-సరిపడా, గరం మసాలా-1 టేబుల్ స్పూను
నూనె-4 టేబుల్ స్పూన్లు, పెరుగు-గరిటె, మీగడ - కప్పు
పంచదార-2 స్పూన్లు, కొత్తిమీర-1 చిన్న కట్ట

చేసే విధానం

ముందు క్యారెట్, క్యాలీఫ్లవర్, ఆలూ, క్యాప్సికమ్ నిలువుగా సన్నగా తరిగిపెట్టుకోవాలి. పైన చెప్పుకున్నవన్నీ ఉడకబెట్టి వార్చి వుంచుకోవాలి. తరువాత బాండీ తీసుకుని నూనె వేసి కాగనివ్వాలి. ఉల్లిపాయ, పచ్చిమిర్చి, టమోటా పేస్ట్ వేసి వేగనివ్వాలి. అల్లం వెల్లుల్లి పేస్ట్, కారం, పసుపు, ఉప్పు, గరం మసాలా వేసి నూనె విడిచేవరకు వేగనివ్వాలి. దానిలో పెరుగు, మీగడ, పంచదార వేసి బాగా వేగనివ్వాలి. తర్వాత వార్చుకున్న నీళ్లు పోసుకుని మరుగుతుంటే ఉడకబెట్టిన కూరగాయ ముక్కలన్నీ వేసి దగ్గరకొచ్చే వరకు ఉంచి స్టౌమీద నుండి దింపేయాలి. దింపేముందు కొత్తిమీర చల్లుకోవాలి. చపాతీల్లోకీ, పూరీల్లోకి బాగుంటుంది.

డబల్ కా మీటా

కావలసినవి

బ్రెడ్ - 8 పీసులు
పంచదార - 1కప్పు
పాలు - 2 కప్పులు
యాలుకల పొడి - కొంచెం
నెయ్యి - వేయించటానికి తగినంత

చేసే విధానం

బాండీలో నెయ్యి వేసి కాగనివ్వాలి. బ్రెడ్ పీసులను 4 ముక్కలుగా చేసుకుని వేపుకోవాలి. వేగిన ముక్కలను ఒక పళ్లెంలో పెట్టి దానిమీద పాలు పోసుకోవాలి. ఒక గిన్నెలో పంచదార తీసుకుని నీళ్లు పోసి లేతపాకం రానివ్వాలి. పాలు పీల్చుకున్న బ్రెడ్డు ముక్కలను అందులోవేసి కలియతిప్పాలి. నేతిలో వేయించుకున్న జీడిపప్పు, కిస్‌మిస్‌లు, యాలుకల పొడి వేసి కలతిప్పకొని దించుకోవాలి. పది నిముషాల్లో అయిపోతుంది. పిల్లలు ఇష్టంగా తింటారు.



చికెన్ 65

కావాల్సినవి

బోన్‌లెస్ చికెన్ - అరకేజి (చిన్నముక్కలు)
పెరుగు - 1కప్పు, నిమ్మకాయ - సగం చెక్క
ఫుడ్ కలర్ - అర టీ స్పూన్, కార్న్ ఫ్లోర్ - 2 టేబుల్ స్పూన్లు
మైదా - 2 టేబుల్ స్పూన్లు
నూనె - వేయించటానికి సరిపడా(300గ్రాములు)
మిరియాల పొడి -1 టీ స్పూను, ఉప్పు - తగినంత
గుడ్డు - 1, పచ్చిమిర్చి - 10
అజినమోటో - చిటికెడు

చేసే విధానం

బాండీలో నూనె వేడి చేసుకోవాలి. ఒక గిన్నెలో చికెన్ ముక్కలు, మిరియాల పొడి, ఉప్పు, అజినమోటో, మైదా, కార్న్‌ఫ్లోర్, గుడ్డు, కలిపి నూనెలో పకోడిలా వేయించి పక్కన పెట్టుకోవాలి. బాండీలో నూనెంతా తీసి 1 గరిటె నూనె ఉంచుకొని దానిలో కరివేపాకు, పచ్చిమిర్చి వేగనివ్వాలి. పెరుగు, ఫుడ్‌కలర్, ఉప్పు, నిమ్మరసం కలిపి అందులో పోయాలి. వెంటనే చికెన్ ముక్కలు వేయాలి. ముక్కలు పొడిపొడిగా అయ్యేవరకు కలియదిప్పాలి. అలాగని ముక్కలు గట్టిగా అయ్యేవరకు ఉంచకూడదు. అంతే చికెన్ 65 రెడీ.



కట్లెట్

కావలసినవి

ఆలూ - పావు కేజీ, క్యారెట్ - పావు కేజీ
క్యాప్సికమ్ - పావు కేజీ, క్యాలిఫ్లవర్ - పావు కేజీ
బఠానీ - 1కప్పు, ఉల్లిపాయలు - 2
పచ్చిమిర్చి - 5, ఉప్పు - తగినంత
జీలకర్ర - 2 టీ స్పూన్లు
నూనె - వేయించుకోవడానికి సరిపడా

చేసే విధానం

ఆలూ, క్యారెట్, క్యాప్సికమ్, క్యాలిఫ్లవర్ ముక్కలుగా చేసుకోవాలి. వాటిని, బఠానీలను కలిపి కుక్కర్‌లో ఉడకపెట్టుకొని మెత్తగా మెదుపుకోవాలి. సన్నగా తరిగిన ఉల్లి, పచ్చిమిర్చి, ఉప్పు, జీలకర్ర, 6 బ్రెడ్ ముక్కలు నీళ్లల్లో ముంచి పిండి అందులో కలుపుకోవాలి. మనకు నచ్చిన ఆకారంలో చేసుకుని, నూనె బాగా కాగిన తర్వాత అందులోవేసి బంగారు రంగు వచ్చే వరకూ వేయించుకోవాలి. టమాటా సాస్‌తో తింటే బాగుంటుంది.

-కె.అరుణ

గుడ్డు పెంకులో గడ్డి మొక్కలు

ఫ్రెండ్స్... మీరెప్పుడైనా మొక్కలను పెంచారా? అయితే ఎక్కడ పెంచారో చెప్తారా? ఎక్కడేంటి... ఇంటి ముందు నేలమీదనో లేక పోతే కుండీల్లోనో పెంచుతాం అంటారా. అలా కాకుండా మీకో కొత్త పద్ధతి చెప్పాలా. మనందరికీ ఆమ్లెట్ అంటే చాలా ఇష్టం కదా. ఆమ్లెట్ వేసుకునేప్పుడు కోడిగుడ్డును పగులకొట్టి లోపలి సొనతో ఆమ్లెట్ వేస్తాం. అయితే ఆ గుడ్డు పెంకులను అందరూ పడేస్తారు కదూ. అలా పడేయకుండా ఆ పెంకులోనే బుల్లి బుల్లి మొక్కల్ని తయారు చేయొచ్చు. అదెలాగంటారా...

ముందుగా కోడుగుడ్డును దానిని ఒక చివర కొద్దిగా పగులకొట్టి దానిలోని సొన మొత్తం తీసేయాలి. ఇప్పుడు ఖాళీ గుడ్డును తీసుకొని దానికి ఒకవైపున 1/3 వంతు భాగం పెంకును తీసేయాలి. ఇప్పుడది చూడటానికి గిన్నెలా ఉంటుంది. ఈ ఖాళీ పెంకును శుభ్రంగా కడిగి ఆరనివ్వాలి. పూర్తిగా ఆరిన తర్వాత గుడ్డు పెంకుపై పెయింట్‌తో కానీ, స్కెచ్ పెన్‌తో కానీ కళ్లు, ముక్కు, నోరు గీసుకోవచ్చు. మరి కోడి గుడ్డు పెంకు అలా ఒట్టిగా పెడితే నిలబడకుండా పడిపోతుంది కదా! అందుకని దానికి స్టాండు కూడా ఉంటే బావుంటుంది కదా. స్టాండు కోసం బాటిల్ మూత పెట్టుకోవచ్చు. అయితే ఆ మూత గుడ్డు పెంకు పెట్టుకోడానికి వీలుగా అదే సైజులో ఉంటే సరిపోతుంది. స్టాండ్‌లో పెట్టుకున్న గుడ్డు పెంకులో కొద్దిగా అంటే ఆ పెంకులో ముప్పావు వంతు మట్టిపోసి కొద్దిగా నీళ్లు పోసి మట్టిని తడపాలి. దానిలో ఏవైనా విత్తనాలు (అంటే వడ్లు, బఠానీ గింజలు.... లాంటివన్నమాట) నాటాలి. అంటే మట్టిలో పెట్టిన విత్తనాలు పైకి కనిపించకూడదు. దానిలో రోజూ కొద్దిగా నీళ్లు చల్లితే చాలు. కొద్దిరోజులకు మొక్కలు వస్తాయి. చూశారా?! ఎంత సింపుల్‌గా మొక్కలను పెంచవచ్చో. మరి ఈ రోజే మీరు కూడా మీ కిష్టమైన మొక్కలను ఇలా పెంచేస్తారు కదూ.

తేడాలేంటో...



పైనున్న రెండు బొమ్మలు చూడ్డానికి ఒకేలా ఉన్నా వాటిలో ఆరు తేడాలున్నాయి. అవేంటో కనిపెట్టండి చూద్దాం.



దారెటు!

రాజశేఖరుని సారధ్యంలో రాణిస్తున్న రాష్ట్రమహిళలు...

వచ్చే 4 ఏళ్ళలో కోటిమంది మహిళలు లక్షాధికారులు

"గోరంత సాయం అందిస్తే చాలు కొండంత ఎత్తుకు ఎదగగల శక్తి మహిళల సొంతం. అలాంటి ఆడపడుచులు ఆర్థికంగా ఎదిగేందుకు అప్పులుచేసి, వడ్డీల 'చక్ర'వ్యూహంలో చిక్కుకుని దిక్కుతోచని పరిస్థితిలో ఉన్నప్పుడు, వారికి ఆర్థిక స్వావలంబన కలిగించడం నా బాధ్యతగా ఎంచి ప్రవేశపెట్టిందే 'పావలావడ్డీ' పథకం. ఆనాడు వారికి చేయూతగానే ప్రారంభించిన ఈ పథకంతో వారు సాధించిన విజయాలను చూసి దేశం యావత్తు ఆశ్చర్యపోతుంటే మరింత ఉత్సాహంతో ఈ పథకాన్ని విస్తరిస్తూ వచ్చాం. ఈ రుణాలను సద్వినియోగం చేసుకుని రాష్ట్రంలోని ప్రతి మహిళా లక్షాధికారి కావాలన్నదే నా ఆకాంక్ష. నా లక్ష్యం. ఆడపడుచులందరి ఆశీస్సులు ఎల్లప్పుడూ మాకు తోడుగా నిలచి, మా లక్ష్యసాధనలో మమ్మల్ని ముందుకు నడిపించాలని కోరుకుంటూ..."

మీ

వై.యస్.రాజశేఖర రెడ్డి

రాష్ట్రంలోని ప్రతి మహిళను లక్షాధికారిని చేయడం ద్వారా మహిళా సాధికారతను సాధించాలన్న సంకల్పంతో ముఖ్యమంత్రి వై.యస్. రాజశేఖర రెడ్డి ప్రవేశపెట్టిన పథకం 'పావలా వడ్డీ'.

రాష్ట్రంలో మొత్తం 8,09,779 స్వయం సహాయక బృందాలలో 96,46,200 గ్రామీణ పేద మహిళలు సభ్యులుగా ఉన్నారు. మొత్తం భారతదేశంలో ఉన్న స్వయం సహాయక బృందాల సభ్యులలో ఇది 28 శాతం. ఈ మహిళలంతా వారు నిర్వహించే చిన్న చిన్న వ్యాపారాలకు అవసరమైన పెట్టుబడి కోసం బ్యాంకులు, స్థానిక వడ్డీ వ్యాపారుల వద్ద తీసుకున్న రుణాలకు 12% నుండి 60% వరకు వడ్డీ చెల్లించలేక నానా కష్టాలు పడుతున్న తరుణంలో, వారిపైబడిన ఆర్థికభారాన్ని తగ్గించి, వారిని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ఇస్తున్న వడ్డీ రాయితీయే 'పావలా వడ్డీ' పథకం.

2004 సెప్టెంబర్ 17న ముఖ్యమంత్రి డాక్టర్ వై.యస్.రాజశేఖర రెడ్డి ప్రవేశ-పెట్టిన ఈ పావలావడ్డీ పథకాన్ని బ్యాంకు లింకేజి కార్యక్రమం ద్వారా 2004 జూలై 1వ తేదీ, ఆపై రుణాలు తీసుకున్న స్వయం సహాయక బృందాలన్నింటికీ వర్తింపజేశారు. మహిళా స్వయం సహాయక బృందాలు తీసుకున్న రుణాలపై సంవత్సరానికి 3 శాతం అంటే నెలకు 'పావలా వడ్డీ' ని రుణగ్రహీతలు చెల్లిస్తే చాలు. మిగిలిన వడ్డీని ప్రభుత్వమే

బ్యాంకులకు చెల్లిస్తుంది. 'ఇందిరా క్రాంతి పథం'లో భాగంగా రాష్ట్రంలోని 22 జిల్లాల్లో 22 జిల్లా సమాఖ్యలు,1098 మండల సమాఖ్యలు, 34,852 గ్రామ సంఘాల ద్వారా ఈ పావలావడ్డీ పథకం అమలవుతోంది.

పథకం అమలు విధానం :

జిల్లా గ్రామీణాభివృద్ధిశాఖ (డి.ఆర్.డి.ఎ.), మండల సమాఖ్యల ద్వారా రెండేళ్ళకొకసారి జిల్లాలోని స్వయం సహాయక బృందాల వివరాలను సేకరిస్తుంది. ఆ వివరాల నుండి స్వయం సహాయక బృందాల బ్యాంక్ స్టేట్‌మెంట్‌లను పరిశీలించి ఆయా బృందాల పనితీరును బట్టి ఏ బృందానికి ఎంత రుణం మంజూరు చేయాలో నిర్ణయిస్తుంది. దీని ప్రకారం డి.ఆర్.డి.ఎ. కేటాయించిన నిధులను గ్రామసంఘాల ద్వారా ఆయా స్వయం సహాయక బృందాలకు చెక్కుల రూపంలో పంపిణీ చేస్తాయి మండలసమాఖ్యలు. 25 వాణిజ్య బ్యాంకులు, 16 ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు, 12 జిల్లా కేంద్ర సహకార బ్యాంకులు, 4600 శాఖల ద్వారా ఈ కార్యక్రమంలో పాల్గొని రుణాలను అందజేస్తున్నాయి.

డా॥ జి. చిన్నారెడ్డి
గ్రామీణాభివృద్ధి శాఖామాత్యులు

బ్యాంకు లింకేజి ద్వారా పావలా వడ్డీ పథకం కింద స్వయం సహాయక బృందాలు పొందిన రుణాల మొత్తం రూ॥ 11,965.78 కోట్లు (నాలుగేళ్ళలో)

క్రమ సంఖ్య	సంవత్సరం	ఋణమొత్తం (కోట్ల రూ॥లలో)	గ్రూపులు	ప్రతిగ్రూపునకు లింకేజి ద్వారా లభించిన మొత్తం
1.	2004-05	1,017.70	2,61,254	38,954/-
2.	2005-06	2,001.42	2,88,711	69,323/-
3.	2006-07	3,063.87	3,66,489	83,601/-
4.	2007-08	5,882.79	4,31,515	1,36,329/-
	మొత్తం:	11,965.78	13,47,969	

స్వయం సహాయక బృందాల రుణాలపై పావలా వడ్డీ పథకం కింద ప్రభుత్వం ఇచ్చిన వడ్డీరాయితీ

క్రమ సంఖ్య	సంవత్సరం	కేటాయింపులు (లక్షల రూ॥లలో)	నిధులవిడుదల (లక్షల రూ॥లలో)	వ్యయం (లక్షల రూ॥లలో)	లబ్ధిదారులు
1.	2004-05	1,000.00	1,000.00	1,000.00	200822
2.	2005-06	4,800.00	4,800.00	4,267.33	274342
3.	2006-07	7,500.00	5,625.00	5,002.12	290825
4.	2007-08	10,000.00	10,000.00	11,230.07	554359
	మొత్తం:	23,300.00	21,425.00	21,499.52	13,20,348

మహిళా సాధికారతలో దేశానికే స్ఫూర్తిగా నిలచిన ఆంధ్రప్రదేశ్ మహిళా స్వయం సహాయక బృందాలు :

'ఇందిరా క్రాంతి పథం'లో భాగంగా మహిళలకు ఇస్తున్న సూక్ష్మ బ్యాంకు రుణాలలో 42 శాతాన్ని మన రాష్ట్ర మహిళలే తీసుకుంటున్నారు. ఆ రుణాల సాయంతో వ్యాపారాలు నిర్వహిస్తూ వారు సాధించిన విజయాలు యావత్ దేశానికి స్ఫూర్తిగా నిలిచాయి. ఈరోజు రాష్ట్రంలోని స్వయం సహాయక బృందాల వద్ద ఉన్న పొదుపు మొత్తం రూ.1755 కోట్లు, 'సరస్' పేరిట ఢిల్లీ, జైపూర్, అహ్మదాబాద్, హైదరాబాద్, ముంబాయి, భువనేశ్వర్, లక్నో, బెంగళూర్, గౌహతి, భూపాల్, పాట్నా వంటి నగరాలలో నిర్వహిస్తున్న 'గ్రామీణ ఉత్పత్తుల మేళా'లలో పాల్గొన్న 982 బృందాలు, 9.16 కోట్ల రూపాయల విలువ గల ఉత్పత్తుల అమ్మకాలను జరిపారు.

ఇంటింటా వెలుగు - ఇందిరా క్రాంతి పథం

నీడ ఏదో...

పూల కుండీ బాగుంది కదూ. అక్కడున్న మూడు నీడలలో ఏది ఆ పూలకుండీ నీడో గుర్తుపట్టండి చూద్దాం.



ఫెయిలైతే...

కొడుకు: నాన్నా నాన్నా! నేను పదోతరగతి పాసయితే ఏం కొనిస్తావు?

తండ్రి: సైకిల్ కొనిస్తాలేరా.

కొడుకు : మరి ఫెలయితే?

తండ్రి : రిక్షా కొనిస్తాను.

కొడుకు: అదెందుకు నాన్నా!

తండ్రి: దానిమీదే బతకొచ్చురా.

వి. హర్ష 8వ తరగతి, పొందూరు, ప్రకాశం జిల్లా.

జోక్స్... జోక్స్

ఆటా...!

తల్లి సింహం: బుజ్జులూ! ఏం చేస్తున్నావ్?

బుజ్జి సింహం: నేను ఓ వేటగాణ్ణి చెట్టు చుట్టూ తిప్పతున్నా.

తల్లి సింహం: నీకెన్నిసార్లు చెప్పాను తినేదాంతో ఆడుకోవద్దని.

కె. వీరేంద్ర, 2వ తరగతి, ఒమ్మెవరం, ప్రకాశం.

మీరూ జోక్స్ పంపండి, ప్రచురిస్తాం. మా చిరునామా: బాల నేస్తాలు, ప్రజాశక్తి, అశోక్ నగర్, స్ట్రీట్ నెం.1, హైదరాబాద్.

మీకు తెలుసా!

- గద్ద పంజా విసిరిందంటే దాని శక్తి ఎంతుంటుందో తెలుసా? 2 తుపాకీ గుళ్లకి ఎంత శక్తి ఉంటుందో అంత శక్తి ఉంటుంది.
- గద్ద అరమైలు దూరంలో ఉన్న వాటిని కూడా స్పష్టంగా చూడగలుగుతుంది.
- అది గంటకు 100 మైళ్ల వేగంతో ఎగరగలుగుతుంది.
- అది దాదాపు 8 పౌండ్ల బరువుని పట్టుకుని కూడా ఎగరగలుగుతుంది.
- ఒక గద్దకు 7000 ఈకలు ఉంటాయి.
- విమానం రెక్కల కన్నా కూడా వీటి రెక్కలు చాలా బలంగా ఉంటాయి.
- గద్ద శక్తి ఎంతుంటుందంటే ఒక మాదిరి సైజు జింకను చంపి దానితో సహా ఎగరగలదు.

- తెల్లగా, బొద్దుగా, ముద్దుగా ఉండే కుందేలు బరువెంతుంటుందో తెలుసా? కేవలం కేజీన్నర లోపే(1.4కేజీ).
- పొడవు : 16 అంగుళాల పైనే(41సెం.మీ).
- తోక పొడవు : 1.6- 2.75 అంగుళాలు(40 -70మి.మీ).
- కుందేలు ఒక్క అంటార్కిటికాలో తప్ప మిగిలిన అన్ని ప్రదేశాల్లో నివసించగలుగుతుంది. అంటే అడవుల్లో, గడ్డి నేలల్లో, బురద నేలల్లో, ఎడారుల్లో ఇలా ఎక్కడైనా సరే.
- కుందేలు గర్భావధి 31 రోజులు మాత్రమే.
- కుందేలుకు దాని జీవితాంతం పళ్లు పెరుగుతూనే ఉంటాయట.

కవిత్వమ్

ఊహల వారధి

-పొత్తూరి సుబ్బారావు

హృదయాంతరాలలో కట్టుకునే
ఊహా సౌధాలను
జనాంతరాలలోకి చొప్పిస్తామంటే
పడమర దిశగా పయనించాం
ఐటీతోనే అందలమెక్కుదామని
అందరినీ ఆహ్వానించాం
బాతు బంగారు గుడ్లు పెడుతుందంటే
కళ్లప్పగించి చూశాం
ఎకరాలకెకరాలు ధారాదత్తం చేశాం
ఉద్యోగాల మేలాకు మేళం వాయించాం
రాత్రికి రాత్రే వాళ్లనింటికి పంపిస్తుంటే
కళ్లు తేలేస్తున్నాము.

సరళీకరణమే సర్వరోగ నివారణమని
'గాట్' గాయాలను దేహమంతా పెట్టుకున్నాము
సంపదలెన్నో తెస్తామంటే
వాళ్లకి దాసోహమన్నాము

రిలయన్స్‌లో రియాలిటీ ఉన్నదని
సర్వం అప్పగించాం
మన గ్యాసు నిక్షేపాలు పట్టుకెళు
తుంటే
కాళ్లావేళ్లా పడి
వేడుకుంటున్నాము

ఏమీ దొరకని ఎడారిలో సైతం
అప్పులు పుట్టిస్తామంటే
ఆనందంతో గెంతులు వేశాం
వడ్డీలమీద వడ్డీలతో
అనాథలను చేస్తుంటే
అదేమిటని అడగలేక
పోతున్నాము

వాళ్లకు తల వంచి నిర్మించుకున్న
ఊహాసౌధాలన్నీ
శ్వేత సౌధపు ఆర్థిక మాంద్యానికి
ఊగిసలాడుతుంటే
ఎటుపోవాలో తెలియక తికమక పడుతున్నాము.
గ్లోబలైజేషన్‌లో కొట్టుకుపోతున్న
విలువలన్నింటినీ అడ్డుకొనేందుకు
ఇక ఊహాల వారధి కట్టుకోవలసిందేనేమో

లెన్స్

-పైడిముక్కల ఆనంద్ కుమార్



కరిగి పోయిన కాలం
కనుల ముందే నిలబడింది
కఠిన సత్యాలన్నీ
కవాటంలో బందీలు-
వెలుగు నీడల జీవితం
వెనక్కి తిరిగి వచ్చింది
ఏమారిన క్షణాలు ఎంచక్కా
ఎదలో కదులాడాయి.

సర్వస్వం ఒడ్డినా
తిరిగి రాని బాల్యం-
కాళ్లు గట్టిగా కట్టేసిన
మూడు ముళ్ల చెర-
కమ్మని కలలు ఆవిరై
చెమ్మగిల్లిన కనుపాపలు-
ముడులలో చిక్కి
ముడుతలలో ఒదిగిన
ఒడిదుడుకుల బ్రతుకు-
రాలిన ఆకుల్ని తిరిగి
రారమ్మని పిలుపులు,
చితికిన బతుకుల్ని
చిక్కబట్టిన క్షణాలు-

రంగుల ప్రపంచంలో
ఎగిరే మనుషులు-
కదలని గురుతులు
కదిలిపోయే దినాలు
నిదురించే స్మృతులు
మాయని మచ్చలు
సాగనీ, కొనసాగనీ,
ఇది ఒక లోకం
ఇదిగిదిగో జీవితం!

నవ్వుల్ - పువ్వుల్

మర్చిపోలేను



భార్య: ఏవండీ మీకు గుర్తుందా! సరిగ్గా ఇవాళ్టికి పాతికేళ్ల కిందట మీరు నాకు ఐలవ్‌యు చెప్పి...పెళ్లి చేసుకుందామా! అన్నారు. అసలు అప్పుడు నాకు గంటసేపటి వరకు నోటెంట మాటే రాలేదు. గుర్తుందా!

భర్త: ఆ... ఎలా మర్చిపోతాను. ఈ పాతికేళ్లలో నీ నోరు మూత పడింది అప్పుడేగా!



అట్టమీది కథ

కడలి చోరుల కల్లోలం

ఆది మానవుల కాలం నుండీ దౌర్జన్యంగా ఇతరులను దోచుకోవడం కొనసాగుతోంది. ఇలా దౌర్జన్యం చేయడం ద్వారా 'సులభంగా' అధిక లాభం పొందవచ్చనేది మానవజాతి కంటే ముందే జంతువులలో వుంది. బహుశా అదే లక్షణం - మిగతా ఎన్నో జంతు లక్షణాల్లాగే - మనలో బలపడుతోందేమో! ఈ దౌర్జన్యం యుద్ధరూపంలోనో, దోపిడీ రూపంలోనో... ఎలాగైనా సరే, ఇరవయ్యొకటవ శతాబ్దంలోనూ మనకు సుపరిచితమే. అమెరికా వంటి 'బలవంతమైన' రాజ్యం ఎన్నో దౌర్జన్యాలతో ప్రపంచాన్ని హింశిస్తోంది. మరో రకం దౌర్జన్యం చాలా చిన్న, పేద దేశమైన సోమాలియాలో ప్రస్తుతం కనిపిస్తోంది. అదేంటో, ఎవరో తెలిపేదే ఈ వారం అట్టమీది కథ.

డా॥ కాకర్లమూడి విజయ్

ఎప్పుడో మధ్యయుగాల్లో ప్రాచుర్యం, ప్రాముఖ్యం పొందినట్టు చదువుకున్న సముద్ర దొంగలు(పైరేట్లు) మళ్లీ సోమాలియాలో సాక్షాత్కరించారు. తలపై ప్రత్యేకమైన టోపీ, ఒక కంటిపై నల్లని బట్ట, గడ్డము, వీలైతే ఒక కుంటికాలు- ఇదీ సముద్రపు దొంగలనగానే మన మదిలో మెదిలే రూపం. కానీ ఈనాటి పైరేట్లు అలా లేరు. సోమాలియానే చూద్దాం - అసలు ఆ ప్రాంతంలో పైరేట్ల ఆర్థిక వ్యవస్థ రాజ్యమేలుతుందనే చెప్పొచ్చు. ఆ దేశం అంతా గందరగోళం, అనిశ్చితిలో వుంది. గుప్పెడు గింజల కోసం దేశ రాజధాని మొగదీషులో ఒకర్నొకరు చంపుకునే అరాచకత్వం నడుస్తోంది. పిల్లలు అన్నం లేక చనిపోతున్నారు. ఇంతటి ఘోరపరిస్థితులలోనూ ఒకే ఒక పని వర్ధిల్లుతోంది. అదే పైరసీ. ఈ సముద్ర దోపిడీలు ఏ స్థాయిలో జరుగుతున్నాయంటే- కొంతమంది సోమాలీ అధికారులు చెప్పిన ప్రకారం ఈ ఏడాది పైరేట్ల లాభాలు 150 మిలియన్ డాలర్ల పైమాటే! ఈ ఏడాది 75కు పైగా ఓడలను పైరేట్లు చేజిక్కించుకున్నారు.

పూర్వం సముద్ర దొంగలు మరో ఓడలో వచ్చి దాడి చేస్తే ఈనాటి సోమాలియన్ పైరేట్లు చిన్నచిన్న మోటారు బోట్లలో వేగంగా ఓడ పక్కకి చేరి నిచ్చెనలు, కొక్కాల సాయంతో పైకెక్కేస్తున్నారు. పైనున్న వారిని తుపాకులతో బెదిరించి డబ్బు గుంజేవరకు వదిలిపెట్టడంలేదు. ఒకటి, రెండు మిలియన్ డాలర్ల వరకూ రాబట్టే ప్రయత్నాలు జరుగుతాయి. ఓడలోని సరుకు విలువ దృష్ట్యా అడిగినంత డబ్బు ముట్ట చెప్పకపోతే అంతకంటే భారీ నష్టాలు చవిచూడవలసి వస్తుందని వ్యాపారులు భావిస్తున్నారు.

సోమాలియాలోని బూసాసో, గారోవీ పట్టణ ప్రాంతాలలో పైరేట్ల వైభవం వెల్లివిరుస్తోంది. తాజా నోట్లకట్టలు, బహుళ అంతస్తుల భవనాలు పెరిగిపోతున్నాయి. ఖరీదైన కార్లు, హోటళ్లు, పార్టీలు సాధారణమైపోయాయి. ఈ తీర పట్టణాలకు ఇప్పుడు విపరీతమైన వలసలు పెరిగాయి. ఇంత సులభంగా రాత్రికి రాత్రి కోటీశ్వరులవ్వడం మరెలా సాధ్యం? ఏతా వాతా - అరాచకత్వం, అసహనం, కరువు, పేదరికం నుండి తెగువ, ధైర్యం పుట్టుకొచ్చాయి కాబోలు - ఈ ప్రాంతపు సముద్ర దారిలో ప్రయాణం అత్యంత ప్రమాదకరమైనదిగా మార్చేశారు పైరేట్లు.

చెయ్యి దాటిపోతున్న ఈ పరిస్థితిని అదుపు చేసే ప్రయత్నాలు ప్రారంభమయ్యాయి. అమెరికా, రష్యా, యూరప్, భారత్, చివరికి ఎన్.ఏ.టి.ఓ నుండి యుద్ధనౌకలు సోమాలియాకు ప్రయాణమయ్యాయి. కానీ సంఘటితంగా, బలంగా పని చేస్తున్న పైరేట్లను అణచటం అంత తేలిక కాకపోవచ్చు. కొంతమంది సముద్ర దొంగల్ని అరెస్టు చేసినా వారిలో చాలామందికి ప్రభుత్వంతో లాలూచీలున్నట్టు బహిరంగంగానే చెప్పుకుంటారు. జైల్లో వున్న ఒక పైరేట్ చెప్పిన ప్రకారం దోచుకున్న లేదా డిమాండ్ చేసి సాధించుకున్న డబ్బులో దాదాపు 30 శాతం ప్రభుత్వ అధికారుల చేతుల్లోకి వెళ్తుంది.

ఆదేశంలో 1991 నుండి రాజ్యమేలుతున్న అరాచకత్వపు ఒక



కోణం ఈ పైరసీ. అయితే దీనివల్ల చాలా రకాలుగా దుష్ప్రభావాలు వ్యాపిస్తున్నాయి. యువకులు, నిరుద్యోగులు సులభంగా వచ్చిపడే డబ్బు కోసం ఇటువంటి పనులకు ఒప్పుకుంటున్నారు. ఆ క్రమంలో తమ ప్రాణాలను కోల్పోవడం కూడా తరచూ జరిగేదే. అలాగే, దాదాపు అంతరించిపోతున్న ఈ ప్రాంతపు పరిశ్రమల్లో చేపల వేట ఒకటి. పైరేట్లు ధ్వంసం చేసిన చేపల పడవల వల్ల ఉపాధి కోల్పోయిన వారు కూడా పైరేట్లుగా మారిపోతున్నారు. విదేశీ కొనుగోలుదార్లు ఈ ప్రాంతానికి రావడానికి జడవడంతో మిగిలిన కొద్దిపాటి వ్యాపారం కూడా పూర్తిగా దెబ్బతింది.

ఈ పైరేట్ల కారణంగా కరువు ప్రాంతమైన సోమాలియాకు అంతర్జాతీయంగా అందే ఆహార సహాయం కూడా సరిగా అందని పరిస్థితులు నెలకొనడం గమనార్హం.

అసలీ సమస్య దాదాపు 17 ఏళ్ళక్రితం ప్రారంభమైంది. సోమాలియా ప్రాంతం ట్యూనా చేపలతో సమృద్ధిగా ఉండి ప్రపంచ జాలర్లను విపరీతంగా ఆకర్షించేది. అడ్డూ అదుపూ లేకుండా ఎక్కడెక్కడి నుండో ఓడలు, ట్రాలర్లు వచ్చి చేపలు పట్టుకు పోతుండటం స్థానికులకు ఇబ్బంది కలిగించింది. తమ కడుపు కొడ్తున్న 'బయటి' పడవలను స్థానిక జాలర్లు బలవంతంగా స్వాధీనం చేసుకుని, వాటిని విడుదల చేయడానికి కొంత సొమ్ము వసూలు చేసుకునేవారు. బహుశా అలా అలా పైరసీ ప్రబలి ఉంటుంది. సోమాలియా ఇస్లామిక్ కోర్ట్స్ యూనియన్ ఆధ్వర్యంలో నడుస్తున్నప్పుడు పైరసీ అతి తక్కువగా ఉండేది. ఆ కాలంలో పైరేట్లు దొరికితే చాలు వారిని చంపేసేవారు. కానీ, 2006లో పక్కనున్న ఇథియోపియా సోమాలియాపై దాడి చేసి, అమెరికా అండదండలతో ఇస్లామిస్టులను తరిమికొట్టింది. ఈ మార్పు జరగడంతోనే పైరేట్ల కదలికలు ముమ్మరమయ్యాయి. అసలీ తతంగాన్నంతా నడిపేదే ఇథియోపియన్ ప్రభుత్వం అన్నది కొందరి అభిప్రాయమైతే, దేశంనుండి తరిమివేయబడ్డ ఇస్లామిస్టులే పైరేట్లను ప్రోత్సహిస్తున్నారన్నది మరో వాదన.

'ఇంత జరుగుతున్నా అదే దారిలో సరుకు రవాణా కొనసాగించటం మానవచ్చుగా' అంటే అది కాక వేరే దారిలో వెళితే దూరం విపరీతంగా పెరిగి డబ్బు, సమయం వృథా అవుతుంది. దానికంటే పైరేట్లు కోరిన డబ్బు సమర్పించుకోవడమే మెరుగన్న ఆలోచన అందరిలో ఉంది.

మరో విశేషమేమింటంటే, పైరేట్లను వెంబడించి పట్టుకునేకన్నా కూడా వారు కోరిన డబ్బివ్వడానికే మొగ్గు చూపడం. ఇదే వైఖరి భారతదేశం కూడా అవలంభించింది. గత సెప్టెంబర్ 15న ఎం.వి స్టాల్ట్ ఓల్వ్ అనే 25000 టన్నుల కెమికల్ టాంకర్ పైరేట్ల చేత చిక్కింది. దీనిని విడుదల చేయాలంటే ఆరుకోట్ల రూపాయలు డిమాండ్ చేశారు. చివరికి ఎంత మేర ఒప్పందం కుదిరిందో తెలియదు కానీ, నవంబర్ 16న ఓడను విడుదల చేశారు. ఈ జపాన్ ఓడలో 18 మంది భారతీయులున్నారు. అయితే పైరేట్లకు -2.5 మిలియన్ డాలర్ల సొమ్ము - జపాన్ యాజమాన్యం అందించిందని వార్త.

ప్రస్తుతం నాటో కూటమి, అమెరికన్ నేవీ, ఇంకా చాలా దేశాల భద్రతా దళాలు సోమాలియా ప్రాంతంలో గస్తీ తిరుగుతున్నాయి. నవంబర్ 18న భారతయుద్ధ నౌక పైరేట్ల ఆధీనంలోని ఓ పడవను ముంచేసింది. యూరోపియన్ యూనియన్ గస్తీ నౌకలూ లంగరు వేసి ఉన్నాయి. కానీ విశాలమైన పరిధి కావడం వల్ల సమర్థవంతంగా పైరేట్లను అణిచే ప్రయత్నాలు సఫలం కావడంలేదు. ఇది కేవలం శాంతి భద్రతల సమస్యే కాకపోవడం కూడా అందుకు కారణమంటున్నారు నిపుణులు.

రానున్న కాలంలో సోమాలియా సముద్ర దొంగల పయనం ఎటువైపుకో ప్రస్తుత పరిస్థితులలో కచ్చితంగా ఊహించడం కష్టం.

లాభసాటి వ్యాపారం

అడపా దడపా పైరేట్లు దొరికిపోయినా,



జైళ్లలో పెట్టినా పైరసీ మాత్రం తగ్గుముఖం పట్టడంలేదు. ఇంత లాభసాటి వ్యాపారం చిన్న చిన్న శిక్షలకు లొంగుతుందా? పైరేట్‌గా పనిచేసే వ్యక్తి వార్షిక ఆదాయం పదినుండి ముప్పైవేల డాలర్ల వరకూ ఉంటుంది. సోమాలియాలో ఆ మాత్రం ఆర్జన చాలా గొప్పకిందే లెక్క. కానీ, ఈ పైరేట్లను 'నడిపే' వాళ్లు కెన్యా, అరబ్ ఎమిరేట్స్, కెనడా, హాంగ్ కాంగ్ , లండన్ వంటి ప్రాంతాల్లో వుంటారు. వాళ్లు మాత్రం ప్రతి నౌకకీ కొన్ని మిలియన్ల డాలర్లు సంపాదిస్తారు. నౌక పేరు తెలుసుకోగానే ఈ 'బాస్'లు ఇంటర్నెట్‌లో ఆ నౌక వివరాలన్నీ తెలుసుకుంటారు. ఆ వివరాల ఆధారంగా ఎంత సొమ్ము డిమాండ్ చేయాలో నిర్ణయిస్తారు.



సాధారణంగా నౌక యజమానులు కూడా త్వరగానే పైరేట్ల డిమాండ్లు ఒప్పుకుంటారు. నైరోబీ, దుబాయ్, మొంబాసా వంటి ప్రాంతాల్లోని అకౌంట్ల ద్వారా డబ్బు అందించటం జరుగుతుంది. కొన్ని సార్లు చిన్న చిన్న ట్రాలర్లు చిక్కుతుంటాయి. వాటిని బంధించి డబ్బు అడగకుండానే, కొంతకాలం వాటి సాయంతోనే దాడులు చేస్తుంటారు.

చేజిక్కిన నౌకలోని వారికి ఎటువంటి హానీ లేకుండా/కలిగించకుండా చూసుకోవడం (డబ్బు చేతికొచ్చే వరకూ) ఈ పైరేట్ల ప్రత్యేకత.

దోపిడీయా, కాపలానా?

తాము చేస్తున్నది దోపిడీ కాదనీ, తాము తమ తీర ప్రాంతాన్ని రక్షించుకుంటున్నామన్నది పైరేట్ల వాదన. కాస్త చిత్రంగా వున్నా, వారి వాదనలోనూ కొంత వాస్తవముంది. అంతర్జాతీయ చట్ట ప్రకారం ప్రతి దేశానికీ తన తీరం వెంబడి 200 నాటికల్ మైళ్ల పరిధిపై చట్ట ప్రకారం పూర్తి హక్కు ఉంటుంది. దీనిని ప్రత్యేక ఆర్థిక మండలంగా పరిగణిస్తూ, ఈ పరిధిలోని సముద్ర జీవులు, ఖనిజాలపై అధికారం ఇచ్చారు. అందువల్ల ఈ పరిధిలో విదేశీ నౌకలు ప్రయాణం సాగించే వీలుంది కానీ, అనుమతి లేకుండా చేపలు పట్టడం వంటివి నేరం.

కానీ చేపలతో సమృద్ధిగా ఉండే సోమాలియా తీర ప్రాంతంలో ఎప్పుడూ 500కు తక్కువ కాకుండా విదేశీ పడవలు అక్రమంగా చేపలు పడుతుంటాయి. ఇటువంటి వాటిపై పైరేట్లు దాడి చేస్తుంటారు. ఈ అక్రమ నౌకల యజమానులు చాలాసార్లు ఇటువంటి దాడులను బయటకు పొక్కనీయరు. పైరేట్లకిచ్చే డబ్బు జరిమానా లాగా భావిస్తారు. ఇటువంటి అక్రమ జాలర్లను నియంత్రించ గలిగితే పైరేట్ల సమస్యను పరిష్కరించవచ్చని చాలామంది అభిప్రాయం.

పైరేట్లది ఘన చరిత్రే!



సముద్ర దొంగలు ప్రాచీన కాలం నుండీ ఓడలను దోచుకోవడం, తీర ప్రాంతాలను ముట్టడి చేయడం వంటివి చేస్తుండేవారు. క్రీస్తు శకం 1500-1700 కాలంలో పైరసీ 'ఉచ్ఛస్థితిలో' ఉండేది. మన ప్రాంతంలో కంటే పైరేట్ల చర్యలు మెడిటరేనియన్, కరీబియన్ సముద్రాలలో ఎక్కువగా వుండేది. ఒకానొక దశలో పైరేట్లను హీరోలుగా పరిగణించేవారు. హెన్రీ మోర్గన్, బ్లాక్ బేర్డ్, విలియమ్ కిడ్ వంటి పేర్లు ప్రసిద్ధ పైరేట్లవే. సాధారణంగా పైరేట్లనగానే పురుషులే అనిపించినా కొంత మంది స్త్రీలూ పైరేట్లుగా పేరొందారు!

పైరేట్ అనే పదం గ్రీకు 'పైరన్' అనే పదం నుండి వచ్చింది. పైరన్ అంటే దాడి చేయటం అని అర్థం. పైరేట్లు కావడానికి అనేక కారణాలున్నా, సముద్రయానంలో కష్టాలు, కఠినమైన, ప్రతికూలమైన వాతావరణం చాలా మంది నిజాయితీగల నావికులను కూడా కలవరపెట్టేవి. దాంతో వాళ్లలో కొందరు తిరుగుబాటు చేసి వాళ్ల నౌకలను స్వాధీనపరచుకొనేవాళ్లు. అలా అలా వాళ్లు బతకడం కోసం పైరేట్లుగా మారిపోతుండేవాళ్లు. అప్పట్లో పైరేట్లే కాక ప్రైవేటీర్లనీ కొందరుండేవారు. వీళ్లు యుద్ధసమయంలో కొన్ని దేశాల తరుపున శత్రునౌకలను ఎదుర్కొనడానికి నియమింపబడేవాళ్లు. యుద్ధాలు ముగిశాక ఇటువంటి ప్రైవేటీర్లు తమ అనుభవంతో పైరేట్లుగా మారిపోయేవారు.

సినిమాలూ, కథలూ, ఇతిహాసాలూ పైరేట్లకు ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించి పెట్టాయి. కానీ, నిజజీవితాల్లో వీళ్లు చాలా దుర్భర పరిస్థితుల్లో ఉండేవాళ్లు. చాలా మటుకు వాళ్లు తాగుబోతులుగానూ, దుర్మార్గులుగానూ ఉండేవాళ్లు. చాలా మందిని తమ తోటి వారే అంతమొందించారు కూడా. ఇక అధికారులకు దొరికిపోయి చనిపోయిన వాళ్లెంతమందో.

పైరేట్లకు ఒక నిర్దిష్టమైన పరిపాలనా పద్ధతికూడా ఉండేది. ముఖ్య నాయకుణ్ణి, ఇతర నాయకుల్ని ప్రజాస్వామికంగా ఎన్నుకొనేవారు. నియమ నిబంధనలు కఠినంగా వుండేవి. దోచుకున్న డబ్బు పంపకంలోనూ ఒక పద్ధతిని పాటించేవారు. చట్టాన్ని అతిక్రమించే పైరేట్లలో ఇంత ఖచ్చితమైన 'చట్టాలు'ండటం విశేషం.

తొలి రోజుల్లో పైరేట్లు తమ నౌకలకి ఎర్ర జెండా వాడినా, రాను రాను నల్ల జెండాలను వాడడం ప్రారంభించారు. ఆ జెండాలపై పుర్రె, ఎముకలు గుర్తుగా వుంచుకోవడం ప్రాచుర్యంలోకి వచ్చింది. నౌకలనే కాకుండా అడపాదడపా పైరేట్లు తీర ప్రాంతంలోని ఊళ్లపై దండెత్తేవాళ్లు. అమాయకుల్ని చంపేయడం, లూటీ చేయడంతో పాటు కొంతమందిని బందీలుగా తీసుకుపోయి డబ్బు కోసం బేరాలాడేవాళ్లు. ఇంకొంతమందిని బానిసలుగా ఉంచుకునే వాళ్లు.

ఇప్పటి పైరేట్లూ స్థూలంగా అదే పాత పద్ధతులను ఎంచుకున్నా వీళ్లు పనిచేసే పద్ధతి మాత్రం పూర్తి ఆధునికమే.

అనుమానాస్పద మృతి

ఆ దంపతుల్ని విడదీసి వేర్వేరుగా ఇంటరాగేట్ చేశారు. రెండురోజులపాటు జరిగింది. కిషోర్‌కు లాఠీ రుచి తెలిసింది.కరుకు మాటలు విని సర్వం కోల్పోయినదానిలా అయిపోయింది లలిత. ఛానళ్లలో పత్రికలలో అక్రమసంబంధం వలనే మధు మృతి చెందాడని ఊదర గొట్టారు. ఒకదశలో లలిత సెల్‌లోనే చావాలనుకుంది. భరించరాని అవమానంగా భావించింది. పచ్చిమంచినీళ్లు ముట్టుకోకుండా అలానే పిచ్చిచూపులతో సెల్‌లో కూర్చుంది. ఊహించని విధంగా కేసు మలుపు తిరిగింది.

యర్నాగుల సుధాకరరావు

"మధు రాత్రి మాఇంటికొచ్చాడు. తనకు ఇంట్లోవారితో సరిపడడంలేదని ఏడుస్తూ చెప్పాడు. వాడికి నచ్చజెప్పి నాగదిలో పడుకోమన్నాను. నేను వేరేగదిలో పడుకున్నాను.తీరా ఉదయం లేచేసరికి వాడు మెడకు చీర చుట్టుకుని దూలానికి వేళ్లాడుతున్నాడు. ఇంతకుమించి నాకేం తెలియదు" పోలీసులకు కిషోర్ చెప్పాడు. అప్పటికి పలువురికి ఇలాగే చెబుతూనే ఉన్నాడు.

పోలీసులు అయిష్టంగా విన్నారు. "మధు దూలానికి వేళ్లాడుతున్నట్టు లేదే! నేలకు పాదాలు తాకుతూనే ఉన్నాయి. చచ్చిపోయాక ఉరి వేసినట్టుగా ఉంది. బయట రకరకాల కథలు విన్పిస్తున్నాయి. నువ్వు, నీభార్యా ఠాణాకు రావాలి. అక్కడ మిమ్మల్ని ప్రశ్నించేది పైఅధికారులు" చెప్పి శవాన్ని పోస్టుమార్టమ్‌కు పంపే ఏర్పాట్లుచేశాడు ఇన్‌స్పెక్టర్.

కిషోర్ గుండెలు ఠారెత్తిపోయాయి. అయ్యా! నన్ను రమ్మంటే ఠాణాకు రావడంలో నాకు ఎలాంటి అభ్యంతరం లేదు.ఎందుకంటే మధు నా స్నేహితుడు. వాడు చచ్చింది నాకొంపలో. కానీ, అన్నెంపున్నెం ఎరుగని నాభార్య లలితను ఠాణాకు పిలిపించడం సరికాదు" ఇన్‌స్పెక్టర్‌ను మెల్లగా అడిగాడు.

"ఏం తమాషాగా ఉందా? మర్యాదగా వాన్ ఎక్కి ఇద్దరు వచ్చేయండి. రాకుంటే ఈడ్చుకుపోతాం"

ఆమాటలకు కిషోర్ షాకు తిన్నట్లు అయిపోయాడు.

శవం ఇంట్లోంచి వెళ్లిపోయింది. ఇంటికి తాళం వేసుకుని కిషోర్ దంపతులు వాన్ ఎక్కారు. అప్పుడు వారి చెవులకు జనాలభాష విన్పించింది.

"కిషోర్ చూడకూడంది చూశాడు. ఆ మధుగాణ్ణి చంపేసి ఏవో కథలు చెబుతున్నాడు. పోలీసులు తోలు వలిచేస్తే మొత్తం కక్కుతాడు. చూడు అతగాడి ఇల్లాలు నాలుగు గోడలమధ్య ఉంటూ ఎంత కథ నడిపింది!" ఆ మాటలు విన్నాక ఇద్దరు కుక్కినపేనుల్లా అయిపోయారు.

ఇద్దరూ పోలీస్‌ఠాణాలో ఒకమూల కూర్చున్నారు.పైఅధికారి లోపలకి పిలిచాడు.ఇద్దరిని సీరియస్‌గా చూసి "మాకు మా లాఠీలకు పని కల్పించకుండా రాత్రి ఏం జరిగిందో మీరు ఏమిచేశారో! ఆ మధుగాణ్ణి ఎలా ఉరితీశారో అంతా దాచకుండా చెప్పేయండి" కటువుగా అడిగాడు.

ఆమాటలకు ఇద్దరూ బిక్కముఖాలు వేశారు. కిషోర్ ఇంతవరకు తాను అందరికి ఏంచెప్పాడో అదే చెప్పాడు. అధికారి కళ్లు ఎదురుగా ఉన్న టీవీ మీదే నిలిచిఉన్నాయి. స్క్రోలింగ్ అవుతోంది. మధు స్నేహితుడింటికి రాత్రివేళ వెళ్లి ఉదయానికి శవంగా ఆఇంటి గదిలో తేలాడు. ఇది ఆత్మహత్యకాదు. హత్యే అని మధు భార్య అనుమానం వ్యక్తం చేస్తోంది. ఇందులో అక్రమసంబంధం ఉంది కనుకనే కిషోర్ ఈఘాతుకానికి పాల్పడ్డాడు అని చదివాక ఆఇద్దరిని చదవమన్నాడు.

కిషోర్ దంపతులు స్క్రోలింగ్‌చూసి తట్టుకోలేకపోయారు. లలిత భోరున ఏడ్చింది. కిషోర్ కళ్లు తడి అయ్యాయి. ఇన్‌స్పెక్టర్ వారిని హీనంగా చూస్తు ఇలా ఏడుపులు, పెడబొబ్బలు పెడితే కాదు. నిజం కావాలి. అది చెబితే మాపని కేసు కట్టడం మీపని రిమాండుకు పోవడం. అక్కడ చేసిన హత్యకు కుళ్లికుళ్లి ఏడుస్తారో లేక కసితీరిందని ఆనందంతో కేరింతలు కొడతారో మీఇష్టం"

కిషోర్ తన పిల్లలపై ప్రమాణం చేసి చెప్పాడు. కాకీదుస్తులు వాటిని నమ్మలేదు.ఆమె మంగళసూత్రాలు పట్టుకుని చెప్పింది కాకీతేలిగ్గా తీసుకుంది. "ఇవన్నీ చాలా పాత చిట్కాలు.వీటితో వర్కవుట్ కాదు. వెంటనే మీరు చేయాల్సింది నిజం ఒప్పేసుకోవడం. ఇలా నేను చెప్పడం ఆఖరి సారి. ఇక ఉపేక్షించను" అరిచినట్టు చెప్పాడు అధికారి.

ఆ దంపతుల్ని విడదీసి వేర్వేరుగా ఇంటరాగేట్ చేశారు.



రెండురోజులపాటు జరిగింది. కిషోర్‌కు లాఠీ రుచి తెలిసింది.కరుకు మాటలు విని సర్వం కోల్పోయినదానిలా అయిపోయింది లలిత. ఛానళ్లలో పత్రికలలో అక్రమసంబంధం వలనే మధు మృతి చెందాడని ఊదర గొట్టాయి. ఒకదశలో లలిత సెల్‌లోనే చావాలనుకుంది. భరించరాని అవమానంగా భావించింది. పచ్చిమంచినీళ్లు ముట్టుకోకుండా అలానే పిచ్చిచూపులతో సెల్‌లో కూర్చుంది.

ఊహించని విధంగా కేసు మలుపు తిరిగింది.

మధుకు ఉన్న ఏకైక వ్యసనం పేకాట. అందులో అతడు చాలా తగలెట్టేశాడు.చాలా అప్పులు చేశాడు. ఉన్న ఇల్లు తాకట్టు పెట్టుకున్నాడు. చివరికి ఒక శేఠ్‌కు రెండు లక్షలు అప్పు ఉన్నందున అతడు రౌడీద్వారా వసూలు చేయించాలనుకుని ఆదిశలో రౌడీ జగ్గూని పంపాడు. మధు ఆరాత్రి జగ్గుకి ఓఐదొందలు ఇచ్చి నచ్చజెప్పి కిషోర్ ఇంటికి వచ్చేశాడు. ఆవెనుకనే జగ్గు వచ్చాడు.రోడ్డుమీద చాలాసేపు గడిపాడు. ఆఇల్లు చీకట్లో ఉంది. నిద్రపోతున్నారు అని జగ్గు సెల్‌ఫోన్‌లో మధుతో మాట్లాడాడు. తప్పదని మధు తలుపుతీశాడు. లోపలకి వెళ్లిన జగ్గు బాగా తాగి ఉన్నాడు. నువ్వు రెండుమూడునెలలు వాయిదా తీసుకుని శేఠ్‌కు చెల్లించేదువు. ఆఏర్పాటు నేను చేస్తాను. అందుకుగాను ఈఇంటిలో విలువైన వస్తువులు చడీచప్పుడు చేయకుండా ఇచ్చేయ్ అని కోరాడు. అందుకు మధు ఒప్పుకోలేదు. మిత్రద్రోహం చేయనన్నాడు. అప్పుడు ఇద్దరిమధ్య మాట మాట పెరిగింది. జగ్గు మధు డొక్కలో పిడికిలి బిగించి గుద్దడంతో తెలివి తప్పిపోయాడు మధు. బీరువా తెరిచి అందులో కొన్ని బంగారు వస్తువులు తీసుకుని ఒక చీరతో మధుపీకకు బలంగా చుట్టేసి దూలానికి కట్టి వేలాడదీశాడు. ఆవెంటనే పారిపోయాడు. ఆఇంట్లోంచి జగ్గు తెల్లవారుజామున వెళ్లడం ఆవీధిలో ఎవరోచూశారు. పోలీసులకు రెండు రోజుల తర్వాత పబ్లిక్‌బూత్ నుంచి మెసేజ్ ఇచ్చారు. జగ్గును తెచ్చిపడేసి తీవ్రస్థాయిలో ఇంటరాగేట్ చేశారు. అతడు జరిగినదంతా ఒప్పుకోక తప్పలేదు.

పోలీసులు వెంటనే బిక్కుబిక్కుమంటున్న కిషోర్ లలితలను వదిలేస్తూ ఇంట్లో దొంగిలింపబడిన బంగారువస్తువులు రికవరీ చేశాక అప్పగిస్తామన్నారు.

కిషోర్ దంపతులు మీడియాలో వచ్చిన ఎలాంటి ఆధారాలు లేని కథనాలకు తీవ్రమనస్థాపానికి గురయినందున ఇల్లు ఖాళీచేసి మరో ఊరుపట్టి పోయారు.ఒకపత్రిక వారి గురించిన జాలిగొట్టు వార్తా కథనం ఒకటి ఇచ్చింది. అది చదివిన ప్రజలు అయ్యో పాపం అనుకున్నారు.

గడ్డిమాలచ్చిమి కొడుకు

"నేను ఎందరో పేదలకు ఎన్నోరకాలుగా సాయం చేశాను. కానీ, ఈరోజు వారిలో ఏఒక్కరు ఈగ్రామంలో లేరు. రెక్కలు వచ్చాక బ్రతుకుదారికోసం వెతుక్కుంటూ వెళ్లిపోయారు.నేను దేవుడ్ని, పాపపుణ్యాలను నమ్మినదానను. నాభర్త పేదలను వేధిస్తుంటే నాభర్తకు తెలియకుండా నావంతు వారిని ఏదోరకంగా ఆదుకునేదాన్ని. నానుంచి సాయం పొందినా నా పట్ల గుర్రుగా ఉండేవారు. చివరికి నీవే నాకు ఆఖరి దిక్కయ్యావు" చెప్పి చేతులో గాజులు పెట్టింది.

- వై. కుసుమకుమారి

"మిలట్రీరాముడు ఊళ్లోకి వచ్చాడంటే ఒకటే సందడి. మిలట్రీ నుంచి మందు తెస్తాడని మాంచి కిక్కు ఇస్తుందని తాగుబోతుల ఆశ. అందుకే నలుగురు పాతస్నేహితులు కలిసి రాముడు ఇంటికి బయల్దేరారు. "నీలాంటోడు దేశానికి పనికివస్తాడు. మాలాంటోళ్లం ఈగ్రామానికి పనికిరాకుండా ఉన్నాం అనిచెబితే చాలు. వాడు ఉబ్బిపోతాడు. తలా గ్లాసుడు మందు పోస్తాడు. ఈసారి అదేదో కార్గిల్‌లో మనవారి గెలుపు నీవలనే అనేద్దామా?" నలుగురిలో ఒకడు మెల్లగా తన మాటకారితనాన్ని ప్రదర్శించాడు.

"ఆయుద్ధం జరిగి చాలా ఏళ్లు అయిపోయినట్టుంది. ఆతరువాత మూడునాలుగుసార్లు రాముడు ఇక్కడికి వచ్చాడు. ఇప్పుడు నీవు చెప్పిన మెరమెచ్చు మాటలు వర్కువుట్ కావు.కార్గిల్ కాకుండా ఇంకేదైనా ఉంటే గుర్తుతెచ్చుకోరా!" మరొకడు చెప్పి అందరిని ఆపాడు.నలుగురు తర్జనభర్జన పడ్డారు. చివరికి ఒక నిర్ణయానికి వచ్చారు.

"రాముడుని మనమేం అనకుండా సరిహద్దుల్లో పూర్వంకంటే ఇప్పుడు చాలా ప్రమాదంగా ఉందట.చాలామంది భయపడిపోతున్నారు. నువ్వు వీరకిశోరంలాంటోడివి అని ఏదో అనేస్తే వాడే సాహసాలు మొత్తం ఏకరువు పెడతాడు. మనకి ఊసుపోద్ది. ఆడు తెచ్చిన బాటిల్సు వారం రోజులపాటు ఊదేయొచ్చు" ఒకడు చక్కని ఉపాయం చెప్పాడు. ఇదేదో బావుందనుకుని అంతా ఉత్సాహంగా కదిలారు. రాముడు ఇంట్లో లేడు. అతడి తల్లి ఒక్కతే ఉంది "ఏమే గడ్డిమా లచ్చిమీ! రాముడు వచ్చినాడట కదా! చిన్ననాటి స్నేహితులం వాడు వచ్చాడంటే కట్టకట్టుకుని వచ్చి కలవకపోతే మాసెద్ద బాధతో మనస్సు గుబులెత్తిపోద్ది" నలుగురిలో ఒకడు చెబుతూనే నేలమీద చతికిల పడ్డాడు. ఆపక్కనే మిగిలినవారు కూర్చున్నారు.

"రాత్రే దిగాడు.ఆడికి పెళ్లి సంబందం కుదిరిపోయింది కదా! పిల్లనిచ్చినోళ్లు మూర్తాలు పెట్టేదుం వచ్చీమని ఒకటే తొందర. పోనులు కొట్టారు. అనుకున్న టయానికి వచ్చాడు. పిల్ల ఎవరనుకున్నావు. కల్లు తీస్తుండి చెట్టుమీదనుంచి కిందపడి సచ్చిపోయిన ఈరిగాడి కూతురు. అడి నలుగురు కూతుళ్ల మొగుల్లు మిలట్రీ పటాలమే"

"ఆడి ఆఖరికూతురు వరాలా?అది మొత్తం మిలట్రీని ఆడిం చేద్ది.గొప్పగడుసు పిల్లదాయి. రూపాయి ఇవ్వకుంటే లోటా ఎత్తదు. లోటా గ్లాసులోకి ఒంపిందీ అంటే రెండుగ్లాసులకు మొయ్యి రావాలా ఈతకల్లు. ఆగుంట వసపిట్టలా మనకి మాటలు పెట్టి సగంలోటా పోస్తది. సూడు అలాంటి సిత్రాలపిల్లదాని పాలపడిపోతన్నాడు నీకొడుకు. అది రాముడుకి అన్నం ఎడితే కూర ఎట్టదు.అది ఏపారం లెక్కనే కాపరంకూడా సేస్తది" ఒకడు కళ్లు పెద్దవిచేసి చెప్పాడు.

"దానిసంగతి నాకు సెప్పకురా గండడా? అలాగుండబోతే ఈరాముడు ఏటి మంచోడురా ఈడికి ఊరు విసయాలు అన్నీకావాలి. వచ్చినోడు తల్లిని నాకాడ ఉండకుండా, నేనెలా ఉన్నానని సూడకుండా మన గ్రామపెద్ద ఊరికి రాబందులాంటోడు అసిరయ్య ఇల్లాలు కాంతమ్మకు ఏదో ఒంట్లో బాగులేదని తెలిసి ఇంట్లో అడుగెట్టినోడు మూటముల్లె ఇలా ఇసిరేసి అటు ఒకటే ఉరుకు"

నలుగురు నాలుక చప్పరించుకుని రాముడు లోపల లేడా మా మందు గతి ఏమికాను? అని ఎవరికి వారే అనుకుని "ఆడికి నువ్వన్నట్లు బుద్దిలేదే. ఆడికి వరాలే పెళ్లాంగావెళ్తే నాకొండెడికి తెలుస్తాది. ఆడిపెజాసేవ వదిలిస్తాది. ఎళ్లగా ఎళ్లగా ఊరందరిని తినేసి కుక్కచావు చచ్చిన అసిరయ్యగాడి ఇంటికి వెళ్లాడా? అలాటోడి పెళ్లాం సావుబతుకుల్లో ఉంటే చూడ్డానికి ఎళ్లినాడా?"

"ఏట్రా అంటన్నావు. అసిరయ్య పెళ్లాం కాంతమ్మ సావుబతుకుల్లో ఉందా? ఏదో సిన్న రోగం గావాలా అని అనుకున్నాను. పెనిమిటి దుర్మార్గుడు కావచ్చు. కానీ, ఆ ఇల్లాలు చాలా మంచిది. అసిరయ్య పాపం ఆ ఇల్లాలను చావగొట్టేవాడురా! ఎంతో భరించేది. ఇద్దరు కొడుకులు ఉన్నారన్నమాటేగాని, దేశాలు పట్టిపోయి ఉద్యోగాలు సేసుకుంటున్నారు.ఆళ్లు తల్లిని చూడరు. ఆళ్లజాతి పిల్లలు కాకుండా సీమపిల్లల్ని పెళ్లి చేసుకుని అయిపులేకుండా పోయారు.మొగుడు చేసినదానికి ఆతల్లి మొకం ఎవరూ సూడరైరి. నేను గడ్డి కోసుకుని ఆతోవనపడి కదా వేచ్చేది! నన్నాపి మాట్లాడేది. నాచే పచారి సామాన్లు తెప్పించుకునేది."

"ఎల్లే మాలచ్చిమి నీతో సామాన్లు తెప్పించుకుందంటే నేను నమ్మను. ఆళ్లకి కుల పట్టింపు చాలా ఎక్కువ." ఒకడు తలఅడ్డంగా తిప్పేశాడు.



"అదంతా ఆమె పెనిమిటి ఉన్నప్పుడు. ఈమద్య చాలాసార్లు నేను తెచ్చేదాన్ని. అంతెందుకు పచారి కొట్టువాడు కూడా నీలానే అనేవాడు. ఇప్పుడు ఆయమ్మకు గతిలేక నీతో తెప్పించు కుంటుంది. ఆళ్లకి కులపట్టు ఎక్కువేననేవాడు. నేను కాంతమ్మ కోసం మంచి మాటలు చెబితే వాడు నమ్మలేకపోయేవాడు"

"నీనోటంట విన్నామే ఆగొప్పదానికోసం దానిమొగుడు దుండు గుడయితే పెళ్లాం మంచిదెలా అయిపోతుంది. పులుసు ఒకటి పులుసులో ముక్క ఒక్కటీ వేరువేరుగా ఉంటాయా? నువ్వెన్ని చెప్పు ఆకాంతమ్మ అంతే!" ఒకడు నీరుగారిపోయి అన్నాడు.

సరిగ్గా అప్పుడే వచ్చాడు రాముడు." మీకోసం మాఅమ్మను మీఇళ్లకు పంపాలనుకున్నాను. మీరే

వచ్చారు మీకు పని పడింది. పదండిరా!" అని చెంబుతో నీళ్లు గటగటతాగాడు.

"ఏంపనిరా? అన్నట్టు నీవు ఆకాంతమ్మ ఇంటికి వెళ్లావంట. పాతవి మరిచిపోయినట్టున్నావు. ఆకాంతమ్మ మొగుడు అసిరయ్య నీతండ్రికి పొలంగట్టు తగువులో కడుపులో తన్నినతాపుకే కదరా నీ అయ్య ఆరునెలలు మంచంపట్టి మరిదిగకుండా కాటికి ఎళ్లిపో యాడు. ఆతరువాత అసిరయ్య కొడుకును నీవు మనూరి బళ్లో ఒరేయ్ అని పిలిచినందుకు నిన్ను కుందకు కట్టి కొట్టేస్తే నీవు రెండు రోజులు తెలివిలేకుండా అయిపోయావు. అలాంటోడి పెళ్లాం ఏమయితే నీకేం రా! ఆ అసిరయ్యగాడు ఇలాంటివి కొన్నివందలు చేసి కుక్కకంటే హీనంగా చచ్చాడు. ఆడి కొడుకులు ఆడికి కొరివెట్టలేదు. బందువులు రాలేదు. ఆఖరికి పంచాయితీ తలయారి అధ్వర్యంలో హీనంగా జరిగాయి" నిలదీసినట్టు ఒకడు పాతవి గుర్తుచేశాడు.

"ఇవే మీకు, మనూరి వాళ్లకు తెలిసింది. కానీ వెనుక కథలు మీకు తెలియవు. అసిరయ్య తన్నిన తాపుకు మాఅయ్య కడుపులో పేగులు ఉండచుట్టుకుపోతే మాదగ్గర డబ్బులు లేనందున మేము ఇంట్లో ఒకమూలపడేశాం. అప్పుడు ఎవరికి తెలియకుండా మాకు డబ్బు సాయం చేసింది కాంతమ్మే. అందుకే మాఅయ్య ఆరునెలలైనా మంచం మీద అలా ఇలా ఉన్నాడు. ఇక నాకు పదేళ్లప్రాయంలో వాళ్లబ్బాయికి క్లాసుమీట్ కనుక ఒరేయ్ అన్నందుకు నన్నుకట్టికొడుతున్నప్పుడు కాంతమ్మే అడ్డుపడింది అప్పుడు అసిరయ్య ఆమెను గొడ్డును బాదినట్లు బాదాడు. ఆపిల్లోడిని వదలకపోతే బావిలో పడిపోతానని బావిగట్టు ఎక్కింది. దాంతో నన్ను వదిలేశాడు. ఇవన్నీ ఎవరికి తెలుసు. అసిరయ్య దురాగాతాలు ఒకటికి పదిసార్లు చెప్పుకున్నారే తప్ప ఎవరూ కాంతమ్మ మంచితనం గురించి మననం చేసుకోలేదు. ఆమె చేసిన సహాయాలు మాఒక్కరికే పరిమతం కాలేదు. అసిరయ్య పీడితులలో మాలాంటి పేదరికంలో మ్రగ్గేవారికి ఆమె నుంచి ఇలాంటి ఓదార్పు లభించేది. మీకు తెలియంది కాదు. పేదోడికోసం ఆలోచించేదెవడు? ఇక పొట్ట చేత్తో పట్టుకుని పేదలు అనేకమంది ఇక్కడ్నించి వలసపోయారు. ఆమె గురించి చెప్పేవారు ఎవరున్నారు? అందుకే కాంతమ్మను ఈఊళ్లో భర్త దురాగాతాలకు జవాబు దారిని చేస్తున్నారు" సుదీర్ఘం గానే బదులిచ్చాడు.

"నీకు ఒకటి అడిగితే రెండు చెబుతావు. సరే మమ్మల్నేం చేయమంటావు. ఎక్కడికి వెడదాం. అది చెప్పు."

"రేయ్ కాంతమ్మ ఇంటి నుంచి వస్తున్నాను. ఆమె పరిస్థితి దయ నీయంగా ఉంది. ఏక్షణమైనా ఆమె కాలం చేస్తుంది. మనమే ఆమెకు అన్నీ చేయాలి."

"కొడుకులకు ఫోన్‌చేస్తే వాళ్లే చూసుకుంటారు. మనకెందుకురా పెద్ద కులపోళ్ల విషయాలు తలకు చుట్టుకోవడం. పుట్టినపుడు ఎన్ని సంబరాలు చేస్తారో అలానే చచ్చినపుడు చాలా పూజలు పిండాలు ఒక్కటి కాదు చాలా చాలా చేస్తుంటారు. అవన్నీ మనం చేయలేం. పెద్ద ఖర్చుతో కూడినపని" ఒకడు తల గోక్కుంటూ అడ్డుకట్టలు వేశాడు.

రాముడు ముఖంలో రంగులు మారాయి. "మీరు ఇష్టపడి వస్తే రండి లేకుంటే నేను వేరేవారిని తీసుకుని వెడతాను"

రాముడు మాట వింటే మిలట్రీ మందు పోస్తాడని ఆశతో సరేనని అంతా నడుంకట్టారు. అసిరయ్య ఇంటికి వెళ్లారు. మంచం మీద కాంతమ్మ పడుకుని ఉంది. ఆమె పదిరోజులుగా తిండితిప్పలు లేకుండానే అలా మంచం పట్టిపోయింది. ఊళ్లో ఎవరికి ఈ విషయం తెలీనే తెలియదు. తెలిసినా ఎవరికి ఏమీ పట్టదు. ఆమెకు అంతో ఇంతో సేవలు అందించేది పొరుగున ఉన్నవారే. గ్రామానికి వచ్చిపోయే వైద్యుడు చూసి కాంతమ్మ మరి బ్రతకదు. పట్టణం తీసుకునిపోయి వైద్యం చేయించినా ఆమె లేచి తిరుగాడదు' అని చెప్పేశాడు. రోజూ వచ్చినపుడు విధిగా ఒకింజక్షన్ ఇస్తునే ఉన్నాడు. అతడు రానేవచ్చి ఆమె నాడిచూసి పెదవివిరిచాడు. రాముడు ఆమె మంచం దగ్గరకు చేరాడు. ఆమె అప్పుడు కళ్లు విప్పింది. రాముడుని చూసి సన్నగా నవ్వింది. "అమ్మా మీకేం కాదు. మీరు బ్రతుకుతారు" అని పెద్దగొంతుతో చెప్పాడు.

"రేయ్ రాముడూ! నీచేతులమీదుగా నాకు అన్నీ చేసేయ్యరా! పెద్ద బతుకు బ్రతికాను. నాపెనిమిటి పెద్దపులిలా పదిగ్రామాలకు నాయకత్వం చేశాడు. కానీ, కొడుకులు మాట వినలేదని ప్రేమపెళ్లిళ్లు చేసుకున్నారని ఆస్తులన్నీ కూతుళ్లకు రాశాడు. దాంతో కొడుకులు దూరమయ్యారు. ఈఒంటరి జీవితం ఇంకా ఎందుకు? చనిపోయే ముందు నాబిడ్డల్ని చూడాలని ఆశపడ్డాను. కానీ, ఎవరూ అందుబాటులో లేరు. నలుగురు పిల్లలు విదేశాల్లో ఉన్నారు" చెప్పడం అపేసి నోటితో భారంగా గాలిపీల్చుకోసాగింది.

"ఆమెను వాకిల్లో వేసేద్దాం. ఏక్షణమైనా పోవచ్చు. ఆమెలో ప్రేతకళ వచ్చేసింది. వరండాల్లో గడ్డిపరచండి" సంచి వైద్యుడు లోగొంతుతో అక్కడివారిని పురమాయించాడు.

"ఆమెలేని ఈఇంట్లో ఎవరూ ఉండరు. ఇక్కడ ఉంటామని వారసులు ఎవరూ వచ్చేదిలేదు. ఈదానికి ఆమెను ఇబ్బంది పెట్టొద్దు" రాముడు చెప్పి ఆమెవైపు చూశాడు.

"నాయనా నిన్ను నాకొడుకులానే చూశాను. నీకు ఈమిలట్రీ ఉద్యోగం నాచిన్నకొడుకు ఇప్పించాడు. నువ్వు ఓతల్లిని చూడ్డానికి వచ్చిన కొడుకులానే ఎప్పుడు ఊళ్లోకి వచ్చినా నన్ను చూడ్డానికి వచ్చేవాడివి. నిన్నేరా నమ్మాను. ఎప్పుడూ ఇచ్చే చేయిగా బతికాను. ఇప్పుడూ నాచివరి యాత్రకు ఖర్చులు నీవు పెట్టవద్దు. ఇవిగో వీటిని తీసుకుని చెయ్" అని అతికష్టంమీద బంగారు గాజులు ఇచ్చింది.

"వద్దమ్మా నాచిన్నతనం నుంచి నాకు ఎన్నో ఇచ్చారు. నావద్ద డబ్బుంది. నేనే ఖర్చు చేస్తాను" అని చెప్పి కళ్లనీళ్లు తిప్పుకున్నాడు.

"నేను ఎందరో పేదలకు ఎన్నోరకాలుగా సాయం చేశాను. కానీ, ఈరోజు వారిలో ఏఒక్కరు ఈగ్రామంలో లేరు. రెక్కలు వచ్చాక బ్రతుకుదారికోసం వెతుక్కుంటూ వెళ్లిపోయారు. నేను దేవుడ్ని పాపపుణ్యాలను నమ్మినదానను. నాభర్త పేదలను వేధిస్తుంటే నాభర్తకు తెలియకుండా నావంతు వారిని ఏదోరకంగా ఆదుకునేదాన్ని. నానుంచి సాయం పొందినా నా పట్ల గుర్రుగా ఉండేవారు. చివరికి నీవే నాకు ఆఖరి దిక్కయ్యావు" చెప్పి చేతులో గాజులు పెట్టింది.

గాజులు తీసుకున్నాడు. కాంతమ్మ సన్నగా నవ్వింది. అలానే కళ్లుమూసుకున్నాయి. ఆతరువాత ఆమెలో చలనం మరిలేకుండా పోయింది. పెద్దింటి ఇల్లాలు పిల్లలుండి కూడా అనాథగా నేలతల్లివద్ద సెలవు తీసుకుని తెలియని లోకాలను వెతుక్కుంటూ సాగిపోయింది. అంతా కలిసి ఆమె పార్థివశరీరాన్ని వరండాలో తెచ్చివేశారు. సెల్‌ఫోన్‌లో కాంతమ్మ కొడుకులకు, కూతుళ్లకు ఆమె చావు కబురు చెప్పాడు. వారు దగ్గరుండి ఎలా చేయాలో చెప్పారు. ఆమెశవం ఊరేగింపులో కూడా పెద్దగా గ్రామస్తులు పాల్గొనలేదు. రాముడే తన స్నేహితులతో కలిసి చేయాల్సిన పనులు చేశాడు. ఆమెకు కొడుకు వరస అయిన వారి బంధువు ఒకరు పొరుగూళ్లో ఉంటే వాడిని తెచ్చి కర్మకాండ చేశాడు. ఈపదిరోజులు రాముడు స్నేహితులు మిలట్రీమందు ఊదేశారు. ఊరందరికి భోజనాలకు టముకు వాయించి మరీ పిలిచాడు. నాలుగైదు గొర్రెపోతులను చూశాక ఊరంతా కదిలింది. ఘనంగా కార్యక్రమం ముగిసింది.

'పచ్చగడ్డి అమ్ముకుని బతికే గడ్డిమాలచ్మి కొడుకు అసిరయ్య ఇల్లాలి చావుకార్యం ఘనంగా చేశాడంట' అని ఊరంతా కోడై కూసింది. రాముడుకి మరింత గౌరవం పెరిగింది. నాలుగు బంగారు గాజులతో ఇంత ఖర్చు ఎలా పెట్టాడమ్మా అని ముక్కున వేలేసుకున్నారు.

ఇదే విషయం గడ్డిమాలచ్మి కొడుకుని అడిగింది. "అమ్మా ఆమె నాకిచ్చిన బంగారుగాజులు అమ్మకుండానే చేశాను. ఈగాజులు నీకు తొడగాలనుకున్నాను. కాంతమ్మ తీపి గుర్తుకోసం మనం దాచుకోక తప్పదు. ఇక ఖర్చు ఆమె ఇద్దరు కొడుకులు ఆన్‌లైన్‌లో నా అకౌంట్‌లో వేశారు. ఆడబ్బుతో వారు ఫోన్‌లో చెప్పిన ప్రకారం చేశాను. నేను వచ్చింది నా పెళ్లికోసం కాదు. ఆమె చావుబతుకులమశ్య ఉందని కొడుకులకు తెలిసి వారే నాకు ఫోన్ చేసి పంపించారు" అన్నాడు.

"అయితే వారికి అమ్మంటే ఇష్టమేనన్నమాట" నోరు తెరిచింది.

"కాదు ఉన్న ఊళ్లో పరువుపోకుండా ఉండాలని ఆకుమారులు రాకుండానే నాతో డబ్బు పంపించి ఇలా చేయించారు. ఇక ఆస్తులకోసం కాంతమ్మ కూతుళ్లపై కొడుకులు కోర్టుల వరకు వెళ్తారు" చెప్పి నిట్టూర్చాడు.

✠

స్నేహ చతురతల చిరకాల మార్గదర్శి

ఇతరులపై ఆసక్తి లేనివారు ఎవరినీ ఆకర్షించలేరు.అయితే మనం చూపే ఆసక్తి అవసరార్థమైనదిగా కాక నిజాయితీతో కూడినదై వుండాలి. వెంటనే ప్రభావితం చేయడానికి సులువైన పద్ధతి మందహాసంతో పలకరించడమే. ఇక మూడో అధ్యాయంలో మనం కలుసుకునే వారి పేరు గుర్తుంచుకోవడం చాలా ప్రభావం చూపిస్తుందని సోదాహరణంగా చెబుతాడు.యాభై వేలమంది పేర్లు గుర్తుంటాయని చెప్పిన స్నేహితుడి కథ ప్రస్తావించాడు.ఏ భాషలోనైనా ఒక వ్యక్తికి అతని పేరులోని అక్షరాలే అతి మధురంగా వుంటాయి. 'మంచి వక్తగా రూపొందటానికి సులభమైన మార్గం' అన్న అధ్యాయంలో ఎదటి వారు చెప్పేది ఓపిగ్గా వినడం ఎంత ముఖ్యమో హృద్యంగా వివరించారు. ఇందుకు చక్కటి ఉదాహరణగా ఫ్రాయిడ్‌ను గురించి ఎవరో రాసిన వాక్యాలు పొందుపర్చారు. "ఆయన వినే పద్ధతి నన్నెంతగా ఆకట్టుకుందంటే నేనాయన్ని ఎన్నటికీ మరవలేను. అంత ఏకాగ్రతతో ఇతరులు చెప్పే మాటలు వినేవారినెవరినీ అంతకు ముందు నేను చూడలేదు". చక్కగా వింటూ ఎదటివారిని తమ గురించి చెప్పమని ప్రోత్సహించడం వారిని ఆకట్టుకోవడానికి అతి చక్కటి మార్గం.ఇతరుల అభిరుచుల్ని గుర్తించి వాటి గురించే మాట్లాడాలని తర్వాతి అధ్యాయం సారాంశం.



-తెర

పసిపిల్లల నుంచి పండుముసళ్ల వరకూ మనలో ప్రతి ఒక్కరం ఎదుర్కొనే అతి పెద్ద సమస్య మన మధ్య సవ్యమైన సంబంధాలను ఎలా నెలకొల్పుకోవాలన్నదే. సాధ్యమైనంత విస్తృతంగా స్నేహ సంబంధాలు పెంచుకోవాలని, సమాజంలో అందరితో ఔననిపించుకోవాలని కోరుకోని వారెవరుంటారు? అంతర్ముఖులుగా చెప్పబడే వారు బయటకు మాట్లాడ్డానికి బిడియపడొచ్చుగాని వారిలోనూ అంతర్గతంగా అందరిని మెప్పించాలన్న కాంక్ష బలీయంగానే వుంటుంది. ఎందుకంటే మనిషి మౌలికంగా సంఘజీవి. ప్రతి పని పదిమందితో ముడిపడి వుంటుంది. ఇతరులకు సరుకులు అమ్ముకోవడంపై ఆధారపడిన వ్యాపార రంగంలోనూ, ప్రజల మద్దతుతో మనుగడ సాగించవలసిన రాజకీయ రంగంలోనూ ఇలాంటి అవసరం ఇంకా ఎక్కువగా వుంటుంది. విద్య వైద్యం వంటి సేవా రంగాలలోనూ రోజూ ఎంతో మంది కొత్త వారు తారసపడుతూనే వుంటారు. వీటన్నిటినీ సవ్యంగా నిర్వహించుకోవడానికి ఒకే ఒక మార్గం పదిమందితో స్నేహ సంబంధాలు నెలకొల్పుకోవడమే. అయితే ఇది చెప్పుకున్నంత తేలిక కాదు. చాలా శక్తివంతులు ప్రతిభా వంతులుగా పేరు పొందిన వారు కూడా చుట్టుపక్కల వారితో, సహచరులతో, ఆఖరుకు కుటుంబ సభ్యులతో కూడా సవ్యమైన సంబంధాలు పెంచుకోలేరు. సంవాదాలతో, సంఘర్షణలతో అకారణమైన ఉద్రిక్తతలు కొని తెచ్చుకుంటారు. తాము సరిగ్గా వున్నా అవతలివారు దూరమవుతున్నారని ఆరోపిస్తారు. వృత్తి నైపుణ్యంలో సాటిలేని వారు అందరినీ మెప్పించే రచన, నటన లేదా ఉపన్యాస కళలో గాని, బోధనలో గాని ప్రఖ్యాతిగాంచిన వారు కూడా దైనందిన సంబంధాలకు వచ్చేసరికి బోల్తాపడతారు. పెద్దవారనుకునే వారుకూడా ఏమీ తెలీని పసిపిల్లల్లా లాలించే వారి కోసం ఎదురు చూస్తారు. దీనంతటికి కారణం ఏమిటి? ఈ సమస్య ఎందుకింత సంక్లిష్టంగా వుంటుంది?

ఇదే ప్రశ్న డేల్ కార్నెగీని కూడా వేధించింది. వ్యాపార, వృత్తి రంగాల్లో బాగా రాణించడం కోసం శిక్షణా తరగతులు నిర్వహించే కార్నెగీ కేవలం మాట్లాడ్డం నేర్పితే సరిపోదనీ, రోజువారి జీవితంలో ఎదుటి వారితో ఎలా వ్యవహరించాలో తెలుసుకోవడం ముఖ్యమని అర్థం చేసుకున్నాడు. తను కూడా ఈ విషయంలో బాగా వెనకబడ్డానని గ్రహించాడు. ఇందుకు సంబంధించి దొరికిన సమాచారమంతా చదివాడు. పాత కొత్త గ్రంథాలన్నీ స్వయంగానూ సహాయకుల ద్వారానూ క్షుణ్ణంగా శోధించాడు. మార్కొనీ, ఎడిసన్ వంటి ఆవిష్కర్తలనీ, రూజ్‌వెల్ట్ వంటి నాయకులనూ, రాక్‌ఫెల్లర్ వంటి పారిశ్రామికవేత్తలనీ, సినిమా తారలనీ, ఎందరినో ఇంటర్వ్యూ చేశాడు. వీటన్నిటి తర్వాత ఇచ్చిన ఉపన్యాసాలనే విస్తరించి "హౌ టు విన్ ఫ్రెండ్స్ అండ్ ఇన్‌ఫ్లూయెన్స్ పీపుల్" అనే పుస్తకం రాశాడు. అయిదు వేల కాపీలు అమ్ముడుపోతే గొప్ప అనుకున్న ఈ పుస్తకం తర్వాత లక్షలాదిగా అమ్మింది. ఎప్పుడో 1937లో మొదటి ముద్రణ వస్తే ఇప్పుడు 70 ఏళ్ల తర్వాత కూడా ఇంకా ఇంకా అమ్ముడవుతూనేవుంది. కార్నెగీ 1955లో తను చనిపోయే వరకూ ఈ పుస్తకాన్ని కాలానుగుణంగా మెరుగుపరుస్తూ వచ్చాడు. ఆయన మరణానంతరం భార్య కొద్దిగా సంస్కరించారు. ఎందరో ప్రముఖులు ఈ పుస్తకం తమను ప్రభావితం చేసిందని చెప్పుకున్నారు. ఇన్నేళ్ల తర్వాత ఈ పుస్తకం "అందరినీ ఆకట్టుకునే కళ" పేరుతో తెలుగులో వెలువడటం సంతోషకరమైన విషయం.

ఈ పుస్తకంలో అయిదు భాగాలుగా వుంటుంది. ప్రతి అధ్యాయం చివర దాని సారాంశం ప్రతి భాగం చివర ముఖ్యాంశాలు పొందుపరచారు. రచయిత కూడా పుస్తకాన్ని ఎలా చదవాలో ప్రత్యేకంగా ఒక 'ముందు మాట' రాశాడు. పుస్తకంలో కేవలం మనస్తత్వ పాఠాలు కాక కథలు, ఉటంకింపులు, జ్ఞాపకాలు

వగైరాలను పొందుపరుస్తూ చెప్పదల్చుకున్నది చెబుతాడు.

ఇతరులతో వ్యవహరించడం ఎలా అన్నది మొదటి భాగం. తేనె కావాలనుకుంటే తేనెపట్టును కొట్టకండి అన్నది మొదటి అధ్యాయం. ఘోరమైన నేరాలు చేసిన వారితో సహ ఎవరైనా తమ తప్పును తేలిగ్గా ఒప్పుకోరు. కనక కేవలం విమర్శలతో సాధించే ప్రయోజనం శూన్యం..విమర్శ ఆత్మగౌరవాన్ని గాయపర్చి అహాన్ని దెబ్బతీస్తుంది. విమర్శను తట్టుకోలేక సమర్థనకు దిగుతారు. ఈ విషయంలో రూజ్‌వెల్ట్,అబ్రహం లింకన్‌ల అనుభవాలు విభిన్నంగా వున్నాయి. ఎవరైనా తప్పుచేస్తే రూజ్‌వెల్ట్ కోపంగా విరుచుకుపడతాడు. అబ్రహం లింకన్ ఘోరమైన తప్పు జరిగినప్పుడు కూడా దాన్ని నెమ్మదిగా చెబుతాడు. ఫలితాలు చూస్తే లింకన్‌కే ఎక్కువగా వున్నాయంటాడు కార్నెగీ. ప్రసిద్ధ రచయిత మార్క్‌ట్వెన్ ఎవరిపైనైనా కోపం వస్తే వారికి సంబంధించిన విషయాలన్నీ ఏకరువు పెడుతూ లేఖలు రాసేవాడు. కాని వాటిని ఎప్పుడూ పోస్టుచేసేవాడు కాదు! పిల్లలు కూడా తలిదండ్రుల విమర్శలను తేలిగ్గా తీసుకోరు. "మీ గుమ్మం చెత్తాచెదారంతో నిండి వుండగా పొరుగువారి ఇంటి కప్పుపై మంచు గురించి ఫిర్యాదు చెయ్యకండి" అన్న కన్ఫ్యూషియస్ మాటలు తప్పులెన్నువారు తమ తప్పులెరుగరు అన్న వేమన మాటలను గుర్తు చేస్తాయి.

ఎదుటి వారితో వ్యవహరించడంలోని రహస్యం అన్న రెండవ అధ్యాయంలో రచయిత ఎవరిలోనైనా ఏదైనా పని చేయాలన్న ప్రేరణ ఎలా కలిగించాలో చెబుతాడు. ఇందుకోసం ఎదటి మనిషిలో ఏదైనా చేయాలన్న కోర్కె కలగజేయడమే మార్గం. తప్పులను ఎత్తిచూపడం కన్నా మంచిని ప్రశంసించడం మనుషులలో శక్తిని మేల్కొల్పుతుంది. ఆకలితో తపించినట్లే మనుషులు అభినందన కోసం తపిస్తారు. "నా ఆత్మగౌరవానికి పోషణ దొరికితే చాలు. నాకు ఇంకేమీ అక్కర్లేదు" అంటాడు ప్రముఖ నటుడు ఆల్‌ఫ్రెడ్ లూంట్. అయితే ముఖస్తుతి వేరు, పొగడ్త వేరు. ఒక వ్యక్తి తన గురించి ఏమనుకుంటున్నాడో అదే అతనికి చెప్పడం ముఖస్తుతి అని నిర్వచనం. పొగడ్త అనేది ఇందుకు భిన్నం. అది హృదయంలోంచి రావాలి. "నేను కలిసే ప్రతి వ్యక్తి ఏదో ఒక విధంగా నాకన్నా గొప్పవాడే. అందుకే అతని వద్ద నేను నేర్చుకునేది వుంటుంది" అంటాడు ఎమర్సన్. రోజువారీ జీవితంలో చిన్నచిన్న కృతజ్ఞతలను దారి పొడుగునా వదలిపెడుతూ వుండండి. అవి స్నేహమనే దీపాన్ని వెలిగించి మీరు మళ్లీ ఆ వ్యక్తులను కలిసినపుడు ఆశ్చర్యపడేలా చేస్తాయి" మూడవ అధ్యాయంలో పనిచేసేవారిలో ప్రబలమైన కోరికను కలిగించడం కీలకమని చెబుతాడు. "ముందుగా అవతలి వ్యక్తిలో ఆసక్తిని ఉత్సాహాన్ని కలిగించండి. ఈ పని చేయగలిగిన వాడికి లోకమంతా తోడుగా వుంటుంది. చెయ్యలేని వాడు ఒంటరిగా ప్రయాణాన్ని కొనసాగించవలసిందే"

రెండవ భాగం- మిమ్మల్ని ఇతరులు ఇష్టపడేలా చేయడానికి ఆరు మార్గాలు చెబుతాడు. కేవలం మన గురించి మనం ఆలోచించుకోవడం గాక ఎదటివారి పట్ల నిజమైన ఆసక్తిని పెంచుకోవాలంటాడు. కుక్క కేవలం ప్రేమను మాత్రమే ఇవ్వడం ద్వారా జీవితం వెళ్లబుచ్చుకోగలదంటాడు. 500 టెలిఫోన్ సంభాషణలను పరిశీలిస్తే 3900 సార్లు నేను అన్నపదం ఉపయోగించబడింది. ప్రతివారికి తమ పట్ల తమకు అంత ఆసక్తి. కనక దాన్ని పట్టించుకోకుండా వారిని ఆకట్టుకోవడం అసంభవం. ఇతరులపై ఆసక్తి లేనివారు ఎవరినీ ఆకర్షించలేరు.అయితే మనం చూపే ఆసక్తి అవసరార్థమైనదిగా కాక నిజాయితీతో కూడినదై వుండాలి. వెంటనే ప్రభావితం చేయడానికి సులువైన పద్ధతి మందహాసంతో పలకరించడమే. ఇక మూడో అధ్యాయంలో మనం కలుసుకునే వారి పేరు గుర్తుంచుకోవడం చాలా ప్రభావం చూపిస్తుందని సోదాహరణంగా చెబుతాడు.యాభై వేలమంది పేర్లు గుర్తుంటాయని చెప్పిన స్నేహితుడి కథ ప్రస్తావించాడు.ఏ భాషలోనైనా ఒక వ్యక్తికి అతని పేరులోని అక్షరాలే అతి మధురంగా వుంటాయి. 'మంచి వక్తగా రూపొందటానికి సులభమైన మార్గం' అన్న అధ్యాయంలో ఎదటి వారు చెప్పేది ఓపిగ్గా వినడం ఎంత ముఖ్యమో హృద్యంగా వివరించారు. ఇందుకు చక్కటి ఉదాహరణగా ఫ్రాయిడ్‌ను గురించి ఎవరో రాసిన వాక్యాలు పొందుపర్చారు. "ఆయన వినే పద్ధతి నన్నెంతగా ఆకట్టుకుందంటే నేనాయన్ని ఎన్నటికీ మరవలేను. అంత ఏకాగ్రతతో ఇతరులు చెప్పే మాటలు వినేవారినెవరినీ అంతకు ముందు నేను చూడలేదు". చక్కగా వింటూ ఎదటివారిని తమ గురించి చెప్పమని ప్రోత్సహించడం వారిని ఆకట్టుకోవడానికి అతి చక్కటి మార్గం.ఇతరుల అభిరుచుల్ని గుర్తించి వాటి గురించే మాట్లాడాలని తర్వాతి అధ్యాయం సారాంశం. ఎదటి వ్యక్తి తను అతి ముఖ్యమైన వాడినని అనుకునేలా వ్యవహరించాలన్నది మరో సూత్రం. ఇందుకోసం వారిలో మెచ్చుకోదగిన అంశాన్ని గుర్తించాలి.ఆ పని స్వార్థపూరితంగా చేయకూడదు. ఈ సందర్భంగా రచయిత ఇలా హెచ్చరిస్తాడు: " అవతలి వ్యక్తి గురించి ఏమీ ఆశించకుండా అతన్ని ఆనందింపజేయడానికి మాత్రమే మనస్ఫూర్తిగా పొగడలేనంత ఘోరమైన స్వార్థపరులమైతే మన మనసులు అంత సంకుచితమైనవైతే మనకు దానికి తగిన ఫలితమే దక్కుతుంది. మనం జీవితంలో తప్పకుండా ఓడిపోతాం"

మూడవ భాగంలో మీ ఆలోచనా విధానాన్ని ఎదటి వారు అంగీకరించేట్టు చేయడం ఎలా అన్నది చెబుతారు. ఇందుకు ఒకో అధ్యాయంలో కార్నెగీ చెప్పే కొన్ని సూత్రాలు- 1.వాదన వల్ల ప్రయోజనం వుండదు. వాదన నుంచి లాభం పొందాలంటే దాన్నుంచి తప్పించుకోవడం ఒక్కటే మార్గం" 2. నేను ఫలానా విషయాన్ని మీకు నిరూపించబోతున్నాను అన్నట్టు ఎన్నడూ మొదలెట్టకండి. వారి అభిప్రాయం తప్పు అని చెప్పినప్పుడు వారు మీతో ఏకీభవించాలని మీరు కోరుకుంటున్నారా? అసంభవం.ఇతరులకు నేర్పండి. కాని నేర్పుతున్నట్టు వారికి తెలీనీకండి.ఎదటి వారిని గౌరవించాలి. మీరన్నది తప్పు అని అవసరం లేనప్పుడు చెప్పకండి. 3.తప్పుమీదైనప్పుడు దాన్ని వీలైనంత త్వరగా మనస్ఫూర్తిగా ఒప్పుకోండి. 4.స్నేహభావంతో మొదలెట్టండి.సీసాడు విషం కన్నా చుక్క తేనె ఎక్కువ ఈగల్ని ఆకర్షిస్తుందన్న లింకన్ మాట గుర్తుపెట్టుకోండి. 5.ఎవరితోనైనా మాట్లాడేప్పుడు ఏకీభవించని విషయాలను ముందుగా మాట్లాడకండి.. వీలైనంత వరకూ ఏకీభవించే వాటినే మళ్లీ మళ్లీ మాట్లాడుతూ వుండండి. మాట్లాడటమనే కళ తెలిస్తే మొదట్లోనే అవతలి వారి నుంచి ఔను అనే సమాధానం పొందవచ్చు. అలాగాక కాదు అన్న మాట ఒకసారి వస్తే మళ్లీ ఔను అనిపించడం చాలాకష్టం. తన అడుగులు తేలికగా వేయగలిగిన వ్యక్తి ఎక్కువ దూరం నడవగలడు. 6.ఫిర్యాదులను ఎదుర్కోవలసి వస్తే ఎదటి వ్యక్తిని ఎక్కువగా మాట్లాడనిచ్చి ఒక్క ముక్కతో ఒప్పుకోండి.దానివల్ల మీపై ఒత్తిడి కూడా తగ్గుతుంది 7. అవతలి వారి సహకారం పొందాలనుకుంటే మీ ఆలోచన కూడా తమదేనని వారు అనుకునేలా చేయగలగాలి. 8. ప్రతివారికి తమ అభివ్యక్తిని ఆవిష్కరించుకోగలిగే అవకాశం వుంటే అద్భుతాలు సాధ్యమవుతాయి. 9.మనుషుల్లో సహజంగా వుండే వుదాత్తగుణాలను మేల్కొల్పే విధంగా వ్యవహరించాలి.

చివరి భాగంలో రచయిత ఎవరైనా నాయకుడు కావాలంటే తీసుకోవలసిన జాగ్రత్తలు చెబుతాడు. ఇంతకు ముందు చెప్పిన సూత్రాలనే మరింత నైపుణ్యంతో అమలు చేయాలంటాడు. ఆజ్ఞలు జారీ చేయవద్దని, నలుగురిలో విమర్శించి గాయపర్చవద్దని, సాధించిన ఫలితం ఎంత తక్కువైనా బాగా మెచ్చుకోవాలని, బాగా ప్రోత్సహించడం ద్వారా జరిగిన తప్పును దిద్దుకోవడం చాలా తేలికేనన్న భావం కలిగించాలని సలహా ఇస్తాడు.

మొత్తంపైన ఈ పుస్తకంలో ఏ పేజీ చదువుతున్నా జీవితానుభవం కళ్లముందు కదలాడుతుంది. చాలామంది చేసే పొరబాట్లు తెలుస్తాయి. సాటివారిని గౌరవిస్తూ మన గౌరవం పెంచుకోవాలని అర్థమవుతుంది. అదే సమయంలో అమెరికా మేనేజిమెంటు తరహా భావాలు, కార్మికవర్గ భావనలకు భిన్నమైన అంశాలు కూడా కొన్ని వుంటాయి. కాని మౌలికంగా మనుషులను ఆకట్టుకుని మంచి ఫలితాలు సాధించడానికి మనశ్శాంతి కాపాడుకోవడానికి ఉపయోగపడే అంశాలు అనేకం సులభంగా అర్థమవుతాయి. తెలుగులో చాలామంది ఇన్నేళ్లుగా అనేక మంది ఇందులో విషయాలనే తిప్పి తిప్పి రాస్తూ వచ్చారు. ఇప్పుడు నేరుగా ఆ పుస్తకమే తెలుగులో అందించిన వారు సీనియర్ రచయిత్రి, అనువాదకురాలు శాంతసుందరి. భూపాల్‌కు చెందిన మంజుల్ పబ్లికేషన్స్ వారు తెలుగులో తెచ్చిన అమెరికన్ పుస్తకాలలో ఇదొకటి.

డేల్ కార్నెగీ
అందరినీ ఆకట్టుకునే కళ
అనువాదం : ఆర్. శాంతా సుందరి
వెల:150/-, పేజీలు: 282
అన్ని ప్రముఖ బుక్ షాపుల్లో దొరుకును.

సినిమా కబుర్లు

అందమైన అబద్ధం

ఆరోగ్యం బావుండాలంటే అప్పుడప్పుడు ఆత్మ విమర్శ చాలా అవసరం. మనం చేసింది తప్పో ఒప్పో కనీసం మనమైనా ఆలోచించాలి. తప్పయితే ఒప్పుకోవాలి. ఒప్పయితే ధైర్యంగా నిలబడాలి. అలాగే అబద్ధం, నిజం చెప్పేటప్పుడుకూడా జాగ్రత్త వహించాలి. అంతేగానీ గుడ్డిగా దూసుకుపోతే ఎప్పుడో ఒకప్పుడు ఎదురుదెబ్బ తినాల్సివస్తుంది. అందుకే ఆత్మవిమర్శ చేసుకోవడం తప్పనిసరి. అయితే అందరికీ చేతకాదు. మనం రాసిన పరీక్ష పేపరు మనమే దిద్దే అవకాశమున్నప్పుడు నూటికి నూరు మార్కులు వేసుకుంటామేమోగానీ పాతికో పరకో వేసి సరిపెట్టుకోలేం. ఆత్మవిమర్శ కూడా అంతే. అబద్ధాలు ఆడినప్పుడు ఆత్మవిమర్శ చేసుకొని ఆ విషయాన్ని బయటికి చెప్పడం గొప్ప విషయమే. అలా చేసుకోవాలంటే సమయం రావాలి. అది ఒక్కోసారి వస్తుంది. రాకపోవచ్చు కూడా. కానీ పదిమంది తమ జీవితంలో ఆడిన అబద్ధాలను ఒక్కసారి గుర్తుచేసుకునే సమయం వస్తే! వారంతా ఏంచేశారు? తామాడిన అబద్ధాల్లో ఎంత నిజముందో? ఎంత ఆనందముందో.. జ్ఞప్తికి చేసుకుని తరించిపోతారు. అవి విన్నప్పుడు మనకీ మనం ఆడిన అబద్ధాలు గుర్తుకురాకమానవు. అయితే... అవసరార్థం అబద్ధాలు ఆడాలి. అందులో తప్పు లేదు. శ్రీకృష్ణుడు, ధర్మరాజు అంతటి వారే... అబద్ధాలు ఆడారు. ఆఫ్ట్రాల్ మనమెంత అన్నవారూ లేకపోలేదు. తాము చిత్రరంగంలో ఉన్నాం కాబట్టి.. అబద్ధాలాడక తప్పదంటూ మనసు విప్పిన వారూ ఉన్నారు. ఏదైనా తాను ఆడిన ఓ అబద్ధం తన జీవితాన్ని మార్చేసిందని సంతోషపడినవారూ ఉన్నారు.. ఇవి ఎందుకు, ఎలా ఆడాల్సివచ్చిందనేది వారి మాటల్లోనే తెలుసుకుందాం.


రవితేజ


నాగేంద్రబాబు


వి.వి.వినాయక్


తమ్మారెడ్డి భరద్వాజ

పెండ్యాల మురళి

తప్పదు- తమ్మారెడ్డి భరద్వాజ

నిర్మాతల మండలి అధ్యక్షుడి హోదాలో వివిధ సినిమా ఫంక్షన్లకు హాజరు కావాల్సి వస్తుంది. ముక్కూ మొహం తెలీనివారి సినిమాలకు వెళ్ళినా.. అందులో కో-డైరెక్టర్, డైరెక్టర్ తెలిసివాడు కావడంతో వెళ్తాం. వెళ్ళాక అతను ఎలా తీశాడో.. కొత్త హీరోకు నటన వచ్చా లేదా? దర్శకుడు నిర్మాతను ఎన్ని ఇబ్బందులు పెట్టాడు? వంటి విషయాలు తెలీదు. ఆ చిత్రానికి సంగీతం ఎలా ఇచ్చాడో కూడా వినం. కానీ.. సభలో మాత్రం.. ఫలానా బేనర్.. ఫలానా హీరో.. దర్శకుడు, హీరో, సంగీత దర్శకుడు 'ఇరగదీశాడు' అని మాత్రం చెప్పాల్సివస్తుంది.

ఎక్కువగా చెప్పింది అతనికే -వి.వి.వినాయక్

షూటింగ్‌లో ఉన్నప్పుడు రోజూ ఏదో విధంగా ఎక్కువగా అబద్ధాలు చెప్పింది శ్రీనువైట్లకే. శ్రీను వైట్ల, నేను ఇ.వి.వి. సత్యనారాయణ దగ్గర పనిచేశాం. క్లాప్ అసిస్టెంట్‌గా నేను... అసిస్టెంట్ డైరెక్టర్‌గా శ్రీను వైట్ల చేశాడు. కరెక్ట్‌గా క్లాప్ కొట్టే సమయానికి నేను దొరికేవాణ్ణి కాదు... ఎక్కడో మూలకెళ్లి సిగరెట్ కాల్చివచ్చేవాడిని... ఎక్కడికెళ్ళావ్ అంటే.... ఏదో సాకు చెప్పేవాడిని. ఇది ఆ టైమ్‌కు ఆడిన అబద్ధం. ఇక ఇంట్లో మా పాప.. అది కావాలి.. ఇది కావాలి.. అని మారాం చేస్తే.. ఏదో అబద్ధం ఆడి.. మేనేజ్ చేస్తాం. ఇంటికి ఆలస్యంగా వెళ్లినప్పుడు భార్యకు డిస్కషన్స్ అని చెప్పడం..

సౌలభ్యం కోసమే - రవితేజ

ఎదుటివారికి ఇబ్బంది కలిగించని విధంగా నా సౌలభ్యం కోసమే అబద్ధాలు ఆడతా.

అవంటే భయం! - నాగేంద్రబాబు

"లయోలా కాలేజ్‌లో చదివే రోజుల్లో... హోమ్‌సిక్‌పై చాలాసార్లు ఇంటికెళ్లేవాణ్ని. నాఫ్రెండ్ ఒకడు.. ఇంటికి వచ్చి నా గురించి వాకబు చేస్తుండేవాడు. ఎకనమిక్స్ బుర్రకి ఎక్కేదికాదు. వాడు చాలా చురుకు. బుద్ధిమంతుడు అనే పేరుంది. అమ్మ వాడిని చూసి బుద్ధి తెచ్చుకోరా? అనేది. ఇక పరీక్షలంటే భయమేసింది. ఫైనల్ పరీక్షల్లో ఎకనమిక్ సబ్జెక్ట్... కాపీలు పెట్టుకుని వెళ్లాను. జేబులో మూడు స్లిప్‌లున్నాయి. కశ్చన్ పేపర్‌చూశాక.. ఐదు ప్రశ్నల్లో మూడు నాదగ్గరే ఉన్నాయి. ఇంకే.. రాయాలి... కానీ. భయంతో.. ఒళ్లంతా చెమటలు... ఎలా రాయాలో అర్థంకాలేదు. నాఫ్రెండ్ బుద్ధిమంతుడు నా పక్క బెంచ్‌లో కూర్చున్నాడు. వాడు తాపీగా ఉన్నాడు.. కాసేపటికి వాడు బాత్‌రూమ్ అని చెప్పి.. బయటకు వెళ్ళి కాసేపటికి వచ్చాడు. ఆ తర్వాత వాడు పేపర్‌కింద స్లిప్‌లుపెట్టి దర్జాగా తెగ రాయసాగాడు.. అమ్మ... బుద్ధిమంతుడా.. అసలు రహస్యం ఇదా? అనుకుని నేనూ ధైర్యం చేశా.. కానీ చివర్లో దొరికిపోయాననుకోండి..

మేలు చేసింది - ఇ.వి.వి.

'చెవిలో పువ్వు'తో చాలా బిజీ

అవుతాననుకున్నాను. కానీ అవ్వలేదు. ఛాన్స్ ఇచ్చేవాడు లేడు. 10 సంవత్సరాలు అనుభవం ఉపయోగపడలేదు. ఆ బెంగతో 9 కేజీలు బరువు తగ్గాను. ఆ సందర్భంలో రామానాయుడుగారు పిలిచి ఓ స్క్రిప్ట్ ఇచ్చారు. అది పట్టుకుని రామానాయుడు స్టూడియోలోంచి వస్తుండగా... దర్శకుడు షిండే నన్ను చూసి వివరాలు అడిగాడు.. వివరాలు చెప్పా. విన్న వెంటనే.. ఓ.. అదా! ఆ సబ్జెక్ట్ చెత్తగా ఉంది. నేను చదివి తిరిగి పంపాను. అది గనుక సినిమా తీస్తే ఔటే.. అన్నాడు. ఇంటికెళ్ళి స్క్రిప్ట్ చదివాను.. నిజంగానే నచ్చలేదు. ఏం చేయాలి? అని ఆలోచించాను. బాగోలేదంటే... ఛాన్స్‌రాదు. ఇంకొకరు ఇస్తారోలేదో తెలీదు. ఈ ఛాన్స్ ఉపయోగించుకోకపోతే... ఊరెళ్ళిపోవాల్సిందే.. అని రాత్రంగా తీవ్రంగా ఆలోచించాను. మరుసటిరోజు నాయుడు గారు సబ్జెక్ట్ ఎలా ఉందని అడిగారు. నిజం చెప్పే ధైర్యంలేక... కొద్దిగా మార్పులు చేస్తే బాగుంటుందిసార్ అన్నా. అయితే అదేదో నువ్వే చేయ్ అన్నారు... దాన్ని అలా 11నెలలు కష్టపడి 18 వర్షన్లు రాశాను. అదే ప్రేమఖైదీ... బాగుందనే అబద్ధం వల్ల మేలు జరిగింది.

ఇద్దరిలోనూ వున్నాయి మరి – రాజా

కాలేజీలో ఇద్దరమ్మాయిల్ని ఇష్టపడ్డాను. ఎందుకంటే... నాకు కావాల్సిన క్వాలిటీస్ ఇద్దరిలో చెరో సగం ఉన్నాయి. ఓసారి ఓ ఫ్రెండ్‌తో కలిసి వైజాగ్ జగదాంబకు వెళితే, అదే సినిమాకు మరో ఫ్రెండ్ కూడా వచ్చింది. ఆమె ఎవరు అని అడిగింది? నా ఫ్రెండ్‌వాళ్ళ గాళ్‌ఫ్రెండ్ అని అబద్ధం చెప్పాను. కానీ థియేటర్‌లో నన్ను అబ్జర్వ్‌చేసి చనువుగా ఉండడం చూసి.. మొహంమీద తిట్టేసింది... ఆ తర్వాత ఆమెకు పెళ్లికూడా అయింది లెండి.

ఆఫ్ట్రాల్ మనమెంత?!

–ఆర్. నారాయణమూర్తి

శ్రీకృష్ణుడు, ధర్మరాజు లాంటివారే అబద్ధాలు ఆడారు. ఆఫ్ట్రాల్ మనమెంత! సినిమా అన్నాక... పోస్ట్‌ప్రొడక్షన్.. విడుదల, ఆర్టిస్టుల పారితోషికాలు.. ఇలా ఎన్నో సమస్యలుంటాయి. ఏదో సందర్భంలో ఆడిన మాట తప్పడం జరుగుతుంది. ఇదంతా సరదాగా చెప్పుకోవడానికి పనికొస్తుంది.

ముదుర్ని – పోసాని కృష్ణ మురళి

ఇండస్ట్రీలో ప్రముఖులంతా అబద్ధాలు ఆడతారు. అలా ఆడి... పెదరాయుడు వంటి దర్శకుడు అయిన రవిరాజా పినిశెట్టిని పక్కన పెట్టారు. కానీ నేను ముదుర్ని.. అందుకే ఇన్నాళ్ళు ఇండస్ట్రీలో ఉన్నా.

నమ్మేశారు.... పిచ్చినాయాళ్ళు

–ఎం.ఎస్. నారాయణ

పెదరాయుడు షూటింగ్ జరుగుతున్న రోజులవి. మొదటిషాట్‌ను రజనీకాంత్, మోహన్‌బాబు, నామీద తీస్తారని పొద్దున్నే ఏడింటికి రమ్మన్నారు. 'ఇంత పొద్దున్నే అందులోనూ రాజమండ్రిలోని ఓ పల్లెటూళ్లో ఎవడొస్తాడు?' అనుకుని.. లోపల ఎవరు వచ్చారనేది పరిశీలించకుండా... పక్కనే ఓ చిన్న హోటల్‌లో కంట్రీ పెసరట్టు బాగుంటుందని తెలిసి వెళ్ళాను. నేను హాయిగా తింటుంటే... ఊళ్లో తెల్లటి సుమోలు తిరుగుతున్నాయి. షూటింగ్ పనిమీద వెళతున్నారనుకున్నాను.. కానీ.. కో డైరెక్టర్లు, అసిస్టెంట్ డైరెక్టర్ నాకోసం తిరుగుతున్నారని తెలీదు. ఈ విషయం మోహన్‌బాబుకు తెలిసి... 'ఈడియట్... స్టుపిడ్.. మొదటిషాట్‌లో ఉండాలని తెలీదా?' అని కోడైరెక్టర్లతో చెప్పి... వాడు ఎక్కడున్నా వెతకండి... వాణ్ణి రథానికి బలిస్తానని... అక్కడ మోహన్‌బాబు నాపై గుర్రుమన్నారట. ఆ తర్వాత తాపీగా నేను వెళ్ళాను.. అసిస్టెంట్ దర్శకులంతా.. కంగారుగా.. ఎక్కడి వెళ్ళారని నన్ను అడిగారు... 'ఏం చెప్పనుసార్! మోషన్స్' అని అబద్ధం ఆడాను. 'నమ్మేశారు. పిచ్చినాయాళ్ళు' అనుకున్నాను. షాట్ అయింది. మధ్యాహ్నం లంచ్‌బ్రేక్‌లో... దర్శకుడు రవిరాజా నన్ను రూమ్‌కు పిలుస్తున్నారని కబురుచేస్తే వెళ్ళాను.. వెళ్ళగానే.. 'బుద్ధుందా లేదా? పెసరట్టుకోసం నువ్వు షాట్‌ను వదిలేస్తావా? వేషాలు ఇవ్వమంటారు. ఇస్తే ఇలాచేస్తారా?' అని తిట్టారు. నేను ఆడిన అబద్ధం ఎవరికీ తెలీదనుకున్నాను.. కానీ తెలిసినా షూటింగ్‌లో ఏం అనని ఆయన మంచితనాన్ని మనస్సులోనే అభినందించుకున్నాను.

ఇవండీ అందమైన అబద్ధాలు. మరి మీరుకూడా ఏమైనా ఆడుంటే.. ఒక్కసారి గుర్తుచేసుకోండి. అలా చెప్పి పొరపాటు చేశామే అనిపిస్తే మళ్లీ అలాంటివి ఆడకపోవడమే బెటర్.

ఇ.వి.వి.

పోసాని కృష్ణ మురళి

ఎం.ఎస్. నారాయణ



రాజా



ఆర్. నారాయణమూర్తి

నవ్వుల్ - పువ్వుల్

షేవింగ్

కస్టమర్: క్రాఫ్ చేస్తే ఎంత?

బార్బర్: యాభై రూపాయలు

కస్టమర్: షేవింగ్ చేస్తే...

బార్బర్: పాతిక రూపాయలు

కస్టమర్: అయితే...తలకు షేవింగ్ చేసేయ్

డిస్కౌంట్

జడ్జి: నువ్వు కోర్టుకు రావడం ఇది పదోసారి. నీకు వంద రూపాయల జరిమానా విధిస్తున్నాను.

నేరస్థుడు: రెగ్యులర్ కస్టమర్‌ని కదా జడ్జిగారూ. మరి డిస్కౌంట్ ఏం వుండదా!

మొక్కవోని ధీశాలి బాలకిష్టయ్యగౌడ్

కొత్త పుస్తకాలు

'మనిషి జీవించడానికి పని చేసుకోవాల్సిందే. కాని నిజాయితీ ఉండాలి. తన పని తాను చేసుకొంటూనే ఇతరులకు తోడ్పాటునివ్వాలి. జీవితం అంటే పని చేసుకొని తిని కడుపునింపుకోవడం కాదు. ఆ కడుపులోకిపోతున్న మెతుకుకు కారణమైన సమాజాన్ని అడుగడుగునా గుర్తుంచుకోవాలి. పది మందికి ఉపయోగపడే జీవితం జీవించాలి. మనం పోయినా మన జ్ఞాపకాలను, మన అనుభవాలను వదలివెళ్లాలి. అలాగే జీవించారు బాలకిష్టయ్యగౌడ్. మహబూబ్‌నగర్ జిల్లాల్లో కమ్యూనిస్టు ఉద్యమానికి నాంది పలికిన వారిలో కీలకమైన వ్యక్తి పి. బాలకిష్టయ్యగౌడ్. ఆయన మొదటి వర్ధంతి సందర్భంగా సిపిఎం మహబూబ్‌నగర్ జిల్లా కమిటీ ఆయనకు అరుణాంజలి ఘటిస్తూ ఒక పుస్తకం వెలువరించింది. జీవిత చివరి ఘట్టంలోఉస్మానియా ఆస్పత్రిలో మరణశయ్య మీదుండి ఆయన చెప్పిన క్లుప్త ఆత్మకథతో పాటు జిల్లా ఉద్యమంలో పెనవేసుకొన్నవారు ఆయన గురించి రాసిన వ్యాసాలు ఆపుస్తకంలో ఉన్నాయి. చిన్న పుస్తకమే అయినప్పటికీ చదవాల్సిన పుస్తకం. పార్టీలోనూ బయటా అందరూ ప్రేమగా పిల్చుకొనే గౌడ్‌సాబ్ మహబూబ్‌నగర్ జిల్లా జమిస్తాన్‌పూర్ గ్రామంలో పేద గీత కార్మిక కుటుంబంలో 1927లో జన్మించారు. అమ్మా నాన్న భీమయ్యగౌడ్, ఈదమ్మ కూలిపని చేసుకొని జీవించేవారు. ఉర్దూ మీడియంలో తొమ్మిదో తరగతి వరకు చదివి ఆంధ్రసారస్వత పరిషత్ పరీక్ష పూర్తి చేశారు. తెలుగు పండిట్‌గా ప్రభుత్వ ఉద్యోగం వచ్చింది. జీతం తక్కువని ఏడాది తర్వాత ఉద్యోగం మానేసి నాగర్ కర్నూల్ వెళ్లారు. ఆ కాలంలో సాయుధ పోరాట యోధురాలు రంగమ్మను కోర్టుకు, పోలీస్‌స్టేషన్‌కు తెచ్చినప్పుడు ప్రజలు ఆమెను చూడటానికి తండోపతండాలుగా వెళ్ళేవారు. గౌడ్‌సాబ్ కూడా వెళ్ళేవారు. అలా కమ్యూనిస్టు పార్టీ పట్ల ఆసక్తి కల్గింది. కమ్యూనిస్టు సాహిత్యం చదివి స్ఫూర్తి పొందిన గౌడ్‌సాబ్ 1952లో పార్టీ సభ్యుడయ్యారు. రాత్రిపూట సినిమా థియేటర్‌లో టిక్కట్లు అమ్ముతూ పగటి పూట పార్టీలో పనిచేసేవారు. 1959లో మహబూబ్‌నగర్‌కు వచ్చి టౌన్ సెంటర్‌లో పాన్ డబ్బా (కిల్లీకొట్టు) పెట్టారు. క్రమంగా అదే పార్టీ కార్యకర్తలకు, రాజకీయాలు చర్చించే వారికి అడ్డాగా మారింది. అప్పట్లో పార్టీకి ఆఫీసులు ఇతర వసతులు లేవు. ఆ సమయంలో

ట్రేడ్ యూనియన్ నాయకులు లక్ష్మీదాస్ గైడెన్స్‌లో గ్యాంగ్‌మెన్‌లను ఆర్గనైజ్ చేసేవారు. చైనా-భారత్ యుద్ధం సందర్భంగా అరెస్టయి 5 నెలలు రాజమండ్రి జైల్లో 11 నెలలు చంచల్‌గుడా జైల్లో ఉన్నారు. జైలులో మోటూరు హనుమంతరావు, కొరటాల సత్యనారాయణ రాజకీయాంశాలను బోధించేవారు. 1964లో 9 మందితో సిపిఎం మహబూబ్‌నగర్ తొలి జిల్లా కమిటీ ఏర్పడింది. అందులో గౌడ్‌సాబ్ ఒకరు. వారిలో కొందరు పార్టీనుండి దూరమైనా బాలకిష్టయ్య గౌడ్ సాబ్ తుదిశ్వాస విడిచే వరకు పార్టీకోసం పనిచేశారు. ఆయనకు ఇద్దరు అమ్మాయిలు, ఒక అబ్బాయి, 12 ఏళ్ల వయస్సులో అబ్బాయి కుక్కకాటుతో చనిపోయాడు. ఒక కూతురూ చనిపోయింది. అయినా ఆయన నిబ్బరంగా తాను ఎంచుకొన్న మార్గంలో నడిచారు. ఆర్థికంగా తీవ్రకష్టాలు ఎదురైనా మొక్కవోని ధైర్యంతో నిలిచారు. పార్టీకే జీవితాన్ని అంకితం చేశారు. గౌడ్‌సాబ్‌ది అతి నిరాడంబర జీవితం. పార్టీ స్థాపించిన తొలిరోజుల్లో ఆయన ప్రజలను చైతన్యం చేసేందుకు పాటలు కట్టి బాణీలు సమకూర్చుకొని తానే ఉత్తేజ భరితంగా పాడేవారు. 80 ఏళ్ల వయస్సులో కేన్సర్‌తో ఆస్పత్రి మంచం మీద ఉంటూ ఒక విషయంలో తాను ఎంతో ఆవేదన చెందుతున్నట్లు ఆయన తన ఆత్మకథలో చెప్పుకొన్నారు. "తెలంగాణ సాయుధ పోరాటం జరిగిన కాలంలో నాకు పార్టీతో పరిచయం లేదు. కేవలం ప్రేక్షకుడిగా భూస్వాములను, దొరలను గడగడలాడించిన ఆ పోరాటాన్ని గమనించాను. ఇప్పుడు జిల్లాల్లో భూపోరాటాలు సమర శీలంగా జరుగుతున్నాయి. స్త్రీలు కూడా చాలా తెగువ చూపిస్తున్నారు. ఇప్పుడు ఆస్పత్రి బెడ్‌పై ఉండి పోయాను. వాటిలో పాల్గొనలేక పోతున్నాను" అని ఆయన ఆవేదన వ్యక్తం చేసేవారు. సిపిఎం కేంద్రకమిటీ సభ్యులు పి.మధు ఆయనపై తాను రాసిన వ్యాసంలో జిల్లాలో సిపిఎంపై ముప్పేట దాడి జరుగుతోన్న కాలంలో దాడులను ప్రతిఘటించి ఆయన నిల్చిన విషయం గుర్తు చేశారు. కమ్యూనిస్టులకు క్లిష్ట సమయాల్లో ధైర్య సాహసాలు అవసరమని బాలకిష్టయ్య గౌడ్ జీవితం రుజువు చేసిందని మధు పేర్కొన్నారు. సిపిఎం రాష్ట్ర కంట్రోల్ కమిషన్ ఛైర్మన్ కొండ్రగుంట వెంకటేశ్వర్లు, పార్టీ జిల్లా కమిటి కార్యదర్శి కిల్లెగోపాల్, మాజీ కార్యదర్శి వనగంటి ఈశ్వర్‌తో పలువురు నాయకులు రాసిన వ్యసాలను ఆ పుస్తకంలో సంకలనం చేశారు.

- ఎస్. వినయకుమార్

మధుర కవితో మరోసారి.....

అనితర సాధ్యమైన పద్యాలతో చెరగని ముద్రవేసిన జాషువా కవితలను నాల్గవ సంపుటం ఇది. ఆ కవి కోకిల ఏడు ఖండ కావ్యాలను విశాలాంధ్ర వారు అందంగా సంపుటీకరించి అందించారు. సుకవి జీవించు ప్రజల నాల్కలమీద అని ఫిరదౌసి గురించి తాను రాసిన వాక్యాలు అక్షరాలా వర్తించే కవి జాషువా 260కి పైగా పేజీలలో ప్రసిద్ధమైన ఆయన పద్య రత్నాలెన్నో దర్శనమిస్తాయి. కుక్కపిల్ల సబ్బుబిళ్ల కాదేదీ కవితకనర్హం అని శ్రీశ్రీ వాక్యం చెప్పాడు గాని జాషువా ఆ విధంగా సృజనలోనే చూపించాడు. గబ్బిలం కావ్యం సుప్రసిద్ధం. అదేగాక ఈ సంపుటంలో గిజిగాడు, సాలీడు, కోతి, కుక్క వంటి వాటిపై హృద్యమైన పద్యాలున్నాయి. ధక్కనేతి పనివాండ్రా నీ యుపాధ్యాయులని ఆయన సాలీడును ప్రశ్నిస్తాడు. తేలిక గడ్డిపోచలను దెచ్చిరచించదేవీవు తూగుటుయ్యాల గృహంబు. అని గిజిగాడిని ప్రశంసిస్తాడు. ఈ సంపుటిలోని శ్మశానవాటిక పద్యాలు హరిశ్చంద్ర నాటకం ద్వారా సుప్రసిద్ధమైనవి. 'ఎన్నో యేండ్లు గతించిపోయినవి గాని ఈ శ్మశాన స్థలిన్ గన్నులు మోడ్చిన మందభాగ్యుడొకడైనను లేచిరా దక్కటా!' వంటి వాక్యాలలో వేదాంతం, 'ఇచ్చోటనే

గడా సత్యమేంద్రుని కమ్మని కలము నిప్పులలోన గఅగిపోయె' వంటి ప్రాకృతిక విషాదం తాండవిస్తాయి. భారత పాత్రలపైన, భారత చరిత్ర వీరులపైన, కవులు కళాకారులపైన కట్టిన పద్యాలతో చాలా ఖండికలున్నాయి. జాషువా పేరు చెప్పగానే స్ఫురించే "కులమతాలు గీచిన పంజరాన కట్టుబడను నేను నిఖిలలోకమెట్లు నిర్ణయించిన తరుగులేదు విశ్వనరుడు నేను" కూడా ఇందులోదే. అలాగే మాల మాదిగల మధ్య తేడాను చెబుతూ సోదరత గిట్టుబాటు గాలేదు మాకు అని ఇంటిగుట్టులో ఆవేదన వ్యక్తం చేస్తాడు. సఖి, చెలికాడు వంటి ఖండికలు స్నేహామృతం చిలకరిస్తాయి. ఇవేగాక వేడుకలు, వేదనలు వంటి వివిధ సందర్భాలలో జాషువా రాసిన పలు రకాల పద్యాలు, ఆత్మీయులపై ఆశీస్సులు అభినందనలు ఎన్నెన్నో వున్నాయి. నాల్గవ ఖండికలో తనను కులం పేరుతో దూషించిన వారిని ఉద్దేశించి ఇలాంటి వారు ఏమన్నా "నన్ వరించిన శారద లేచిపోవునే" అని ధీమా వ్యక్తం చేస్తాడు. తొలి ముద్రణలకు ఆయన రాసుకున్న ముందు మాటలు అంకితాలు కూడా పునర్ముద్రించారు. అక్షరాభిమానులు , పదిలపర్చుకోవలసిన కానుక ఇది.

పీపీ

జాషువా రచనలు,ఖండకావ్యాలు(నాల్గవ సంపుటం), వెల: 120/-,
పేజీలు: 262, ప్రతులకు:
విశాలాంధ్ర బుక్ హౌస్ మరియు ప్రముఖ పుస్తక విక్రేతలు

అమ్మో...!



ఏంటి భయపడ్డారా! అంతొద్దు. మాస్కులు చూసే వణికిపోతే ఇంక దేనికి పనికొస్తారండీ బాబూ. చూడండి మాలా ధైర్యంగా వుండాలి. సర్లెరి.. మన తర్కం ఎప్పుడూ వుండేదే కదా. సీరియస్‌గా అసలు పాయింట్ కొచ్చేద్దాం. ఏంటీ ఒక్కటంటే ఒక్క డౌటా! ఆలస్యమెందుకు అడిగేయండి. ఇక్కడ...సగం మనిషి మొహం సగం జంతువు మొహం వుందేంటండీ. ఎక్కణ్ణించి తీసుకొచ్చారు ఈ జీవుల్ని!? అంటున్నారా!

ఏదో నెట్ సముద్రంలో వెతుకుంటే ఇలాంటివి కోకొల్లలుగా దొరుకుతుంటాయ్. అయితే చాలా వాటికి ఎవరు ఎలా అనేది చెప్పడం కష్టం. అయితేనేం ఒక విషయం మాత్రం చెప్పకొని తీరాలండీ. ఆ అమ్మాయి చూడండి. ఆర్టిస్టు వేసిచ్చిన జంతువు మాస్కుకు అనుగుణంగా తన హావభావాలను ఎలా మార్చిందో! పులి, కోతి, గొరిల్లా, పంది, సీల్... ఏదైనా సరే అచ్చు ఆ జంతువును చూసిన ఫీల్ కలిగించింది. అదండీ ఆర్టంటే. ఒకసారి మీరూ ప్రయత్నించి చూడండి. సక్సెస్ అయితే మీరూ ఆర్టిస్టులే.

మర్రి మిత్రులు

-కె.సాహిల్

అదో దట్టమైన అడవి. అక్కడ బోలెడన్ని వృక్షాలున్నాయి. అన్నిట్లోకి ముసలిది మర్రి మాను. అది చాలా పొడవుగా వుంటుంది. దాని మొదలు భలే లావుగా వుంటుంది. లెక్కలేనన్ని ఊడలు వేళ్లాడుతూ వుంటాయి. వాటిని పట్టుకొని కోతులు సరదాగా ఉయ్యాలలూగుతాయి. రకరకాల పక్షులు గూళ్లు కట్టుకుని సుఖంగా నివసిస్తుంటాయి. మర్రి తొర్రలు కుందేళ్లకు ఆవాసం. అన్నిట్లోకి పెద్ద తొర్ర కొందరు మరుగుజ్జుల ఆవాసం. వారు రకరకాల వాయిద్యాలతో సంగీతం వినిపిస్తూ ఆనందాన్ని పంచుతుంటారు. మొత్తం మీద ఆ మర్రి వున్న ప్రదేశం అంతా పక్షులు, జంతువుల, మరుగుజ్జుల హడావిడితో నిండివుంటుంది. ఈ వాతావరణం అంటే మర్రికి చాలా ఇష్టం. ఇలా ఎంతో సంతోషంగా కాలం గడిచిపోతుండగా... ఓ రోజు అటుగా ఓ గండు పిల్లి వచ్చింది. దాన్ని చూసిన పక్షులు హడలిపోయాయి. గూళ్లల్లో వున్న గుడ్లను, పక్షిపిల్లలను తమ రెక్కల కిందికి తెచ్చుకున్నాయి భయంతో. ఆకలిగొన్న దాని చూపులకు కొన్ని పక్షులు భయపడిపోయి పిల్లాపాపలతోసహా ఎగిరిపోయాయి. కుందేళ్లు పిల్లిని చూచిన మరుక్షణమే మాయమయ్యాయి. మరుగుజ్జ మనుషులూ అంతే. మొత్తంమీద ఒక్కరోజులోనే మర్రి మాను మొత్తం ఖాళీ అయింది. ఒక్క పిల్లి మాత్రం మిగిలిపోయింది తొర్రలో. ఆకలిగొన్న చూపులతో అటూ ఇటూ తిరుగుతుంటుంది ఒంటరిగా. 'ఎప్పుడు ఆహారం దొరుకుతుందా వేసేద్దాం' అన్నట్టుంటుంది దాని వాలకం. పక్షుల కిలకిలారావాలు, కోతుల కిచకిచలు, కుందేళ్ల సందడి, మరుగుజ్జుల సంగీతం...ఏవీ లేకపోయేసరికి మర్రికి పిచ్చెక్కినట్టైంది. అసలు పిల్లి నీడనే సహించలేకపోతోంది. అది తన నీడలో వుండడం అస్సలు ఇష్టంలేదు. కానీ ఏమీ చేయలేని పరిస్థితి. పిల్లిని తరిమేద్దామా అంటే తను కదలలేదు. అలా భరించసాగింది. కానీ అలా ఎక్కువకాలం వుండలేకపోయింది. బిగపట్టుకున్న ఆవేదన అంతా ఒక్కసారిగా ఏడుపు రూపంలో బయటపడింది. అలా ఏడుస్తూ వుండేసరికి ఆ చెట్టు కింద అంతా నీళ్ల మడుగులాగా తయారైంది. అయినా మర్రి ఏడుపు తగ్గలేదు. ఏడుస్తూనే వుంది. కన్నీళ్ల ప్రవాహానికి మర్రి చుట్టుపక్కల అంతా నీళ్లతో నిండిపోయింది. అలా ఒక పెద్ద చెరువులా తయారైంది. దాంతో అక్కడ బొరియల్లో నివసించే ఎలుకలు, కప్పలు, పాములు బయటకు వచ్చి సురక్షిత ప్రదేశాలకు వెళ్లసాగాయి. అలా బయలుదేరినవాటిలో రెండు కప్పలు కూడా వున్నాయి. అవి ఎంతో నేర్పుగా ఈదుకుంటూ ఈదుకుంటూ మర్రి మాను దగ్గరకు చేరాయి. ఆ నీళ్లన్నీ మర్రి కన్నీళ్లని తెల్సి ఆశ్చర్యపోయాయి. కారణం అడిగాయి. మర్రి తన బాధంతా పూస గుచ్చినట్టు చెప్పింది. నేస్తాలకోసం అంతగా బాధపడుతున్న మర్రిని చూచి కప్పలు మొదట బాధపడ్డా అంత మంచి మిత్రుణ్ణి పొందినందుకు ఆ పక్షులు, జంతువులు, మరుగుజ్జులు ఎంతో అదృష్టవంతులని చెప్పాయి. అంతేకాకుండా అవి ఎక్కడుందీ వెతికి పట్టుకుని విషయం చెప్తామని మాట కూడా ఇచ్చి... అక్కడినుంచి బయలు దేరాయి. అలా ఆ నీళ్లల్లో ఈదుకుంటూ ఈదుకుంటూ వెళ్లగా వెళ్లగా ... మధ్యకు విరిగిపోయిన మానులో దిగాలుగా కూర్చున్న మరుగుజ్జులు కనిపిస్తారు. వెంటనే వాళ్లను గుర్తించి...పరిచయం చేసుకుని... "మీరు ఇక్కడున్నారా! మీరు నిన్న మొన్నటి వరకు నివసించిన మర్రి మాను మీకోసం దిగులుపెట్టుకుని కంటికి మింటికి ఏక ధారగా ఏడుస్తోంది. అసలా ప్రాంతం అంతా నీళ్లతోనే నిండిపోయింది. ఇదిగో ఆ నీళ్లే ఇక్కడి వరకు వచ్చాయి. మరి మిత్రుడు అంత దు:ఖంలో వున్నప్పుడు వెళ్లి పలకరించి సేద దీర్చాల్సిన బాధ్యత లేదా?! ముందు మీరు వెళ్లండి" అని పురమాయించాయి. ఆ మాటలు విన్నాక మరుగుజ్జులు అక్కడ ఒక్క క్షణం కూడా వుండలేకపోయారు. వెంటనే తమ సంగీత వాయిద్యాలను తీసుకొని మర్రి మిత్రుడి దగ్గరకు బయలుదేరారు. ఆ నీళ్లలో ఈదుకుంటూ అష్టకష్టాలు పడి ఎలాగో మర్రిని చేరారు. అప్పటికి మర్రి దిగాలుగా నీరసంగా కనిపించింది. అయితే...అక్కడ తమ పాలిట యముడిలా దాపురించిన పిల్లి కూడా వుంది. అయినా సరే నేస్తం దగ్గరకు వెళ్లాలా లేదా? అని తటపటాయిస్తూ అక్కడే ఉండి పోయారు. అయితే అప్పటికి చాన్నాళ్లుగా నోటికి మాంసాహారం దొరక్క.... మర్రి కన్నీళ్లలో నివసించలేక... ఆకలి భరించలేక... తోక ముడుచుకుని వెళ్లి పోయింది పిల్లి. పిల్లి అటు వెళ్లడం... మరుగుజ్జులు ఇటు రావడం ఒకేసారి జరిగింది. ఆ సంతోషంతో మర్రి ఉక్కిరిబిక్కిరి అయ్యింది. నేస్తాలకు తన కళ్లతోనే ఆహ్వానం పలికింది. విషయం తెలుసుకున్న పాత నేస్తాలంతా మెల్లగా ఒక్కొక్కరే వచ్చి చేరారు. మర్రి మాను మళ్లీ ఇదివరలా కళకళ లాడ సాగింది.